PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

Andhra Patrika Regd fI|VJ No 49 విజయవాడ — సోమవారం — 27_2_84 — సంపుటం : 70 — సంచిక : 323 — పుటలు: 8 — వెల : 50 పైసలు — **

పరిమార్పిడి యంత్రం
నవీన పద్ధతులలో రూపొందించిన ప్రాథమిక రైతులో 3 నుండి బారల నూనెలుతో గంటకు 8 నుండి 10 బస్తాల ధాన్యము నూర్చవచ్చును. గడ్డి చిక్కబడి, ధాన్యము శుభ్రముగా వచ్చును. 5 HP మోటార్ చేగాని లేదా ఇంజన్ చేగాని నడుపవచ్చును.
తయారు చేయువారు: కర్షక్ ఇండస్ట్రీస్
పత్రివాడ — లాల్ బంగ్లా, హైద్రాబాద్—500 253
ఫోన్ : 51680 & 56038

చెన్నారెడ్డి ఆధ్వర్యాన నేషనల్ డెమొక్రటిక్ పార్టీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 26:

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నాయకత్వాన "నేషనల్ డెమొక్రటిక్ పార్టీ" పేరుతో కొత్త రాజకీయ పార్టీ ఆదివారంనాడు ఇక్కడ ఆవిర్భవించింది.

విజయవాడ గాంధీజీ మునిసిపల్ ఉన్నత పాఠశాల మైదానంలోని టంగుటూరి ప్రకాశంనగర్‌లో ఆదివారంనాడు జరిగిన రాష్ట్రస్థాయి రాజకీయ సదస్సులో డా. మర్రి చెన్నారెడ్డి కొత్త పార్టీ పేరును ప్రకటించారు.

సెక్యులరిజం—సోషలిజం సిద్ధాంతాల పై గందరగోళం సిద్ధాంతాలతో ఈ కొత్తపార్టీ ముందుకు సాగుతుంది.

పార్టీ పెట్టడంతో కార్యక్రమం పూర్తికాదని, పని మొదలవుతుందని, ప్రజల మనోభావాలు తెలుసుకొని కాలం వృధా చేయకుండా కార్యకర్తలు పనిచేయవలసి ఉంటుందని డా. చెన్నారెడ్డి పేర్కొన్నారు.

గత కొన్ని మాసాలుగా తాము ఎంతో మందిని కలసి మాట్లాడామని, జిల్లాలలో సదస్సులు జరిపామని, యివి ఎంతోసంచలనాన్ని కలుగచేశాయని డా. చెన్నారెడ్డి తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు తాము ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును అభినందించామని తాము గవర్నర్ పదవికి రాజీనామా చేసినప్పుడు తెలుగుదేశం పార్టీలో చేరుతానేమోననే వందేహంకొందరికి వచ్చినట్లున్నదని ఆయన అన్నారు.

ప్రజలు, సహచరులు, కార్యకర్తలు నిర్ణయించిన కార్యక్రమాన్ననుసరించి నాయకుడు ముందుకు సాగాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చాల చైతన్యవంతమైంది.

ప్రజాబలమేమనకు శ్రీరామరక్ష. వ్యక్తిగతంగా మనంఏమిచేయలేము దేముడు ప్రజలబలం ఉన్నవాడే దేశంలో ఏమైనా చేయగలుగుతాడు. దేముడు అనే శక్తి ప్రజలరూపంలో ఉంటుందని తమ విశ్వాసమని డా. చెన్నారెడ్డి ఉద్ఘాటించారు.

ఈనాడు కాంగ్రెసులోని వారు విస్పోటనాలుగా ఉన్నారు. విసుగు చెందని కాంగ్రెసువారు ఎవరు లేరు. అయితే చాలామంది చెప్పుకోలేక పోతున్నారు.

అయితేఅలాచెప్పుకునేదమ్ముమాకుఉంది ప్రజలలోకానవస్తున్నఉత్సాహాన్ని చూచామనందువల్లనే ప్రజాసేవకు అంగీకరిస్తున్నాము. కొత్త రాజకీయ పార్టీ పెడ్తున్నాము అని ఆయన పూర్వాపరాల మధ్య ప్రకటించారు.

కొత్తపార్టీ సాధించే విజయం కార్యకర్తలందరిది. అది ప్రజల విజయం. ఏకారణాలవల్లనా అపజయం ఎదురయితే అది నాది అని డా. చెన్నారెడ్డి అన్నారు.

తనకు కోరికలు లేవు. అంగీకరిస్తానేగాని పదవులు అనే కాళ్ళ దగ్గరకు వస్తాయని ఆయన అన్నారు.

కొత్తపార్టీ పెడ్తున్నారు కదా నాయకులు ఎవరు ఎక్కువగా కనవడరే మనుకోనవసరం లేదు. నాయకులు, పదవులలో ఉన్నవారు త్వరగా వాటిని, పదవి పెట్టి రారు.

కొత్తగా ఇందిరాగాంధి పార్టీ పెట్టినపుడు అమెంటెంట ఎందరు నాయకులు వచ్చారని ఆయన ప్రశ్నించారు. 1978 లో పార్టీ పెట్టమని శ్రీమతిగాంధిని ప్రోత్సహించిన ముఖ్యులలో తామూ కూడా ఒకరమని డా. రెడ్డి చెప్పారు. ప్రజల సహకారం, అభిమానం ఉంటే 9రోజులలోనేఅధికారం పుచ్చుకోగలమన్నారు.

కాంగ్రెసు అసలు ఏమి చేయలేదనడం లేదు. ఎంతో సాధించింది. అయితే 18 సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీలో ఎన్నికలు లేవు. నామినేషను పద్ధతి సాగుతున్నది. ఏళ్ళ కొద్ది నాటకం సాగించగల శక్తి ప్రధాని శ్రీమతి గాంధికి ఉంది. మీరు కాలయాపనను ఉపయోగించుకుంటే నేనుకూడా అదేవిధంగాచేస్తానని ఆమెకు చెప్పడం జరిగిందన్నారు.

1978 ఎన్నికల తరువాతనే ఆంధ్రప్రదేశ్‌కు పి. సి. సి. ని ఏర్పాటు చేయడంలోను, ఎన్నికల సంఘం విషయంలోను శ్రీమతిగాంధి వ్యవహరించిన తీరును డా. చెన్నారెడ్డి వివరించారు.

కొత్తపార్టీలో నామినేటెడ్ పద్ధతి ఉండదని, బ్లాకుస్థాయి, జిల్లా స్థాయి సంఘాలఎన్నికలు పూర్తిఅయిన తరువాత మార్చి 18 నాటికి రాష్ట్ర స్థాయి ఎన్నికలకు వీలుగా తాము అధ్యక్షపదవి నుంచి తప్పుకుంటానని, అప్పుడు ఎన్నికలద్వారా వచ్చిన వారు అధ్యక్షులుగా ఉంటారని డా. చెన్నారెడ్డి చెప్పారు. తమ కొత్త పార్టీలో స్క్రీనింగ్ కమిటీఉంటుందని, ప్రాథమిక సభ్యులు, క్రియాశీలక సభ్యులు ఉంటారని అన్నారు.

అంతకుముందు శ్రీమతి గాంధి వ్యవహరించితీరును ప్రస్తావిస్తూ ఆమె ఎవరిని ఏమి చేయనీయదని,పార్టీలో వారికి అవతిష్ఠ తెస్తున్నదని అన్నారు. నాది తొందర స్వభావం అంటారు. పని తొందరగాజరుగాలనే స్వభావంకలవాడిని. అందుకు తొందర అని డా. చెన్నారెడ్డి అన్నారు.

ఈ కొత్తపార్టీ జాతీయపార్టీ. దేశానికి అంతటికి సంబంధించినది. ముందుగా రాష్ట్రంలో మన పార్టీని బలపరచుకొని యితర రాష్ట్రాలకు స్ఫూర్తిని యివ్వాలని ఆయన అన్నారు.

నేటి ఉదయం టంగుటూరి ప్రకాశం

(మిగతా 2వ పేజీలో)

ఆదివారంనాడు విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి రాజకీయ సదస్సులో నేషనల్ డెమొక్రటిక్‌పార్టీ ఏర్పాటును గురించి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రకటించినప్పటి ఫొటో.



నేషనల్ డెమొక్రటిక్ పార్టీ పతాకం

చెన్నారెడ్డి కొత్త పార్టీపై ప్రముఖుల విమర్శలు

హైదరాబాదు, ఫిబ్రవరి 26: డా.చెన్నారెడ్డి నాయకత్వంలో నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ ఏర్పాటుపై పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు డా. వై. రాజశేఖర రెడ్డి వ్యాఖ్యానిస్తూ తమ పార్టీకి "మంచి విమోచన" లభించిందన్నారు. చెన్నారెడ్డి నిజాయితీ, ఎంతో ఆంధ్ర, తెలంగాణా ప్రజలకు బాగా తెలుసునని, రాష్ట్రంలో ఆవిధి పెచ్చరిల్లడానికి,కాంగ్రెస్ (ఐ) దెబ్బతినడానికి ఆయన బాధ్యులని డా. రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్-పార్టీ పేరుతో వ్యక్తిగతంగా, రాజకీయంగా గట్టిస్థానంలో ప్రయోజనం పొందినది డా. చెన్నారెడ్డేనని, కేంద్ర మంత్రివర్గంలో ఆయనకు అధిష్ఠాన వర్గం ప్రముఖమైన స్థానం ఇవ్వనందుకు కాంగ్రెస్ (ఐ)ని వదిలిస్తూ కొత్త పార్టీ పెటారని రాజశేఖర రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు డా. చెన్నారెడ్డి దురుద్దేశాలను కని పెట్టి తగిన రీతిలో ఆయనకు సమాధాన మిస్తారనే ఆశాభావాన్ని డా. రాజశేఖర రెడ్డి వ్యక్తం చేశారు.

వి. బి. రాజు వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (సోషలిస్టు) అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు ఒకప్రకటన చేస్తూ, ప్రజలను గందరగోళపరుస్తూ దేశంలో మనకు యిప్పటికే చాలా పార్టీలే వున్నాయని అన్నారు.

వెంకటస్వామి వ్యాఖ్య

మాజీ పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ వెంకటస్వామి ఒక ప్రకటన చేస్తూ, చాలా కాలంగా కాంగ్రెస్‌లో వున్న డా. చెన్నారెడ్డి కొత్త పార్టీని పెట్టాలని నిర్ణయం తీసుకోవటం దురదృష్టకరమన్నారు.

చరణ్‌సింగ్, ఎన్. టి. ఆర్. లతో కొత్త జాతీయ నాయకత్వం: వాజ్‌పేయి

గ్వాలియర్, ఫిబ్రవరి 26: కాంగ్రెస్ (ఐ) దుష్ట పరిపాలన అంతం చేయడానికిగాను ప్రతిపక్షాల ఐక్యతకు ఈరోజు ఇక్కడ లోక్‌దల్, బి. జె. పి. అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజపేయి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు పిలుపిచ్చారు.

అవినీతికర కాంగ్రెసు (ఐ) పరిపాలనను త్రోసివేయ్యాలని ఏకగ్రీవంగా ఆమోదించబడిన రాజకీయ తీర్మానంలో లోక్‌దల్ జాతీయ కౌన్సిల్ పేర్కొంది. ప్రతిపక్షాలు ఐక్యమవ్వాలని పిలుపిస్తూ తమ పార్టీ ఈ దిక్కుగా పురోగమిస్తుందని వారు తెలియజేశారు.

లోక్‌దల్ అధ్యక్షులు శ్రీ చరన్ సింగ్‌చే ప్రత్యేకంగా ఆహ్వానించబడిన శ్రీ వాజపాయ్ ప్రతిపక్షాల సమైక్యతని కోరారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా ఆసభలో పాల్గొంటున్న తెలుగుదేశ నాయకులు శ్రీ ఎన్. టి. రామారావు క్రొత్తగా నేర్చుకున్న హిందీలో సుమారు 1000 ప్రతినిధుల సమక్షములో పరిపాలన దిగజారిపోయింది, అవినీతి పెచ్చుపెరిగింది. ఇది మనకు పరీక్షా సమయం అని అన్నారు. మనంఆదర్శవంతమయిన, సమర్థవంతభావం కల నాయకత్వానికి అన్వేషించాలి, పరిస్థితి మెరుగుపరచడానికి సమిష్టిగా కృషి చేయాలని వారన్నారు.

తరువాత ప్రసంగించిన శ్రీ వాజపాయి శ్రీ రామారావులు ప్రతిపక్షాన్ని పునర్నిర్మించి, ఉత్తర, దక్షిణ దేశాలను మరింత దగ్గరకు వచ్చేటట్లు చేసి కొత్త జాతీయ నాయకత్వం కలుగజేస్తారని విశ్వాసాన్ని ప్రకటించారు.

ఈ కృషిలో జనతాపార్టీని ప్రస్తావిస్తూ వారు జనతా విచ్ఛిన్నానికి జరిగిన లోగడ విషయాలను మరచిపోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష ఐక్యతను విచ్ఛిన్నం చేసే స్వార్థపర శక్తుల ప్రయత్నాలపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మనం కాంగ్రెస్ (ఐ)ని వోడించాలంటే ప్రతిపక్షాల ఐక్యమవటం మినహా మరొకటి లేదు. 1979 అనుభవం దృష్ట్యా ఏది ఏమయినా కలసి పనిచేసే శాస్త్రాన్ని కలసి అలవరచుకోవాలని శ్రీ వాజపాయ్ అన్నారు.

ఎన్. డి. ఏ. గురించి మాట్లాడుతూ బి. జె. పి., లోక్‌దల్ సమీప్యంలోకి వచ్చాయి. మేము దగ్గరకు వచ్చింది శ్రీమతి ఇందిరాగాంధిని పదవి నుండి తొలగించడానికే కాదు. జాతీయ ప్రత్యామ్నాయాన్ని కలుగజేయడానికి కూడా అని శ్రీ వాజపేయీ అన్నారు.

పోప్ పర్యటనకోసం 280 లక్షల డాలర్ల ఖర్చు!

అట్టావా, ఫిబ్రవరి 26: వచ్చేసెప్టెంబరులో పోప్ కెనడాను సందర్శించనున్నారు. వారు మొత్తం పది రోజులపాటు కెనడాలో పర్యటిస్తారు. ఒక్కొక్క రోజు పర్యటనఖర్చు కోసం కెనడా పన్ను చెల్లింపుదారులు (ప్రజలు) 15.80 లక్షల అమెరికన్ డాలర్లను చెల్లించవలసి వస్తుందట!

పోప్ పర్యటన కోసం అప్పుడు 40 మందితో ఒక బృందం ఏర్పాటయింది. ఈ బృందం సభ్యుల సంఖ్య 150 దాకా పెరగవచ్చు. ప్రభుత్వ జనాభాసంఖ్య 158 లక్షల డాలర్ల బడ్జెట్‌ను పోప్ పర్యటన కోసం ఆమోదించింది. ఇది చివరకు 280 లక్షడాలర్లకు చేరవచ్చు నంటున్నారు.

ప్రభుత్వం ఖర్చు అటుంచి, లోటస్ రాకెట్ చర్చి లు సొంత నిధులను వాడుతోంది. బహిరంగ సభల ఏర్పాటుకు, టాయిలెట్లు, ప్రదక్షిణ వేదికల నిర్మాణానికి చర్చి ఖర్చు భరిస్తుంది

బ్రిటిష్ రాణి ఎలిజబెత్ కెనడాలో పది రోజులు పర్యటించినప్పుడు కెనడా ప్రభుత్వానికి పది లక్షల డాలర్లు మాత్రమే ఖర్చయింది. !

భార్య శీలం శంకించి...

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 26: శీలం శంకించి భార్యను హత్యచేసిన వ్యక్తి ఉదంతం నేడు తెలియవచ్చింది. పాత గుంటూరులో నివశిస్తున్న రిక్షా కార్మికుడు తుమ్మల అప్పారావు తన భార్య సుబ్బులు శీలంపై అనుమానం కలిగి గతరాత్రి 9 గంటల సమయంలో కత్తితో పొడిచి హత్య చేసినట్లు పోలీసులు చెప్పారు.

ఆమెకు ఇంతకు ముందే వివాహమయింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే మూడు సంవత్సరాల క్రింద అప్పారావును తిరిగి వివాహం చేసుకుంది. వారికి ఒక పాపకూడా పుట్టింది. అతన్ని అరెస్టు చేయడానికై గాలిస్తున్నట్లు పట్టణ ఎ. ఎస్. పి. డా. డి. టి. నాయక్ చెప్పారు.

మాకు పదిరోజులు అలవాటు తప్పిందికద-వంటకాలు సరిగ్గా కుదర్లేదు సార్, అంతే!

ప్రజలకోసం పనిచేయడమే నాధ్యేయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 26 : తమకొత్త పార్టీ నేషనల్ డెమొక్రటిక్ పార్టీ ఏర్పాటుకు ప్రజలలో మంచి ప్రోత్సాహం ఉన్నదని మూడు జిల్లాలు మినహా అన్ని జిల్లాలలో పర్యటించి, ప్రజాభిప్రాయం తెలుసుకున్నమీదటే కొత్తపార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని, నేటి సాయంత్రం ఇక్కడజరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

వ్యక్తిగతంగా తాము ఏదో సాధిస్తామని గాని, డబ్బు చిక్కులను ఎక్కువ చేద్దామని గాని రాలేదని, ప్రజలకు దూరంగా ఉండలేక ప్రజల మధ్య ఉండాలన్న నిర్ణయంతోనే తాము గవర్నర్ పదవిని విడనాడివచ్చామని డా. చెన్నారెడ్డి వివరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో కాంగ్రెసులో ఉండి ఏని చేయడానికి సాధ్యం కాదని, స్తబ్ధతగా ఉండవలసి వస్తుందని ఇది ఏదో విమర్శకోసం చెపుతున్నది కాదని ఆయన అన్నారు.

శాసనసభ ఎన్నికలకు ముందురాష్ట్రంలో కాంగ్రెసు వోడిపోతుందని శ్రీమతిగాంధీకి ముందుగానే చెప్పామని, ఆమె వేంబుసందు పరిశీలకులను పంపించారని అన్నారు. ఇక్కడి చరిత్ర, నియోజక వర్గాల భౌగోళిక పరిస్థితులు, భాష తెలియని వారు ఆ పరిశీలకులు. వారు ఏంచేస్తారు ? కాంగ్రెసుమీద గలఅభిమానాన్ని కూడా వారు తుడిచిపెట్టారన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వం బాధ్యత తీసుకోవలసిందిగా చాలా మంది సూచించారు. అయితే నాయకత్వం ఎవరి దగ్గర ఉంది— అది ప్రజల దగ్గరలేదు. ఢిల్లీపాయింట్ ప్రాదేయపడి తెచ్చుకొనే వాడిని కాను. బ్రతికినా, చచ్చినా, ప్రజల మధ్య వస్తాను అని డా. చెన్నారెడ్డి ఉద్వేగంతో అన్నారు.

ప్రభుత్వం ప్రజలది. వ్యక్తులదికాదని తాము ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలోనే చెప్పానని, అదియర్థ మొదట ప్రజల ఆధారమని, తాము ప్రజలకోసం ఉంటామని డా. చెన్నారెడ్డి స్పష్టం చేశారు.

ఇందిరాగాంధి మీకు ఏదో చేయాలనుకుంటున్నారు— ఏని చేయాలని ఆలోచిస్తున్నారు అని మిత్రులు చెప్తూ వచ్చారు. కాని శ్రీమతి ఇందిరాగాంధి ఏమీ చేయలేదని వారు తెలుసు. ఆమెకు అధికారం ఉంది. అయితే దానితో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయి. అందువల్ల పరిస్థితులకు శ్రీమతి గాంధి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు

తాముగా ఎన్నడూ పి.సి.సి. (ఐ) అధ్యక్ష పదవిని కోరలేదని,కాని డా. చెన్నారెడ్డిని ఏర్పాటు చేయాలని ఆమె అడుగుతూ ఉన్నారని మిత్రులు చెప్పేవారని అంటూ ఇందిరాగాంధి బయటకు ఎంత సహృదయంతో అడుగు తున్నట్లు కన్పిస్తున్నారో లోపల అంతా విషం ఉంటుందని డా. చెన్నారెడ్డి వివరించారు.

గవర్నర్ పదవిని పరిత్యజించిన వాడికి పదవులు చేని కొందరు పదవులు యిప్పించగలరా అని ఆయన అన్నారు.

పి. సి సి. (ఐ) అధ్యక్ష పదవి తనకు అప్పగించడానికి శ్రీమతి ఇందిరా గాంధి ఏవేవో సాకులు చూపేవారంటూ కోస్తా ప్రాంతం వారు తమను అంగీకరించరేమో నన్నారని అలా అంటే మరొక అభ్యర్థిని నిలబెట్టండి. నేను నిలబడతాను. మీరునిలబెట్టిన అభ్యర్థి కంటే ఆంధ్రప్రాంతంలో నాకు ఎక్కువ వోట్లురాకపోతే నేను రాజకీయాలనుంచి తప్పుకుంటానన్నాను. నాకు ఆంధ్ర ప్రజల పట్ల గల విశ్వాసం అట్టిది అని డా. చెన్నారెడ్డి అన్నారు.

తాము ఎన్నడూ ఇందిరాగాంధిని అమ్మ—తల్లి అని సంబోధించ లేదని ఇందిరాజీ అనే సంబోధించే వాడినని అమ్మ—అన్న అనడం తమకు గిట్టదని ఆయన అన్నారు.

క్రమ డిక్షణ గల సైనికుడుగా తాము ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగామని, పదవుల కోసం ప్రాకులాడ దలచలేదని అన్నారు.

కాంగ్రెసులోనే ఉండి ఎందుకు సేవ చేయరాదంటున్నారు. అది ఎలా సాధ్యం అవుతుంది? శ్రీమతి ఇందిరాగాంధి తత్వాన్ని అనుసరించి అది ఎలా సాధ్యమవుతుంది అనిఆయన ప్రశ్నించారు.

ఈదేశంలో గవర్నర్ పదవికి రాజీనామా చేసినవారు ఎవరైనా ఉన్నారాఅని శ్రీమతి గాంధి అడగడం కూడా జరిగింది.

పి. సి.సి. (ఐ) అధ్యక్ష పదవి ఇవ్వడం పి.సి.సి యిచ్చిన లేదని చెప్పింది. పి.సి.సి.లు టికి పాపం వైరపుడుగా శ్రీమతి ఇందిరా గాంధి వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలలో కాంగ్రెసు వోడిపోయి ప్రతిపక్షంగా తయారయితే ప్రతిపక్ష నాయకుడుగా శ్రీ విజయ భాస్కరరెడ్డి బాధ్యత స్వీకరించి వ్యవహరించడం సాంప్రదాయం. అలాకాక ఆయనకు వెంటనే కేంద్ర మంత్రి ఇచ్చారు. ఇదెక్కడి సాంప్రదాయమని ఆయన అన్నారు. ఇలా వ్యవహరిస్తూ ఉంటే ప్రజలు ఏమనుకొంటారన్నారు.

కాంగ్రెసు సంస్థ అసలు ఏమీ చేయలేదనడం సబబుకాదు— ప్రజలు ఆశించిన మేరకు చేసి ఉండక పోవచ్చు. చేసింది సరిపోలేదనండి. వేరొక రకంగా అనరాదు. అర్థికంగా, ఆరోగ్య రీత్యా ఎంతో సేవచేసింది.

తెలుగు దేశం పార్టీ పాలనలో ప్రజలు విసుగు చెంది ఉన్నారు. ఇందిరా గాంధిని ఇతరులను ఏమార్చింటే బదులు ప్రజలను స్తుతిస్తే నుంచిది.

దేశంలో ఒక్క శివాజీ మాత్రమేకాదు. రాణా ప్రతాప్ కూడా ఉన్నాడని మనం గుర్తుంచు కోవాలి. ప్రజల అవేదనను అర్థం చేసుకోవాలి. వారికష్టసుఖాలు తెలుసుకోవాలి. వారి అభిమానాన్ని చూర గొనాలి.

ఆరు మాసాలుగా ప్రజాభిప్రాయం తెలుసుకుంటూ 20 జిల్లాలలో పర్యటించి సదస్సులు జరిపి కొత్తపార్టీని ఏర్పాటు చేశాము.

ప్రజా బలం లేకుండా ఏమీ చేయలేము. కార్యకర్తలు ముందు సంస్థను బలం చేసుకోవాలి. మీరు మాకు బలం యివ్వండి. ప్రాణాలొడ్డి అయినవారే మేము పోరాడ వేస్తామని డా. చెన్నారెడ్డి ఉద్వేగంతో మాట్లాడుతూ చెప్పారు.

చివరి ఆంధ్రావారంగా ప్రజలు వోజరైన బహిరంగ సభను ప్రొ టి. రామారావు అధ్యక్షత వహించారు.

డాక్టర్ చెన్నారెడ్డి అనుచరుల రాష్ట్ర స్థాయి సదస్సులో ఒక దృశ్యం.

"ఐస్పులైనా నిర్ణయం మార్చుకోవడం మంచిది"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: రాజ్యాంగం 25వ అధికరణను దగ్ధం చేయాలన్న నిర్ణయాన్ని ఈ చివరి నిముషంలోనైనా మార్చుకుని, పరిస్థితి మరింత విషమించకుండా చూడవలసిందిగా కేంద్ర గృహ నిర్మాణం, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ బూటాసింగ్ నేడు అకాలీదల్ అధ్యక్షుడు సంత్ హర్‌చందిసింగ్ లోంగోవాల్‌కు విజ్ఞప్తి చేశారు.

ఉభయ మతాలకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలమూలంగా విషమ వాతావరణం ఏర్పడిన సమయంలో లేపు పార్లమెంటు భవనం వెలుపల రాజ్యాంగం 25 వధికరణను దగ్ధం చేయాలని అకాలీదల్ "నిర్ణయించుకోవడం" దురదృష్టకరమని సర్దార్ బూటాసింగ్ అన్నారు.

రాజ్యాంగాన్ని సమాదాయంగా సూర్యం ఏలుకొనదని, ఈసందర్భంలో ఒత్తిడులవల్ల అది అసలు సాధ్యం కాదని వారికి భగవంతుడు తెలుసు. అకాలీలు ఆందోళన సాగిస్తున్న ప్రస్తుత సమస్యపై సిక్కులలోనే తీవ్ర అభిప్రాయ భేదాలు వచ్చాయి అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాలీదల్ తెరతీసిన ప్రమాద పరిణామాలవని, సంతాపం, ముఖ్యంగా సిక్కుల ప్రయోజనాలకు హానికరమని ఆయన హెచ్చరించారు. భారత రిపబ్లిక్ రాజ్యాంగం అమలులో వున్న ఈ 35 సంవత్సరాలలో గతంలో ఎన్నడూ సిక్కు ప్రతినిధులెవ్వరూ ఈ సమస్యను ప్రస్తావించ లేదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్

రి. నెం. 19 03/83/టి ఎస్/3/84.

ప్రాజెక్టు ఆఫీసరు వారి కార్యాలయము దోరు నెం. 24-6-13, సన్నయ్యభట్టు వీధి, అశోకనగరు, ఏలూరు-534 002.

వేలం ప్రకటన

వేలము చేయబడు స్థలము.	వేలము నేరబడు పరుకు.	వేలము చేసే మరియు సమయము.
జంగారెడ్డి గూడెం ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషను లిమిటెడ్‌వారి టెంబరరీస్టోర్సుడిపో.	మారుజాతి కలప 150 (సాన్పుడ్‌తో సహా)	10—3—1984 ఉ. 10—30 నిముషములకు.

ఇతర సమాచారము పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం లోని సదరు కార్పొరేషను ఎక్స్‌టెన్షనుచేసను మేనేజరు మరియు ఏలూరు సైఅడ్డను వారినుండి గాని, స్వయముగా గాని లేక పోస్టుద్వారా గాని పొందవచ్చును.

(సం) సి. ఇ. వి. ప్రసాదరెడ్డి,
ఏ. పి. ఎస్. డి. సి. లిమిటెడ్,
ఏలూరు.

DIPR No. 124/Advt-II/04/84

గ్రామపంచాయితీ కార్యాలయము భట్టిప్రోలు.

టెండరు మరియు వేలము నోటీసు

ఆర్. ఓ. పి. నెం. 58/84 ఎ3 తేది 22-2-84.

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, భట్టిప్రోలు గ్రామ పంచాయితీలో యీదిగువ తెల్పిన 1వ అయిటములో రోడ్లు మరమ్మతులు చేయుటకు 12—3—84వ తేదీన సాయంత్రము 3—00 గం వరకు సీలువేసిన టెండర్లను పంచాయితీ కార్య నిర్వహణాధికారి గారిచే వారిఅనుమతి పొందిన వారిచేగాని స్వీకరించ బడును. వచ్చిన టెండర్లను అదేరోజు సాయంత్రము 3—30గంటలకు పాల్గొనిన టెండరు దార్లు లేదా వారి ఏజెంట్ల సమక్షమున తెరువ బడును. మరియు 2వ అయిటములో తెల్పిన పాటలను 12—3—84వ తేదీన పంచాయితీ కార్యాలయములో ఉదయము 11.00 గంటలకు బహిరంగముగా వేలము చేయబడును. పంచాయితీ వారిచే నిర్ణయించిన డిపాజిట్లు చెల్లించి టెండర్లలో గాని, వేలముపాటలో గాని పాల్గొనవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసి కొనవచ్చును.

I వ అయిటము :

వ. నెం	వివరములు.	ఎస్టిమేటు	ధరావత్తు.
1.	భట్టిప్రోలు గ్రామపంచాయితీ ఏరియాలో గల మెటల్ గ్రావెల్‌రోడ్ల మరమ్మత్తులు.	రూ. 21,700	రూ. పై. మాటికి 2½ చొప్పున డిపాజిట్.
2.	1983—84వ సంవత్సరమునకు పి. హెచ్. సిబ్బంది, మరియు ఆఫీసు సిబ్బందికి పాదరక్షలు సప్లయి చేయుట.	—	50.00.

II వ అయిటము :

1.	1983—84వ సం. రపు పాత వార్తా పత్రికలు వేలము.	—	50.00
2.	1983—84వ సం.రపు కంపోస్టు వేలము.	—	100.00
3.	1983—84వ సం.రపు పాతఇనుప సామానులు వేలము.	—	50.00
4.	1984—85వ సం. రమునకు కూరగాయల మార్కెట్టులో రోజువారీ ఆసీలు వసూలు చేసుకొనే హక్కు వేలము.	—	500.00

భట్టిప్రోలు. (సం) జి. నాగేశ్వరరావు,
22—2—84. కార్యనిర్వహణాధికారి.

మునిసిపల్ ఆఫీసు, నిడదవోలు.

ఆర్. ఓ. సి. నెం. 385/84-ఎ3. తేది 21-2-84.

బహిరంగ వేలం నోటీసు

1984—85సంవత్సరమునకు నిడదవోలు పురపాలక సంఘ ఏరియాలోగల యీదిగువ నుదహరించిన మార్కెట్లు మరియు జంతువధ శాలలోని ఫీజులవసూలు చేసుకొనే గుత్తహక్కు 5—3—84 తేదీ ఉదయము 11—00 గంటలనుండి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో యీ క్రింది నంతకము చేసిన వారిచేగాని లేక వారి అధికారము పొందిన మరియొక అధికారిచే గాని బహిరంగముగా వేలం చేయబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొన వచ్చును.

వ.నెం.	వివరములు.	వేలంపాటలో పాల్గొనుటకు చెల్లించవలసిన ధరావత్తు.	దాఖలుచేయు వలసినసాల్వెన్సీ సర్టిఫికేట్ వివరములు.
1.	2.	3.	4.
1.	శనివారపు సంతలో ఫీజులు వసూలుచేసుకొనే హక్కు.	రూ. 1,500	రూ. 35,000
2.	రోజువారి మార్కెటులో ఫీజులు వసూలు చేసుకొనే హక్కు.	500	1,500
3.	చేపల మార్కెట్‌లో ఫీజులు వసూలు చేసుకొనే హక్కు.	100	1,500
4.	గొర్రెలు,మేకలు, మరియు పందుల వధశాలలో ఫీజులు వసూలు చేసుకొనే హక్కు.	200	2,000
5	పశువుల వధ శాలలో ఫీజులు వసూలు చేసుకొనే హక్కు.	200	5,000
6.	మాంసం మార్కెట్టులో ఫీజులు వసూలు చేసుకొనే హక్కు.	100	2,000
7.	రోడ్ మార్జినులో ఫీజులు వసూలు చేసుకొనే హక్కు.	500	15,000
8	స్వీపర్సు కాలనీ కంపోస్టు యార్డు మరియు ఉద్యోగస్తుల కాలనీలో పచ్చగడ్డి కొనుకునే హక్కు.	50	—

(సం) జి. సత్యత్రిరామ్,
కమిషనరు.

ప్రతిపక్షాల సమైక్యతకు కృషి : ఎన్.టి.ఆర్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 26: దక్కనుంఘ ఎస్. డి. ఎ. భాగస్వామ్య పక్షాలు ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నింటిని ఎన్నికలలో సమన్వయం చేయడానికి తాను కృతనిశ్చయంతో కృషి చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడిక్కడ పేర్కొన్నారు.

ఇక్కడి ఒక హిందు సమావేశంలో శ్రీ రామారావు విలేఖరులతో మాట్లాడుతూ లోక్‌దళ్ జాతీయమండలి చేసిన రాజకీయ, ఆర్థిక తీర్మానాలపై వ్యాఖ్యానించడానికి ముందు వాటిని తాను పరిశీలించవలసి వున్నదని అన్నారు.

మధ్యప్రదేశ్ లోక్‌దళ్ విభాగం అధ్యక్షుడు శ్రీ రామశంకర్‌సింగ్ (ఎం. ఎస్. ఎ) ఏర్పాటు చేసిన ఈ విందుకు శ్రీ చరణ్‌సింగ్ కూడా హాజరయ్యారు.

ఓఖర్, కలకత్తా సమావేశాల తర్వాత యునైటెడ్ ఫ్రంట్, ఎన్. డి. ఎ. లను సన్నిహితం చేయడంలో మీరు విజయం సాధించారా అని శ్రీ రామారావును విలేఖరులు అడగ్గా, అసాధ్యం అంటూ ఏదీ లేదని ఆయన బదులు చెప్పారు. శ్రీ చరణ్‌సింగ్ కూడా ఏకీభవించారు. శ్రీనగర్, కలకత్తాల్లో జరిగిన ప్రతిపక్షాల సమావేశాలకు ఎన్. డి. ఎ. హాజరు కాలేదు.

కొన్ని పక్షాలకు శ్రీ చరణ్ సింగ్ సమాధాన మిస్తూ కొన్ని పత్రికల్లో వచ్చినట్టు రాజకీయాల్లో ప్రవేశానికి తన కుమారుడు ప్రయత్నిస్తున్నాడన్న విషయాన్ని ఖండించారు.

శ్రీ బహుగుణకు చెందిన డెమొక్రాటిక్ సోషలిస్టు పార్టీ లోక్‌దళ్‌లో విలీనమ్మకోరుతోందన్న విషయాన్ని కూడా శ్రీ చరణ్‌సింగ్ ఖండించారు.

అరు రాజకీయపక్షాల విజ్ఞప్తి

అమృత్‌సర్, ఫిబ్రవరి 26: శాంతి, మత సామరస్యాన్ని కాపాడవలసిందిగా అరు రాజకీయ పక్షాల ప్రతినిధులు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

30 మంది సభ్యులతో ఈ శాంతి సంఘాన్ని ఏర్పాటు చేయాలని, శాంతి యాత్ర జరపాలని ఈ రాజకీయపక్షాల వారు తీర్మానించారు.

సిటీబస్సు ఢీకొని స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు

విజయవాడ, ఫిబ్రవరి 26-నేటిమధ్యాహ్నం ఇక్కడ అలంకార్ సెంటర్ వద్ద 16వ నంబరు సిటీ బస్సు ఒక స్కూటర్‌ను ఢీకొనడంతో స్కూటర్‌పై నున్న వ్యక్తి కాలువిరిగి పోయింది. ట్రాఫిక్ కిటకిటగా వున్నప్పుడు సమయంలోనే ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు మున్సిపాలిటీకి రు 10.8లక్షలు మంజూరు

నెల్లూరు, ఫిబ్రవరి 26: గతవారంలో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్నపట్టణంలో అత్యవసరమైన పనుల నిర్వహణకు నెల్లూరు మున్సిపాలిటీకి 10 .8 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీ నరసింహారావు నిన్న సాయంత్రం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చెప్పారు. నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అజెండాకు సూచించిన పనుల అంచనాలు వెల్లడించాలని ఉపాధ్యక్షుడు శ్రీ ఆనం వివేకానంద రెడ్డి పట్టుబట్టారు. అయితే వివరాలన్నీ ఫైళ్లలోవున్నాయని సభ్యులు చూసుకోవచ్చునని అధ్యక్షుడు అన్నారు. దీనిపై 37 నిమిషాలు సభలో తీవ్రమైన చర్చ జరిగింది. అధ్యక్షుని వైఖరికి నిరసనగా శ్రీ కంచర్ల సుబ్రహ్మణ్యం గుప్తా వాకౌట్ చేశారు. మీటింగ్ నోటీసు తనకు 3 గంటలకు అందిందని ఆయన ఫిర్యాదు చేశారు.

స్వతంత్ర పార్కులో టి. వి. పెట్టాలన్న తన సూచనను గత 3 ఏళ్లుగా నిర్మరిస్తూ వచ్చారని, ఇప్పటికైనా పెట్టాలని శ్రీ సుంకర చెన్నయ్య కోరారు. మరికొన్ని ముఖ్య ప్రదేశాల్లో కూడా టి. వి. పెట్టు పెట్టాలన్నారు.

ఆత్మకూరు బస్ స్టాండ్, అంబుజా వర్క్స్ మధ్య రోడ్డును, రహదార్లు, భవనాల శాఖకు అప్పగించాలని శ్రీ భాస్కర రామిరెడ్డి సూచించారు. వచ్చే సమావేశంలో తీర్మానం తీసుకు రావాలని అంగీకరించడం జరిగింది.

దర్గామిట్ట మిలిటరీ కాలనీకి ప్రధాన రహదారి ప్రక్కన గల 40 అంకణాల భూమిని ఆక్రమణకు కొందరు రాజకీయ వాదులు ప్రయత్నిస్తున్నారని శ్రీ కె. వి. రాఘవ రెడ్డి హెచ్చరించారు. (వి)

తనపై ఆరోపణలు : నెల్లూరు మున్సిపల్ చైయిర్మన్ ఖండన

నెల్లూరు, ఫిబ్రవరి 26: ఈ పనులన్నీ చేయటానికి తగినన్ని నిధులున్నాయి. బడ్జెట్ పరిమితిని మేమెన్నడూ అతిక్రమించలేదు అని నెల్లూరు మునిసిపల్ చైర్‌మన్ శ్రీ ఎస్. మాలకొండయ్య వైస్ చైర్‌మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ఈ మధ్య కాంట్రాక్టర్ల నుండి కమిషన్ తీసుకోవటానికే తాను పట్టణానికి రు. 7లక్షల విలువగల పనులకు అంగీకరించారని చేసిన ఆరోపణను ఖండిస్తూ అన్నారు.

దాదాపు అన్ని పనులూ టెండరిబ నియోగం ద్వారానే యివ్వబడ్డాయి అన్న ఆరోపణను కూడా ఖండిస్తూ శ్రీ మాలకొండయ్య పెద్ద టెండర్లలో గోల్‌మాల్ కనుగొన బడినందువల్ల అట్లా చేశామన్నారు. పనుల టేబాయింపు నియోగకం ద్వారానా లేక టెండర్ల ద్వారానా అన్నది ఇంజనీర్లు నిర్ణయించవలసిన సాంకేతిక విషయమని వారన్నారు.

గుంటలు పూడ్చు పనులలో గల నిజాయితీ గూర్చి మాట్లాడుతూ రోడ్డు వేయటానికి గుంటలు పూడ్చడం తప్పని పరి అని శ్రీ మాలకొండయ్య అన్నారు.

మునిసిపల్ పరిపాలనా యంత్రాంగం వైస్ చైర్‌మన్ ము గా చేతుల్లో ఉంది. దాంతో రాష్ట్రప్రభుత్వ మంత్రుల సహాయంతో మునిసిపల్ ఆఫీసులోని గుమాస్తాలను మార్చిడి చేస్తున్నారు. కొద్దిరోజుల కాలంలో యు. డి. సి. శ్రీ పుట్టా గోపాల రెడ్డిని మూడుసార్లు మార్చిడి చేశారు. శ్రీ పుట్టా గోపాల రెడ్డి తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీ పుట్టా బలరామిరెడ్డి బంధువు. వారు అనే ఎల్. డి. సి. కూడా మార్చిడి చేయబడ్డాడు. ఈ బలాకు చెందిన మంత్రులు కూడా వైస్ చైర్మన్ ప్రోద్బలం వల్ల వరుసగా బదిలీల విషయంలో కలుగ జేసుకుంటున్నారని చైర్మన్ మాలకొండయ్య ఆరోపించారు.

రు.2.20కోట్లతో శరీర సూక్ష్మ పరిశోధనా విభాగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 26: ప్రాథమికంగా లోటిదశలోనే వ్యాధిని నిర్ణయం చేయగల మానవ శరీర సూక్ష్మదర్శిని విభాగాలను 2 కోట్ల 20 లక్షల ఎ యంలో రాష్ట్రంలోని మూడు కేంద్రాలలో నెలకొల్పుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎన్. రామమునిరెడ్డి చెల్లడించారు.

నేటి ఉదయం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేన్సరు చికిత్సకై 'కోబాల్ట్ థెరపీ' యూనిట్ భవనానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, హైదరాబాదు, గుంటూరు, కర్నూలు పట్టణాలలో శరీర సూక్ష్మదర్శిని విభాగాలు నెలువడ గలవన్నారు. వైద్యవిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, క్యాన్సర్‌వంటి దీర్ఘవ్యాధులకు శాశ్వత నివారణ మార్గాలను కనిపెట్టలేకపోతున్నామని వివరాం వెలిబుచ్చారు.

రాష్ట్రంలో సాలీన 30 వేల మంది క్యాన్సరు రోగులు ఉంటున్నప్పటికీ వారికి తగిన చికిత్స సమకూర్చలేక పోతున్నామని అధ్యక్షత వహించిన వైద్య విద్యా డైరెక్టరు డా. సి. రాజారావు మోహనరెడ్డి చెప్పారు. అంతే క్యాన్సరు యూనిట్లను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగురీతిలో కృషి చేస్తున్నట్లు వివరించారు. వది లక్షలతో నిర్మిస్తున్న కొత్త భవనాలకి 7 లక్షలరూపాయల విరాళం ఇచ్చిన శ్రీ చుండి రంగనాయకులను జిల్లా కలెక్టరు శ్రీ ఐ. నరసింహారావు అభినందించారు. ఈ భవనంలో పరికరాలకై కేంద్ర ప్రభుత్వం నుండి 12 లక్షల రూపాయల గ్రాంటు లభించ గలదని చెప్పారు.

గుంటూరులో కోటి రూపాయలతో హాస్పిటల్ పర్యవేక్షణ కేంద్రం నెలకొల్పనున్నట్లు డా. వై. జీవాజీ విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రాంతాలతో పోల్చి చూస్తే వైద్యసౌకర్యాలు కల్పించడంలో గ్రామాలు నిర్లక్ష్యానికి గురి అవుతున్నాయని, గ్రామాలలో వైద్యశాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రజల నుండి విరాళం అడుగు తున్నారు, అదే పట్టణాలలో అడుగుతున్నారా అని ప్రశ్నించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సత్కూరి రామయ్య, శ్రీ జగన్ మోహన్, శ్రీ వంద్ర మువులు, శ్రీ గోగినేని కనకయ్య, మునిసిపల్ చైర్మన్ శ్రీ గొలుసు కొండలరావు, శాసన సభ్యుడు శ్రీ ఎన్. వెంకట రత్నం, శ్రీ జె. ఆర్. పుష్పరాజ, శ్రీ ఉమర్‌ఖాన్, డా. గిరి ప్రసాద్, శ్రీమతి రాజకుమారి ప్రభృతులు ప్రసంగించారు.

ఎనుకొండ సర్పంచ్ ఎన్నికపై పిటిషన్ త్రోసివేత

ఎనుకొండ, ఫిబ్రవరి 26: ఎనుకొండ పంచాయితీ సర్పంచ్ ఎన్నిక చెల్లనేరదంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను వరంగల్ సివిల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ ఈ నెల 20 న త్రోసి పుచ్చారు.

1981 జూన్‌లో జరిగిన పంచాయితీ ఎన్నికలలో సర్పంచ్‌గా ఎన్నికయిన శ్రీ టి. యస్. ఆర్. ఆంజనేయులు పదకొండువోట్ల మెజారిటీతో వెగ్గెనందున వారి సమీప ప్రత్యర్థి శ్రీ పటాన్ ఖాసీంఖాన్, వారికి వోట్ల లెక్కింపు విషయంలో అన్యాయం జరిగిందని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ న్యాయమూర్తి శ్రీ జగన్నాథరావు త్రోసి పుచ్చారు.

శ్రీహరిరావు మృతికి సంతాపం

నిడదవోలు, ఫిబ్రవరి 26: నిడదవోలు పురపాలక సంఘంవారు అత్యవసరసమావేశం జరిపి ఏలూరు పురపాలకాధ్యక్షులు శ్రీ బడేటి శ్రీహరిరావు అకాల మరణానికి సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

పురపాలక అధ్యక్షులు శ్రీ రిన్నము వెంకన్న, ఉపాధ్యక్షులు శ్రీరంగా ప్రసాదరావులు శ్రీ బడేటి మృతికి తమ సంతాపాన్ని ప్రకటించారు. (క)

తణుకులో సంతాపం

తణుకు, ఫిబ్రవరి 26 : ఏలూరు పురపాలక సంఘటధ్యక్షులు, శ్రీ బడేటి శ్రీహరి రావు అకాల మరణానికి కాంగ్రెసు పుపాధ్యక్షులు శ్రీ టి. కె. తిలక్ అధ్యక్షతను జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలో సంతాపం తెల్పారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దేవదానం, పెరవలి సమితికాంగ్రెస కన్వీనరు శ్రీ బూర్గుపల్లి సత్యనారాయణు పట్టణ కాంగ్రెసు కన్వీనరు శ్రీ యర్రమిల్లి సుందరరావు, శ్రీ కరటూరి రామమూర్తి ప్రభృతులు కీర్తి శేషుని గూర్చి మాట్లాడారు.

ట్రక్కు, జీపు ఢీకొని 6 గురి దుర్మరణం

లక్నో, ఫిబ్రవరి 26 : ఇక్కడకు 20 కి. మీ. దూరంలోని మోహన్‌లాల్ గంజ్ వద్ద ట్రక్కు, జీపు గుద్దుకుని 6గురు మరణించగా, మరో 6 గురికి గాయాలయ్యాయి.

గాయపడిన వారిని మెడికల్ కళాశాలకు తరలించారు. ట్రక్ డ్రయివరును అరెస్టు చేశారు.

మరణించిన వారిలో జీప్ డ్రైవరుకూడా ఉన్నాడు.

వెల్లూరులో హత్య

కాకినాడ, ఫిబ్రవరి 26: ముమ్మిడి పోరయ్య (51) అనే వ్యక్తిని, అతని కుమారుడు సత్తిబాబు మరియు తదితరు కావలసినవారు నెల్లూరు గ్రామములో 22 రాత్రి 10 గంటలకు కర్రలతో బలంగా తలమీద కొట్టి పట్టు ఆరోపించబడింది. గాయాలతో పోరయ్య మరణించాడు.

సత్తిబాబును అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా పిఠాపురం పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. ప్రసాద్ తెలిపారు. (క)

నెల్లూరు-బెంగుళూరు మధ్య సెమీ లక్జరీ బస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 26 : నెల్లూరు—బెంగుళూరుల మధ్య అంతర్ రాష్ట్ర సెమీ లక్జరీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 22 నుంచి నడుస్తున్నది. ఈ బస్సు తిరుపతి, చిత్తూరు కోలారులలో ఆగుతుందని ఆర్. టి. సి. ఒంగోలు డివిజన్ మేనేజర్ శ్రీ రామారావు తెలియ జేశారు. రాత్రి 8గంటలకు నెల్లూరులో బయలు దేరి ఉదయం 4—30 గంటల బెంగుళూరు చేరుతుంది. బెంగుళూరులో రాత్రి 7.30 గంటలకు బయలు దేరి మర్నాటి ఉదయం 4 గంటలకు నెల్లూరు చేరుతుంది.

మరొక సెమిలక్జరీ బస్సు మార్చి 1నుంచి విగిరి—హైదరాబాద్‌లకు పగటి పూట నిర్వహిస్తారు. రాత్రిపూట అద్దంకి, నర్సరావుపేట, మాచర్ల మీదుగా ఒంగోలు మండి హైదరాబాద్‌కు సెమిలక్జరీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రవేశ పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు.

చర్మవస్తువుల సంస్థలో రూ. 40 లక్షల ఆభరణాలు!

కలకత్తా, ఫిబ్రవరి 26: చర్మ వస్తువులను ఎగుమతి చేసే ఒక వ్యాపార సంస్థ భాగస్వాముల నివాసాలపైనా, కార్యాలయాలపైనా ఆదాయం పన్ను శాఖ అధికారులు దాడి జరిపినప్పుడు లెక్కలో చూపనటువంటి రు. 1.6 లక్షల నగదు, 40 లక్షల రూపాయల విలువయిన ఆభరణాలు లభించాయి.

శుక్రవారం రాత్రంతా ఆదాయం పన్ను శాఖ అధికారులు సోదా జరిపారు. వివిధ పేర్లలో పూన అసంఖ్యాకమయిన వాటా పత్రాలు, ఇతర పత్రాలు కూడా దొరికాయి ఒక వివాహానికి రూ. 13.5 లక్షల ఖర్చయినట్లు చూపే వివరాలు పున్న పత్రాలు కూడా లభించాయట. ఒక మామిడిల్లుపై జరిపిన దాడిలో 2.10 లక్షల రూపాయల నగలు దొరికాయి.

నేషనల్ డెమొక్రటిక్ పార్టీ

(1వ పేజీ తరువాయి)

నగర్‌లో ప్రారంభమైన రాజకీయ సదస్సులో అధ్యక్షత సంఘం అధ్యక్షుడు శ్రీ రామారావు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు అధ్యక్షత వహించిన సభలో శ్రీయుతులు డా. చెన్నారెడ్డి, నరసింహారెడ్డి, ఉమావెంకట రెడ్డి, (ఎం. ఎల్. ఎలు), రోడామిస్త్రి, ఎం. పి., అమృతరావు, జి. వి. సుధాకర రావు, లంకలపు లక్ష్మణదాసు, ఆళ్వార్ దాసు, వసుపురేటి కోటేశ్వరరావు, ప్రభృతులు వేదికపై ఆశీనులయ్యారు.

శ్రీ లంకలపు లక్ష్మణదాసు రాజకీయ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని వివరించారు. దేశం యిప్పుడు క్లిష్ట పరిస్థితిలో ఉందని నూతన అధ్యాయాన్ని ప్రారంభించడానికి డా. చెన్నారెడ్డి వచ్చారని అన్నారు.

శ్రీ వసుపులేటి కోటేశ్వరరావు తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. పార్టీ కంటే ప్రజలేముఖ్యమన్నారు. కొత్త పార్టీ ప్రాంతీయ తత్త్వంతో సంకుచిత మైనది కాదని, జాతీయ దారుణికభిన్నం కానిరీతిలో ప్రస్తుతం ఈ రాష్ట్రానికి పరిమితమై ఉంటుందన్నారు. క్రమంగా దేశం అంతటా వ్యాప్తి చెందుతుందన్నారు.

శ్రీ జి. ఈశ్వరరెడ్డి, శ్రీ నాగప్ప ప్రసంగించారు.

శ్రీమతి లోడామిస్త్రి ప్రసంగిస్తూ కాంగ్రెసు పార్టీలో ఉన్న వారిలో అసంతృప్తి ఎలాఉందో వివరించారు.

ప్రజాస్వామిక పద్ధతులలో సామ్యవాద పంథాను సాధించుటలక్ష్యంతో గాంధేయ సిద్ధాంతాలకు అనుగుణంగా డా. చెన్నారెడ్డి నాయకత్వంలో కొత్తపార్టీ పనిచేస్తుందని శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

పార్టీ జెండా

కొత్తపార్టీకి నామకరణం చేసిన తరువాత డా. చెన్నారెడ్డి పార్టీ పతాకాన్నావిష్కరించి జయ జయ ధ్వానాల మధ్య ఆవిష్కరించారు.

ఈ జెండాకు కూడా మూడు రంగులు ఉన్నాయి. ఆకుపచ్చరంగు చదరం గల భాగంపై సూర్య దేవాలయం చిహ్నమైన చక్రం ఉంది. కాషాయరంగు తెలుపుచారలు ఉన్నాయి.

శ్రీ నరసింహారెడ్డి పార్టీనియమావళికి సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ వెంకట్రామయ్య తీర్మానము బలపరుస్తూ ప్రసంగించారు.

శ్రీ బేగ్, శ్రీ పురుషోత్తమరావు ప్రభృతులు మాట్లాడారు.

వాక్కాలిక వ్యవస్థ తీర్మానం

నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడుగా చేరే వారు రెండు రూపాయలు రుసుము చెల్లించి పార్టీ లక్ష్యాలపట్ల విశ్వాసంకలిగి ఉండాలి.

ప్రాథమిక సభ్యులయిన వారు నూరు మంది ప్రాథమిక సభ్యులను చేర్పించిరు. 20 చెల్లిస్తే క్రియాశీలక సభ్యులు కావచ్చు.

షెడ్యూల్డు కులాలు, తెగలు, మహిళలకు, కార్మికులకు సభ్యత్వరుసుం నిర్ణయించిన దానిలో సగమై ఉంటుంది.

గ్రామ పంచాయితీ కమిటీలు, బ్లాక్ కమిటీలు, జిల్లా సంఘాలు, రాష్ట్ర సంఘాలు ఏర్పాటవుతాయి.

రాష్ట్ర కార్య నిర్వాహక సంఘంకు అధ్యక్షుడు, ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు ప్రధానకార్యదర్శులు, ఒకకోశాధికారి ఉంటారు. 31 మంది కార్యవర్గ సభ్యులు ఉంటారు.

పార్టీ వ్యవస్థకు నిర్వహణకు అనుకూలంగా ఉండడానికి రాష్ట్రాన్ని అయిదు జోనులుగా విభజించారు.

బ్లాకు కమిటీలో అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, ఒక కోశాధికారి తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులు ఉంటారు.

పాల్వంచ రామాలయ ధర్మకర్తల మండలి

భద్రాచలం, ఫిబ్రవరి 26: ఇటీవల ఖమ్మం జిల్లా పాల్వంచ గ్రామానికి చెందిన రామాలయం, భజన మందిరానికి కార్యవర్గ సభ్యులను ఖమ్మం జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ బి. వసంతరావు నియమించారు. సభ్యులచేత భద్రాచలం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ సి. లక్ష్మణ మూర్తి పర్యవేక్షణలో చైర్మెన్ ఎన్నిక, ప్రమాణస్వీకారాలు జరుప బడ్డాయి.

అధ్యక్షులు — శ్రీ రావూరి గంగయ్య, సభ్యులు — శ్రీ కీస్పరపు చిన్న బాలకోటయ్య, శ్రీ కీట సర్వేశ్వరరావు, శ్రీ గూడూరు లక్ష్మీ నారాయణ, శ్రీ వేముల సూర్య నారాయణ, శ్రీ కేసురం రాములు, శ్రీ చేపురపు చిన్న వెంకటేశ్వర్లు.

దొంగల బెడద

భద్రాచలం, ఫిబ్రవరి 26: పవిత్రపుణ్య క్షేత్రంగా పేరుగాంచిన భద్రాద్రిలో గత నాలుగు మాసాల నుండి ఎక్కువగా దొంగతనాలు జరుగుట వలన సుమారు నాలుగు లక్షల రూపాయల ఆస్తి ప్రజలు నష్టపోయి వుంటారని భద్రాచలం డివిజన్ తెలుగుదేశం కమిటీ కార్యదర్శి శ్రీ గోపతి సాంబమూర్తి పేర్కొన్నారు.

పోలీసువారు దుండగులను పట్టుకొని, ఇటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండ అరి కట్టవలసిన బాధ్యత ఎంతైనా వున్నదని శ్రీ మూర్తి అభిప్రాయ పడ్డారు.

కమలాపూర్ రైతుకూలీ సదస్సు : మహారాష్ట్ర పోలీసులచే బస్సు

చంద్రపూర్, ఫిబ్రవరి 26: ఇక్కడకు 160 కిలోమీటర్ల దూరంలోని గడ్చిరోలి జిల్లాలో వున్న మారుమూల ఆటవీ గ్రామమయిన కమలాపూర్‌లో "రైతు కూలీసంఘటన" నిర్వహించ దలచిన రెండు లోజల సదస్సును రాష్ట్ర ప్రభుత్వం భగ్నం చేయగలిగింది. ప్రభుత్వం ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున పోలీసు దళాలను తరలించింది.

ఉక్కు టోపీలు ధరించిన పాయుధ రిజర్వు పోలీసులు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులలో కీకారణ్యాలలో కూడా గట్టి కావలా తకారు.

కమలాపూర్ వెళ్లే అన్ని రహదారులపై కూడా పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించాయి. కమలాపూర్ వెళ్లే వాహనాలను, జనాన్ని పలుచోట్ల తనిఖీ చేశారు. నాగపూర్ విభాగం పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. సి. మాల్‌హోత్రా కమలాపూర్‌లో మకాం చేశారు. గ్రామానికి చేరవలో వున్న మూడు తాసీలు పట్టణాలలో 144 వ సెక్షన్‌ను దిక్కరించి నందుకు 150 మందిని అరెస్టు చేశామని ఆయన చెప్పారు. అరెస్టయిన వారిలో కొందరు నక్సలైట్‌లు కూడా వున్నారు. ఆడవులలో చెట్టును అక్రమంగా నరికి వేయడానికి వారు గిరిజనులకు మద్దతు యిస్తూ వారి నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని డి. ఐ. జి. తెలిపారు. గడ్చిరోలి జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. గయక్వాడ్ కూడా నిన్న ఉదయం హుటాహుటిని కమలాపూర్ తరలి వెళ్లారు.

గిరిజనులు సమావేశం కాకుండ నక్సలైట్లు తీసుకోవడం వల్ల శాంతి, భద్రతల పరిస్థితిని పరిరక్షించడానికి వీలయిందని జిల్లా కలెక్టర్ చెప్పారు.

సదస్సుకు వెళ్లడానికి వాలుగు వేల మంది గిరిజనులు పూర్తేంపుగా వచ్చారని అయితే పూర్తేంపులను నిషేధించడం జరిగిందని చెప్పిన మీదట వారు కీకారణ్యాలలోకి మాయమయ్యారని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. కమలాపూర్ గ్రామ ప్రజలు కూడా భయంతో అడవులలోకి పారి పోయారు. విలేఖరులు ఆ గ్రామానికి వెళ్లేసరికి గ్రామం నిర్మనంగా కనిపించింది.

సదస్సు కోసం నిర్మించబడిన పెద్ద పందిరిలో కొంత భాగాన్ని పోలీసులు నిర్మూలించివేశారు.

ధరవరల పెరుగ

రాజ్యాంగ దహనకాండపై అకాలీదళ్ బెదరింపు దృష్యా ఢిల్లీలో కట్టుదిట్టాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26. ఫిబ్రవరి 27న పార్లమెంటు భవనం ముందు అకాలీలు రాజ్యాంగపు 25వ అధికరణను దహనం చేస్తామని బెదిరించడాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అట్టి చర్యను జరపవద్దని చేసిన విజ్ఞప్తికి సమాధానం రానందుకు ప్రభుత్వం వారిస్తోంది అకాలీలు అట్టి దహన చర్యనే సాగిస్తే అది ప్రజల మనోభావాలనుగాయపరుస్తుందని ఉన్నత అధికారవర్గాలు అన్నాయి

అదలా ఉండగా కేంద్రమంత్రివర్గం పంజాబు పరిస్థితిని గురించి చర్చించేందుకు సమావేశమైంది.

అకాలీల బెదిరింపు దృష్ట్యారు,సోమవారం ఢిల్లీ బంద్‌కు బి. జె. పి. ఇచ్చిన పిలుపు దృష్ట్యాను రాజధానిలో బందోబస్తు ఏర్పాట్లు పటిష్టం చేయబడ్డాయి. పంజాబు పరిస్థితి పట్ల ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో ఉన్నత స్థాయి సంప్రదింపులు కొనసాగుతున్నాయి.

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి మొన్నరాత్రి బి. జె. పి. అధ్యక్షులు శ్రీ ఎ. బి. వాజపాయ్, జనతా అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్‌లతో చర్చించడమే గాక సి పి ఐ (ఎం) సి పి ఐ నాయకులు శ్రీ బాలానందన్ శ్రీ రామావతార్ శాస్త్రి గార్లతో కూడా చర్చలు జరిపారు. పంజాబ్ సమస్య పట్ల జాతీయ ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు ఆమె మరికొందరు ప్రతిపక్ష నాయకులతో కూడా చర్చించవచ్చు.

ఢిల్లీ బి. జె. పి. వారు అంటించినట్లు చెప్పబడిన ఒక "అభ్యంతరకర" పోస్టరును ఉపసంహరించడాన్ని ప్రభుత్వం ప్రశంసించింది. ఢిల్లీలో కొన్ని ప్రదేశాలలో కనిపించిన ఈ పోస్టరు అనంతరం తీసివేయబడింది.

అదుపు చర్యలకు కేంద్రం సహకరం

రాజ్యాంగపు 25వ అధికరణను దహనం చేస్తామనే అకాలీ నిర్ణయం ఫిబ్రవరి 27న ఢిల్లీ బంద్ జరపాలని బి జె. పి. యిచ్చినపిలుపు దృష్ట్యా ఏర్పడే పరిస్థితి ఎదుర్కొనడానికి కేంద్రం ఒక ఆపద్ధర్మ వధకాన్ని రూపొందించింది.

ఈ పథకం క్రింద ఆనేక పరిపాలనా సంబంధమయిన చర్యలు ఉన్నప్పటికీ, స్వర్ణాలయంలోకి పోలీసులు ప్రవేశించే విషయం అందులోలేదని అధికారవర్గాలు నిన్న తెలియజేశాయి.అకాలీల నిర్ణయము, బి. జె. పి. పిలుపు వల్ల ఏర్పడే తీవ్ర శాంతిభద్రతల సమస్యనినివారించడం ప్రభుత్వం తక్షణం పెట్టుకున్న పని అని ఆ వర్గాలు అన్నాయి.

ప్రివెంటివ్ అరెస్టుల అవకాశం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, పంజాబ్‌లో ప్రివెంటివ్ నిర్బంధాలు జరిపే అవకాశాన్ని ఈ వర్గాలు త్రోసిపుచ్చలేదు.

"రాజ్యాంగ దహనం విరమించేది లేదు:" లోంగోవాల్

అమృత్‌సర్, ఫిబ్రవరి 26. ఫిబ్రవరి 27న అనుకున్న ప్రకారం పార్లమెంటు భవనం ఎదుట రాజ్యాంగం 25వ అధికరణను అకాలీ సీనియర్ నాయకులు 5మంది జట్టు దహనం చేస్తుందని అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీసంత్‌హర్‌చంద్ లాంగోవాల్ నిన్నరాత్రి ప్రకటించారు.

ఈచర్య విరమించ వలసిందిగా పలు ప్రతిపక్షాలు, ప్రముఖులు చేసిన విజ్ఞప్తిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ లాంగోవాల్ వారు చేసిన అనేక సూచనలు పాటించాం గాని, దీనిని మాత్రం అంగీకరించలేం అన్నారు.

ఈ సందర్భంగా ఒకరా లధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, శ్రీ ఎ కె. గుజ్రాల్, రిటైర్డ్ ఎయిర్ చీఫ్ మార్షల్ శ్రీ అర్జున్ సింగ్ నాయకత్వాన నల్గురు ప్రముఖ సిక్కులు ఈ చర్య విరమించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. సి పి ఐ. సి పి ఐ (ఎం) బి జె పి తదితరులు కూడా ఎక్రరం ద్వారా విజ్ఞప్తి చేశారు.

దహన చర్యకు ఇక్కడ నుండి నేడు ఢిల్లికి బయల్దేరనున్న శ్రీయుతులు ప్రతాప్‌సింగ్ బాజర్, జి. ఎస్. లోరా, ఎస్ ఎస్ బర్నాలా, తాల్వండి రణజీత్ సింగ్ సీమా, బల్వంత్ సింగ్ రామూ వాలియాలకు మునుగా ఇక్కడ వీడ్కోలు ఇచ్చేందుకు పెద్ద ఏర్పాట్లు చేస్తోంది. వారిని ఢిల్లీవంపే ఏర్పాట్లు పూర్తియినాయని అకాలీదళ్ కేంద్రకార్యాలయం తెలిపింది. అయితే వివరాలు ఇచ్చడానికి నిరాకరించింది. వారు ఢిల్లీ చేరేలోపునే అరెస్ట్ చేయబడవచ్చేని అధికార వర్గాలు సూచించాయి. వారిని ఇక్కడే నిర్బంధంలోకి తీసుకొనడమో, లేక హర్యానాకు వారుదాటేలోగా నిర్బంధంలోకి తీసుకొనడమో జరుగుతుందని ఆవర్గాలు సూచించాయి.

రాజ్యాంగపు 25వ అధికరణను ఢిల్లీలోనే కాక ఇతర చోట్లకూడా దహనం చేయడం జరుగుతుందని వచ్చిన వార్తల దృష్ట్యా శ్రీలాంగోవాల్ ఒక ప్రకటన చేస్తూ నిర్ణీత ప్రముఖులు మాత్రమే ఢిల్లీలో ఈ చర్య జరుపుతారని అన్నారు. ఆ అధికరణలోసెక్కులను హిందువులలో భాగంగా పేర్కొనడం జరిగింది.

"నిర్ణీత అకాలీ నాయకుల ద్వారా రాజ్యాంగదహనం"

అమృతసర్, ఫిబ్రవరి 26 : ఫిబ్రవరి 27న పార్లమెంటు వద్ద కొద్ది మంది నిర్ణీత అకాలీ నాయకులే రాజ్యాంగపు 25వ అధికరణను దహనం చేస్తారని అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీ సంత్ హర్‌చంద్‌సింగ్‌లోంగోవాల్ నిన్నటి ప్రకటించారు.

పార్టీ కోర్కెలను తీర్చడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా యిది జరుగుతోందని, ఒక పత్రికా ప్రకటనలో ఆయన వివరించారు.

పోస్టర్ల తొలగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: పంజాబ్‌లోని హత్యలకు వ్యతిరేకంగా,ఫిబ్రవరి 27న ఢిల్లీ బంద్ సందర్భంగా బి. జె. పి. అంటించినట్లు చెప్పబడిన కొన్ని రెచ్చగొట్టే పోస్టర్లనుతొలగించవలసిందిగా అధికారులు నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టర్లను ముద్రించినవారిపై చర్య తీసుకొనబడుతున్నదని కూడా అభిజ్ఞవర్గాలన్నాయి.

ఈ పోస్టర్లను ఉపసంహరించవలసిందిగా బి. జె. పి. ఢిల్లీ శాఖ వారికి నచ్చజెప్పవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి గాంధి బి. జె. పి. అధ్యక్షులు శ్రీ వాజపాయిను కోరినట్లు తెలియవచ్చింది.

ఈ పోస్టరు విషయం బహుశా తెలియని శ్రీ వాజపాయి, ఆ విషయం పరిశీలిస్తామని, హామీనిచ్చారు. అనంతరం పోస్టర్ల తొలగింపుకు బి. జె. పి. అంగీకరించినట్లు అధికారవర్గాలు ప్రకటించాయి. అయితే ఢిల్లీ బి. జె. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ మదన్‌లాల్‌ఖురానా ఆ పార్టీ నుంచి నిరాకరిస్తూ "నేను పోస్టరు ప్రచురించిన బాధ్యతను స్వీకరిస్తున్నాను" అని ప్రకటించారు.

పంజాబ్‌లో 5గురి హత్య

చండీఘర్, ఫిబ్రవరి 26 : ముగ్గురు ప్రభుత్వోద్యోగులు సహా మరి అయిదుగురు వ్యక్తులు గత రాత్రి పంజాబ్‌లో జరిగిన మూడు సంఘటనలలో కాల్చి చంపివేయబడ్డారు. అదే సమయంలో తీవ్రవాదుల కార్యకలాపాల నివారణకు రాష్ట్రంలో గ్రామ రక్షక దళాలు పునరుద్ధరించబడుతున్నట్లు రాష్ట్ర గవర్నరు శ్రీ బి. డి. పాండే ప్రకటించారు.

గత రాత్రి జరిగిన హత్యలలో పంజాబులో మంగళవారము నుండి జరిగిన హత్యల సంఖ్య 39కి పెరిగింది. హత్యాలతో పరిస్థితి ప్రశాంతంగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ భజనలాల్ నిన్న రాత్రి చెప్పారు.

గత రాత్రి హత్యల్లో అమృతసర్ జిల్లాలో 4, ఫిరోజ్ పూర్ జిల్లాలో ఒక హత్య జరిగాయి.

భిలోవాల్ గ్రామంవద్ద ముగ్గురు కాల్వ దగ్గర ఇద్దరు రైల్వే ఉద్యోగులు సహా మొత్తం ముగ్గురి శవాలు నేడు కనిపించాయి.సోహియానా కాలనీ గ్రామములో ఒక శవం బయటపడింది. ఈ రెండు అమృతసర్ జిల్లా గ్రామాలు. గత రాత్రి వీరు గుర్తు తెలియని వ్యక్తులచే కాల్చివేయబడ్డట్లు తెలియవచ్చింది.

ఫిరోజ్ పూర్ జిల్లా మాఖు గ్రామంలో గత రాత్రి ఇదే విధంగా విద్యుత్ మండలి ఉద్యోగి ఒకరు హత్య చేయబడ్డట్లు రాష్ట్ర కేంద్రానికి నిన్న సమాచారం వచ్చింది. వివరాలు ఇంకా అందలేదు.

దర్బారాసింగ్ శివశంకర్‌తో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : జెనీవా సభల నుండి అత్యవసరంగా ప్రధాని శ్రీమతి గాంధిచే పిలిపించబడిన పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దర్బారాసింగ్ నిన్న కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్‌తో సమగ్రచర్చలు జరిపారు. దర్బారాసింగ్ ప్రధానమంత్రితో చర్చిస్తారు. శ్రీ దర్బారాసింగ్ దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ పి. సి. సేథితో కూడా చర్చలు జరుపుతారు.

చెన్నారెడ్డి ప్రయత్నాలు దురదృష్టకరం: భవనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 26 : వేరే పార్టీ నెలకొల్పాలని డా. ఎం. చెన్నారెడ్డి చేస్తున్న ప్రయత్నాలు దురదృష్టకరమని మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం అన్నారు. విజయవాడలో జరగనున్న డా. చెన్నారెడ్డి అనుచరుల రాజకీయ సదస్సుపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా వేరే పార్టీని నెలకొల్పే తీవ్ర చర్యకు పాల్పడవలదని విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి గాంధితోగాని, కాంగ్రెస్ (ఐ)పార్టీ విధానాలతోగాని డా. చెన్నారెడ్డికి సిద్ధాంత విభేదాలు లేవని శ్రీ భవనం గుర్తు చేశారు. పార్టీవల్ల అనేక పదవులు అధిరోహించారని, అదే విధంగా పార్టీకి ఎంతో కృషి చేశారని, పార్టీలో ఏమయినా లోపాలుంటే ఒక సీనియర్ నాయకునిగా వాటిని సరిదిద్దడానికి పూనుకోవాలని కోరారు. పార్టీని శక్తివంతంగా రూపొందించడానికి కృషి చేయవలసిందిగా హితవు చెప్పారు.

పార్టీలో వ్యక్తులు వ్యక్తిగతంగా అంత ప్రాముఖ్యం కాదని, అయితే తమచర్యల ద్వారా పార్టీ ప్రయోజనాలు కాపాడటం చాలా అవసరమని పేర్కొన్నారు. డా. చెన్నారెడ్డి వంటి అనుభవజ్ఞులు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెస్ (ఐ) పార్టీ ప్రయోజనాల పరిరక్షణకై నడుం కట్టాలని కోరారు.

అధికారి ఇంటిపై అవినీతి నిరోధకశాఖ దాడి

హైదరాబాదు, ఫిబ్రవరి 26: విజయవాడ ప్రాంత అవినీతి నిరోధక శాఖ వారు నాగళ్ల సుధసూధన రావు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రుద్రపాక) ఇంటిని, రుద్రపాక, గుడివాడల్లోని ఆయన సన్నిహిత బంధువుల ఇళ్లు, వ్యాపార సంస్థల్ని ఒకే సారి సోదా చేశారు. శ్రీ సుధసూధనరావు తన పేర, తన కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువుల పేరిట, ఇళ్లు, పొలాలు, ట్రాక్టర్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు కాతాల రూపంలో లక్షలాది రూపాయల ఆస్తి సంపాదించినట్లు కనుగొనబడినది. దర్యాప్తు జరుగుతోంది. ఆయన్ని సస్పెండ్ చేయవలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి అధికారులు పత్రం పంపినట్లు తెలుస్తోంది.



ఫిబ్రవరి 23 న నాయుడ పేట బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు.

శివాజీగణేశన్ నాయకత్వాన రాజకీయ మహాసభ · మహానవార్ పర్వం బహిష్కరణ

మద్రాసు, ఫిబ్రవరి 26 : ప్రముఖ సినీ నటుడు, కాంగ్రెసు (ద) ఎమ్. పి. శ్రీ శివాజీ గణేశన్ నాయకత్వాన నిన్న అక్కడ జరిగిన రాజకీయ మహాసభను, పార్టీ లోని మహానవార్ పర్వం - బహిష్కరించింది.

32 మంది ఇం. కాం. శాసన సభ్యులు సదిమంది, 24 మంది ఎమ్. పి. లలో సగం మంది మాత్రమే ఈ మహా సభకు హాజరయ్యారు.

ఈ మహాసభను బహిష్కరించిన ప్రముఖులలో ఏ. ఐ.సి.సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ జి.కె. మూపనార్ పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎమ్. వలనియాండి, శాసన మండలిలో ప్రతి పక్ష నాయకుడు శ్రీతిండివనం కె. రామమూర్తి వున్నారు. చివరి నిముషంలో ఆహ్వానాలు అందినందున ఈ నాయకులు వెళ్ళలేదని పార్టీ వర్గాల వారు పేర్కొన్నారు.

శివాజీ గణేశన్‌కు వ్యతిరేకం కాకపోయినప్పటికీ, పి.సి.సి. (ఐ) పై ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల వారికి బాధ కలిగించినట్లు పేర్కొన్న బడింది.

శివాజీ గణేశన్ వర్గానికి, మూపనార్ వర్గానికి రాజీ కుదర్చడానికి అధిష్ట నవర్గం కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది.

పార్టీలో తన బలాన్ని రుజువు చేయడానికే ఈ మహాసభను ఏర్పాటు చేశామని శ్రీ శివాజీ గణేశన్ చెప్పారు.

పి. సి.సి. (ఐ) అధ్యక్ష పదవి కోసం లాబీ తాపత్రయ పడటం తెలిసిందన్నారు.

తమిళనాడు, ఆంధ్ర, కర్నాటక, కేరళ రాష్ట్రాలలో సినీ నటుల ప్రభావ మెలగుతోందని, తాను, తన అభిమాన సంఘాల వారు కాంగ్రెసు (ఐ) పట్ల ఏదేయులై వున్నారని ఆయన చెప్పారు.

కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీఆర్. గుండూరావు మాట్లాడుతూ (పి.సి.సి)ఆధ్యక్షుడు రవి (వాజీకి ఇష్టాలన్న అభిప్రాయం ఈ మహా సభలో నెల్లడైందని, దీని తాను ప్రధాన మంత్రికి తెలుప గలనని చెప్పారు.

ఇటువంటి రాజకీయ మహా సభలు అని జిల్లాలలోను జరుప గలమని పి.సి.సి(ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ షణ్ముగం చెప్పారు.

ఈరోజు జరిగే మహాసమావేశంలో శివాజీ గణేశన్‌పై ప్రచురించిన గ్రంథాన్ని దక్షిణ మంత్రి శ్రీ ఆర్ వెంకట్రామన్ ఆవిష్కరిస్తారు.

చేతివంపుల నిర్వాహకులకు శిక్షణా తరగతులు

నెల్లూరు, ఫిబ్రవరి 26: నెల్లూరు జిల్లా 80 శాతం గ్రామాలలో గొట్టపు బావుల త్రవ్వాలి. అవి బాగా జలాధారమైనవి. తక్కువ శ్రమతో త్రవ్వగలిగేవి. 1984—85 సంవత్సరానికి 2000 మంది యువకులకు చేతి పంపుల పై శ్రద్ధ తీసుకోవటానికి వివిధ ప్రణాళికల క్రింద శిక్షణ పొందుతారు. వా కేడెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఇంజనీరు, సరియైన అభ్యర్థులను ముఖ్యంగా స్త్రీస్వచ్ఛంద సేవకులను ఎన్నుకోవలసిందని జిల్లా కలెక్టరు కుమారి సుజాతారావు యూనిసెఫ్, పంచాయితీరాజ ఇంజనీరింగ్ శాఖల సంయుక్త ఆధ్వరంలో యిక్కడ జిలా పరిషత్ మీటింగ్ హాలులో నిర్వహింపబడిన చేతిపంపులపై శ్రద్ధాసక్తులకు యువకుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

జిల్లాలో "ఇండియా మార్కు"చేయబడిన 3886 చేతి పంపులు, 28 మెకానిక్‌లు, వాటిని సరియైన స్థితిలో ఉంచటానికి ఒక పంచార శకటము ఉన్నవని పంచాయితీ రాజ మాపరిటెండింగ్ ఇంజనీరు శ్రీ సి. ఎన్. సురేష్ అన్నారు.

జల కాలుష్య వ్యాధులకు గురికాకుండా శిశు మరణ స్థాయిని అదుపులో పెటడానికి స్వచ్ఛమయిన మంచినీటిని సరఫరాచేయటానికి ఈ గొట్టపు బావుల త్రవ్వక కార్యక్రమంలో యూనిసెఫ్ అభిరుచి కనపరుస్తోంది అని ప్రాజెక్టు అధికారి శ్రీ టి. కనకరాజన్ అన్నారు.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ 6000 మందికి శిక్షణ యిచ్చారు. నెల్లూరు 9 వ జిల్లా "ఇండియా మార్కు" చేతి పంపులు భారత దేశంలో తయారూ చేయబడి మన్నిక, సురక్షణ కలిగి అధునాతనమైనవని ప్రపంచ మంతటికి ఎగుమతి చేయబడుతున్నవి.

తర్వీదు కార్యక్రమంలో ఒక్కొక్క శిక్షకునికి రు. 75 చొప్పున మొత్తం ఖర్చులో సగం యూనిసెఫ్ భరిస్తోంది.

పిల్లల మరణాల స్థాయి పరిశీలిస్తే భారత దేశంలో ఒక సంవత్సరంలో జరిగే మరణాలు ప్రతి 1000 లోనూ 125 జల కాలుష్యం వల్ల అదే చైనాలో 45, జపాన్‌లో 3, ఆసియాలో 7, డెన్మార్క్ స్వీడన్‌లో 12, ఉన్నవి. అందువలన ఆరోగ్య యింజనీరింగ్ శాఖల సంయుక్త నిర్వహణలో గొట్టపు దీవుల త్రవ్వక కార్యక్రమానికి యునిసెఫ్ పూనుకొంది

పంచాయితీరాజ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర శ్రీ రాయుడులు స్వాగతం చెప్పారు.

ఈ ఒక రోజు శిబిరం లో శిక్షణపొందిన అధికారులు బ్లాకు స్థాయిలో శిక్షకులను ఎన్నుకొని శిక్షణ యిస్తారు. ఆలాంటివి మొదటగా ఫిబ్రవరి 18, 19 తేదీలలో పొదలకూరులో నిర్వహించబడింది.

బి.డి.ఒ.లు, ఆరోగ్య పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ఉద్యోగులు ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

"ఇంటర్ పరీక్షల బహిష్కరణకు సిద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 26 : తమ న్యాయమైన కోర్కెల సాధనకై గత 16వ తేది నుండి సాగిస్తున్న సమ్మెను తీవ్రతరం చేయడానికై ఇంటర్మీడియెట్ పరీక్షలనుబహిష్కరించాలని కేంద్ర కార్యాచరణ సంఘం యిచ్చిన పిలుపుకు సిద్ధం కావాలని జిల్లా జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం పిలుపు యిచ్చింది. రాష్ట్ర సచివాలయం ముందు జరుగనున్న పికెటింగ్‌లో పెద్ద యెత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది.

జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమయి,సమస్యలు పరిష్కరింపబడకుండా ఉద్యమాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ చర్యలు ఈ సందర్భంగా సానుభూతి రహితంగా ఉన్నట్లు విమర్శించారు.

ప్రయివేట్ యాజమాన్యాల నిరంకుశ దోరణికి బలి కాకుండా సర్వీసు భద్రత కల్పిస్తూ రాష్ట్రప్రభుత్వం ఎలాటి విధాన నిర్ణయం తీసుకోకపోవడం పట్ల ఆందోళన ప్రకటించారు.

అదనపు కలెక్టర్ నియామకం

పెద్దాపురం, ఫిబ్రవరి 26: పెద్దాపురంలోరోటరీక్లబ్ అధ్యర్యాన ఈనెల21న గవర్నమెంటుహాస్పటల్‌లో జరిగిన కుటుంబ నియంత్రణ శిబిరాన్ని పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు ప్రారంభించారు. రెండవ శిబిరాన్ని శ్రీ తాళ్లూరి శ్రీకృష్ణమూర్తి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రోటరీ ప్రెసిడెంటు డాక్టర్ ఎస్. సురేష్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా శ్రీముప్పన రామారావు పాలొని రోటరీ సేవలను కొనియాడారు.

డాక్టర్ సీతారామయ్య, పురప్రముఖులు శ్రీ మారే సుబ్బారావు వి. ఒ. బి.బ్యాంకు మేనేజర్ శ్రీ ఎ. వి. కుసుమాకరరావు, శ్రీ తాళ్లూరి సూర్యనారాయణ మూర్తి ప్రభృతులు పాల్గొనయ్యారు. రోటరీసంస్థ పాలు, రొట్టె, స్టీలు గ్లాసు ఆపరేషన్ చేయించుకొన్న వారికిచ్చారు.

కౌంట్ ఆఫీసరు డా. డి. సుబ్బారావు. త్రినాథరావు ప్రభృతులు ఆపరేషన్స్ నిర్వహించారు. కె. సుబ్రహ్మణ్యం సేవాకార్యక్రమాలను నిర్వహించారు. చివర సెక్రటరీ శ్రీ లంతిబాల్ వందన సమర్పణ చేసారు. 70 ఆపరేషన్లు జరిగాయి.

సంతాప సభ

పెద్దాపురం, ఫిబ్రవరి 26: పెద్దాపురంలో బుర్రకథ కళాకారులు శ్రీ చందన కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై ప్రముఖ రంగస్థల నటులు శ్రీ మల్లాది సూర్యనారాయణ మృతికి సంతాప సంతాపాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీయుతులు చందన కోటేశ్వరరావు, దేవాదుల బ్రహ్మానందం, అల్లాడ రామారావు, బట్ల బాపిరాజుకనకం సూర్య నారాయణ ప్రభృతులు శ్రీ మల్లాది నటనా సామర్థ్యాన్ని కొనియాడుతూ ప్రసంగించారు.

శ్రీ పీడిక నాగేశ్వరావు వందన సమర్పణ చేశారు. (క)

భీమవరం తాలూకాలో జప్తులు లేక డాక్టు వసూలు

భీమవరం, ఫిబ్రవరి 26 : ఎలాంటి జప్తులు లేకుండా భీమవరం తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది రైతుల నుండి కొద్ది రోజులలో రు. 3 లక్షల భూమి శిస్తు, ఇతర పన్నులు వసూలు చేశారు. ఇది రికార్డు స్థాయి వసూలు. గోగడ ఈ తాలూకా గ్రామాలలో జప్తులు జరిగాయి. తాసిల్దారు మహ్మద్ ముస్తాఫ్‌వలి మార్గదర్శకత్వంలో ఇది జరిగింది ఏమి చెల్లించాలి ఏమి చెల్లించి నక్కర లేదు అనేది రైతులకు వివరించడం ద్వారా వారు దీనిని సాధించారు.

'హోటలు పెట్టు వదర్శి-చాలి'

తాలూకా ఆఫీసు వద్ద హోటళ్ళు తెరిచిన యజమానులను తాసిల్దార్ హెచ్చరించి, ప్రభుత్వం ప్రకటించిన రేట్లు పెట్టికను ప్రదర్శించవలసిందిగా సూచించారు. వారందుకు అంగీకరించారు. ఈ 21న తాసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల పట్టికను ప్రదర్శించని వారికి హెచ్చరిక చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడవని హోటళ్ళు కంటితనక తెలుపవలసిందని ఆయన ప్రకటన కోరారు. (క)

పూర్వ, కరెంటు కోతవల్ల పెంకుల పరిశ్రమలు మూత

పెద్దాపురం, ఫిబ్రవరి 26: తూ. గో. జిల్లాలోని రైస్ మిల్లులు మూతపడ్డం వల్ల పూర్వ లేక, జగ్గంపేటలోని అంగారా పెంకుమిల్లులు మూతపడే మమాద ముప్పుందని పెంకుమిల్ల యజమానుల సంఘాధ్యక్షులు శ్రీ కొత్త మోహనరావు, మాజీ అధ్యక్షులు శ్రీ యం. తాతారావు పెద్దిరెడ్డి బుచ్చిరాజు తెలియ జేశారు.

దెరువులలో మట్టితెచ్చే ట్రాక్టర్ లను మైన్స్‌వారు, పంచాయతీ సమితి వారు ఆపి, పల్లములచెల్లించాలని ఇబ్బంది పెడుతున్నారని చిన్న తరహా పరిశ్రమలకు ప్రాత్సాహాన్నియవలసిన ప్రభుత్వం ఈ రకమైన ఇబ్బందులు లేకుండాపెంకుల పరిశ్రమను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

ఇటీవల కరెంటు కోతవల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని, కూలీలు వచ్చి పనిచేయడానికి సిద్ధంగా వుండడం కరెంటు లేక పోవడం. కూలీలను కూర్చోబెట్టి వారికి కూలి ఈయవలసి వస్తుందని, అయితే లోజాకి ఎన్నిగంటలు ఏ మెషీనుకి కరెంటు పోయి ,ఏ మెషీనుకి వస్తుందో తెలియ జేస్తే, ఆ మెషీనులోనే కార్మికుల ద్వారా పని చేయించుకొనే అవకాశముంటుందని, కాబట్టి ఆ మెషీనులు తెలియ జేసే ఏర్పాటు చేయాలని కూడా వారు ప్రభుత్వాన్ని కోరారు. (క)

లైన్స్‌క్లబ్ సమావేశం

పెద్దాపురం, ఫిబ్రవరి 26: పెద్దాపురం లైన్స్‌క్లబ్ సమావేశం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోలిబల్లీ అధ్యక్షతన జరిగింది.

డిస్ట్రిక్టు లైన్స్ గవర్నర్ శ్రీ వడిపల్లి తిరుపతిరాజుని, ఆహ్వానించడానికి తీర్మానించారు. సేవా కార్యక్రమాలుకొన్ని మార్చి నెలలో జరపాలని కూడా తీర్మానించారు.

చివరలో క్లబ్ కార్యదర్శి శ్రీ ముప్పన రాజు వందన సమర్పణ చేశారు. (క)

గోనేడపాలెంలో శివరాత్రి ఉత్సవాలు

పెద్దాపురం, ఫిబ్రవరి 26: పెద్దాపురం తాలూకా గోనేడపాలెం శివాలయంలో ఈ నెల 27 మొదలు మార్చి 3వరకూ శివరాత్రి ఉత్సవాలు పెద్ద యెత్తున జరుపుటకు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం చైర్మన్ శ్రీ భమిడిపాటి సుబ్బన్న శాస్త్రి తెలిపారు.

నాటకాలు, వినోద కార్యక్రమాలు జరుపుతున్నట్లు శ్రీ శాస్త్రి తెలిపారు. (క)

బియ్యం లారీ బోల్తా: ముగ్గురికి గాయాలు

వెంకటగిరి, ఫిబ్రవరి 26: ఈ నెల 21న వెంకటగిరి నుండి జయంపు పిర్కా గ్రామాదులలోని చౌకడిపోలకు 10 టన్నుల బియ్యం బస్తాలను తీసికొని పోతున్న లారీ ఇక్కడికి 9 కి. మీ. దూరంలో పావమ్మ అగ్రహారం సమీపంలో బోల్తా పడిన కారణంగా లారీలో వున్న ముగురు వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా వున్నందున వారిని నెల్లూరు ప్రభుత్వ వైద్య శాలకు తీసుకు వెళ్ళారు.

వగ్రమానం అందగానే వెంకటగిరి సబ్ ఇన్స్పెక్టరు శ్రీ షరీఫ్ ప్రదేశాన్ని సందర్శించి దర్యాప్తు చేపట్టారు. లారీడ్రైవరు శ్రీ వేముల శంకరయ్యను పోలీసు వారు అరెస్టు చేసి జామీనుపై విడుదల చేశారు. 75 బస్తాల దారిపక్కన నీటి గుంటలో పడి తడిసిపోయాయి. గాయపడిన వారిని తహశీలుదారు శ్రీ వి. వి. మోహన్ పరామర్శించారు.

పామురకోళ్ల సమితి సర్వసభ్య సమావేశం

కాకినాడ, ఫిబ్రవరి 26: వరద బాధిత వ్యవసాయదారులకి సబ్సిడీగా పామర్రుకోడి పంచాయితీ సమితి 83 పిల్ల రాయితీలు మంజూరు చేయబడిందని సమితి అధ్యక్షుల సర్వసభ్య సమావేశంలో అన్నారు. మాజీ శాసన సభ్యులు శ్రీ కొండా కుమార్, శ్రీ కృష్ణమూర్తి, సమితి ఆర్ మెంబర్ రామేశ్వరానికి చెందిన శ్రీ లోలాలంతలు సమావేశం పశంసించింది.

కనీసం సమితి సమావేశాలకు పోవడం సభ్యత్వాన్ని కోల్పోయిన శ్రీ సి. హెచ్ రామచంద్రరావు స్థానం శ్రీ గెద్దనల్లి సూర్యకాంతను కో ఆప్ట్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రెండవ పంటకు యిప్పటికే కీటకనాశిని పిర్యాదు అందుకు పెంకుల పరిశ్రమ నీడ వరచాలని సభ్యుల కోరారు. మామిడాడ సర్పంచ్ శ్రీ గంగిరెడి రైతులకిచ్చే సబ్సిడీ పెంచాలని కోరారు.

వేసవి కాలం రాబోతున్నందు కనుక మంచినీటికి గొట్టపు బావులను బావులను పంచాయితీ నిధులనుండి బాగు చేయించాలని వాటర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ అప్పారావు సర్పంచులను కోరారు.

వైరా, కల్లూరులలో మెడ్యూల్డు కులాలకు ఆవాస విద్యాలయాలు

ఖమ్మం, ఫిబ్రవరి 26 : ఆవాస విద్యాలయాలు ఆరంభించే ప్రభుత్వ విధానంలోని ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా షెడ్యూల్డు కులాలలో గుణాత్మకమైన విద్యను వ్యాప్తి చేయడమేనని ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ డి. కె. రస్తోగి ఈ 21న వైరా, కల్లూరులలో షెడ్యూల్డు తరగతి బాల, బాలికలకు రెండు ఆవాస విద్యాలయాలను ప్రారంభిస్తూ అన్నారు. ఖమ్మం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నీనిని మంజూరు చేసింది. ఈ రెండు ప్రదేశాలలో అనేక ఎన్. ఎస్. కెనాల్ భవనాలు ఖాళీగా ఉన్నందువల్ల ఇక్కడ ఈ విద్యాలయాలు ఏర్పాటు చేయ పబడ్డాయని శ్రీ రస్తోగి చెప్పారు. విద్యార్థులకు ఆయన పుస్తకాలు, పాత్రలు అందజేశారు.

అనంతరం శ్రీ రస్తోగ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. మాఘ బ. ఏకాదశి: సోమవారం

1984వ సం ఫిబ్రవరి 27 సోమవారం బ. ఏకాదశి. వ 2.30, పూ.షా.: వ 3.11, వర్జ్యం: రా. 12.04 మొదలు 1.50 వరకు.

1984వ సం. ఫిబ్రవరి 28 మంగళవారం బ. ద్వాదశి: సా. 4.39, ఉ. షా.: సా. 5.49, వర్జ్యం: రా 10.17 మొదలు 12.05 రకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మవతనుం డెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుర్మతి నామ సం. మాఘ బ. ఏకాదశి : సోమవారం

ఆయుర్వేద సుభాషితాలు

(గత సంచిక తరువాయి)

శీతాంబుధారా గర్భాణి
గృహాణ్యుద్యానాని దీర్ఘికాః
సౌమ్యా భావాః పయస్సర్పి
ర్విరేకశ్చ విశేషతః
(అష్టాంగ హృదయము)

చల్లని నీళ్ళను జారవిడచుచుండు ధారా గృహంలో నివాసం, ఉద్యాన వన నివాసం, వడబావిలో మంగుట, మనస్సుకు ఉల్లాసమును కలిగించు విషయాలు వినడం, చదవడం, పాలు త్రాగడం, నెయ్యిని సేవించడం, ప్రధానంగా విరేచనానికి తీసుకొని విరేచన చికిత్సను పొందడం ఇవి పిత్తానికి చికిత్సలు. (వీని వలన పిత్తాధిక్యము తగ్గి పిత్తరోగాలు తగ్గుతాయని భావము)

శ్లేష్మణో విధివా యుక్తం
తీక్ష్ణం వమనరేచనమ్
అన్నం రూక్షాల్పతీక్ష్ణోష్ణం
కటుతిక్త కషాయకమ్
(అష్టాంగ హృదయము)

కఫానికి చికిత్సలు— దాగా వాంతి యగుటకు, విరేచన మగుటకు గాను శాస్త్రీయమైన పద్ధతిలో తీక్ష్ణమైనవమన — విరేచనౌషధములను సేవించుట, నెయ్యి వంటి జిడ్డు పదార్థమే కలియు నట్టి వేడి చేయునట్టి కారం, చేదు వగరురసాలు గలిగినట్టి ఆహారమును హుషారులు కంటే కొద్దిగ భుజించుట.

దీర్ఘకాల స్థితం మద్యం
రతి ప్రీతిః ప్రజా గరః
అనేక రూపో వ్యాయామ
శ్చింతా రూక్షం విమర్దనమ్
(అష్టాంగ హృదయము)

చాలా పాతబడిన మద్యమును సేవించుట, స్త్రీ సాంగత్యము, రాత్రి నిద్ర మేల్కొనుట, విధ విధములైన దేహ పరిశ్రమలు, మనస్సుకు చింత, మూసి మొదలగు వానిని దేనిని బాయక శరీరమును మర్దన చేయించు కొనుట ఇవి కఫానికి చికిత్సలు.

(సశేషం)

—ఆయుర్వేద రత్న
రాజరాజేశ్వర శర్మ విజయవా

డాక్టర్ కబుర్లు

కనురెప్పలు 1

కనుగ్రుడ్డుని కాపాడడానికి కనురెప్పలు చాలా అవసరం. కళ్ళ అందానికి కూడా కనురెప్పలు ఎంతో దోహదం చేస్తాయి.

కనురెప్పలు ఎన్నో రకాల రోగాలకి గురి అవుతాయి. వీటిలో కొన్ని పుట్టుకతోనే వచ్చేవి. మరికొన్ని పుట్టిన తర్వాత ఎన్నో కారణాలవల్ల ఏర్పడేవిగా ఉంటాయి.

పుట్టుతతోవచ్చే కనురెప్పల రోగాలు

అరుదుగా కొందరకు కనురెప్పలు లేకుండానే పుట్టడం జరుగుతుంది మరి కొందరికి రెండు రెప్పలూ వివిధ కోణాలలో కొంత మేరకు అంటుకొని ఉండే అవకాశం ఉంటుంది. మామూలుగా కనురెప్పల నుంచి వెంట్రుకలు బయట అంచునుంచి రావటం జరుగుతుంది కొందరికి లోపలి అంచు నుంచి వెంట్రుకలు వచ్చి అవి నల్లగ్రుడ్డు భాగాన్ని ఒరుసుకుంటూ ఉండడంవల్ల వాలాయిబ్బంది కలుగుతూ ఉంటుంది.

చైనా దేశస్తులకి మధ్యే మనలో కొందరికి ముక్కు వైపున ఉన్న కనుగ్రుడ్డు భాగం మీద అర్ధ చంద్రాకారంలో చర్మం కప్పబడి ఉంటుంది దీనిని సహజ వైద్యులు ఎపికేన్తస్ అని అంటారు అయి యిది చంటి పిల్లలలో సహజంగా ఉంటుంది. వయస్సు రాను రాను తగ్గిపోతుంది. 10 సం రాలకు పైగా అలాగే ఉంటే 12 సం ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరి చేయవచ్చును.

కనురెప్పల అంచులలో మార్పులు

కొందరికి కనురెప్పలు బయటికి విరుచుకున్నట్లుగా ఉంటాయి. దీనిని ఎక్ట్రోపియాన్ అని అంటారు. మరికొందరికి ఈ రెప్పలు లోనికి ముడుచుకుని ఉంటాయి. అంటే కనుగ్రుడ్డు మీదికి ఉండచుట్టుకొన్నట్లుగా ఉంటాయన్న మాట. దీనిని ఎంట్రోపియాన్ అని అంటారు. కనురెప్పల లోపలి కన్జెన్క్టైవా అనే పొరలో రోగం ఉన్నప్పుడు రెప్పలు లోనికి తిరగటం, రెప్పమీది చర్మం బాధింపబడినా కంటి మట్టూ ఉన్న కండరాలు ఎక్కువ పటుత్వం కలిగి వున్నా బయటికి విరుచుకున్నట్లుగా అవుతాయి.

ఎక్ట్రోపియాన్

మామూలుగా క్రింది రెప్ప ఇలా బయటికి విరుచుకున్నట్లవుతుంది ఇలా అవటం వల్ల కన్నీరు మామూలు మార్గములో వదులనించడానికి అవరోధం ఏర్పడి, బుగ్గల మీది నుంచి జారి పోవటం జరుగుతుంది. కనుగ్రుడ్డు మీద దుమ్ము, ధూళి చేరి ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ లోగమును నేత్ర వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా సరిచేస్తారు.

ఎన్ట్రోపియాన్

ట్రకోమా వైరస్‌ల వల్ల కనురెప్పల లోపలి భాగం రోగగ్రస్తమయినప్పుడు దాని ఫలితంగా కనురెప్పలు లోనికి అంటే కనుగ్రుడ్డు లోనివైపుకి ముడుచుకొనిపోవటం జరుగుతుంది. ఇలా అవటం వల్ల కనురెప్పల మీది వెంట్రుకలు లోనికి పెరిగి నల్లగ్రుడ్డు మీద పుండు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇలా కొన్ని వెంట్రుకలు మాత్రమే ఉన్నప్పుడు వాటిని పీకివేయటం ద్వారా పుండు ఏర్పడకుండా చూసుకోవచ్చును అయితే ఇలా కొన్ని వారాలకొకసారి చేస్తూ రావలసి ఉంటుంది. ఎలెక్ట్రోలైసిస్ మరి వాడి ఇలా అడపాదడపా వెంట్రుకలను తీసివేసే అవసరం రాకుండా చూసుకోవచ్చును. మరికొన్ని విధాలుగా రాగల ఎన్ట్రోపియాన్‌కి శస్త్ర చికిత్స చేసి నేత్ర వైద్యులు వ్యవస్థత పేకూర స్తారు.

—డా. కె. వెంకటేశ్వరరావు

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

67 వ సర్గ

స దేవలోకస్య తమో నిహత్య
సూర్యో యథా రాహుముఖా
ద్విముక్తః
తథా వ్యభాసే ద్భువి వానరౌ ఘే
ని హత్య రామో యుధి
శుంభశత్రుమ్ 173

కటిక చీకటిని టుమాయం చేసి నడిమింట సూర్యుడు రాహు ముఖము నుంచి బయటపడి ప్రకాశించినట్లు శుంభశత్రుణ్ణి హతమార్చి వానర సైన్యం నడుమ రాముడు భూరిలేజో విరాజమానుడై సర్వ సంస్తవ్యమానుడైనాడు.

ప్రహర్ష మీ యుర్భహ వస్తు
వానరాః
ప్రవృద్ధ పద్మ ప్రతిమై రివానన్తైః
అపూజయన్ రామవ మిషభాగినం
హతేరిపే భీమబలే దురాసదే 174

లోక వీరుడై దుర్ని రీక్ష్యకాడుడై భీమభుజసారుడైన కుంభకర్ణుడు తెగిపడగానే వానరులు సర్వయుడై తమకు ప్రాణభిక్ష పెట్టాడని పరమానందంలో రాముణ్ణి నుతించారు స్తుతించారు. ఆ సమయంలో వారి ముఖాలు వికసించిన పద్మాలయాలంటే ఆశ్చర్యంకాదు.

స కుంభకర్ణం సురసంఘ మర్దనం
మహాత్ము యుద్ధేషు పరాజితశ్రమం
ననంద హత్వా భిరతాగ్రతో రణే
మహాసురం వత్ర మివామ రాధిపః
175

దేవగణానికి నిత్యమృత్యువు కుంభకర్ణుడు, ఎలాటి యుద్ధంలోనూ అపజయం ఎరగనివాడు. అలాటి భీమ బలుణ్ణి కుంభకర్ణుణ్ణి రాముడు వృత్రుణ్ణి ఇంద్రుడు హతమార్చినట్టు విచిత్రంగా పొరిగొని ప్రముదితుడయాడు.

ఇది 67 సర్గ

[సశేషం]

లేఖలు

అరోపణ

అయ్యా, కొద్దినెలల క్రితం ముఖ్యమంత్రిపై పి.ఎస్.ఐ) అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి 80 లక్షలు కుంభకోణము చేసాడని అరోపించాడు అప్పుడు ఆయన దీనిని ఋజువుచేస్తే నా పదవికి రాజీనామా చేస్తానని వాగ్దానం చేసాడు. దీనికి మరల రాజశేఖరరెడ్డి న్యాయ విచారణ జరిపించాలని, దీనికి నేను ఋజువు చేయలేకపోతే నా పదవికి రాజీనామా చేస్తాన ఒకరిపై ఒకరు సవాల్ చేశారు. కాని ముఖ్యమంత్రి న్యాయ విచారణ చేయించలేదు కావున ఇప్పుడు క్రొత్తగా లోకాయుక్తాచట్టము ద్వారా న్యాయవిచారణ జరిపించాలి. వాస్తవాలను వెంటనే ప్రజలకు తెలియ పర్చవలసిన బాధ్యత ముఖ్యమంత్రిపై వున్నది.

కొట్టి విజయబాబు పరుచూరి వారి పాలెం కోడూరుపోస్టు (కృష్ణా)

రోడ్ దుస్థితి

అయ్యా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకా దిగువ గ్రామాలు అయిన గొల్లవాని తిప్ప, దిప్పుమర్రు, యనమదుర్రు భీమవరం వరకు 1975సం॥లో కంకరరోడ్డు వేసినారు ఆనాటినుండి ఈనాటివరకు ఈ రోడ్డును వెనుకకు నెట్టి వేసినారు. 78సం॥నుండి, 82సం॥వరకు ప్రవేటు వాహనములు తిరిగేవి. ఈనాడు గొల్లవానితిప్పనుండి భీమవరం వరకు ఈ కంకరరోడ్డు గోరులు పడిపోయి వాహనములకు అంతరాయం కలిగినవి

శ్రీ దాగంటిశంకరశాస్త్రి, యనమదుర్రు.

జూడం

అయ్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ లాటరీ పథకం "భాగ్యలక్ష్మి"పై రొలగించుటకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆర్థిక శాఖామాత్యులు శ్రీనాదెండ్ల భాస్కరరావుగారు ప్రకటించడం చాలా సంతోషం. అలాగే గుర్రపు పందేలు కోడి పందేలు మొదలగు వాటి సమూలంగా నిర్మూలించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ప్రార్థన.

డి వి ఎస్ ఆర్ శాస్త్రి, పేటేరు (గుంటూరు)-522201.

ప్రపంచంలో మరమనుషుల సంఖ్య పెరుగుతోందా?

డెయిలీ సీరియల్.

డా॥స్నేహానంద్

మానవసృష్టిని దేవుడు స్వర్గంలో నిర్ణయిస్తారంటారు.

అందుకనే మనుషులను సరిగ్గా దేవుడు మాదిరే సృష్టించినాడని కూడా అంటారు. ఆర్టిస్టు ఎంత దాక్షిణ్యం ప్రదర్శించినా, ఎంత పూహాబలాన్ని వినియోగించినా, ఎంత సౌకర్యంగా, ఎంత అందంగా సృష్టించదలచినా కనుపించే మనిషిదుష్టే అతడుగీతలు గీయాలి.

శాస్త్రం—చెక్కాలజీకూడా దాదాపు అట్లాగే కొనసాగుతూంది మనిషి పోలిన యాంత్రిక మనిషిని మరమనిషిని ఫ్యాక్టరీలో తయారుచెయ్యడం జరిగిపోయింది. మరమనిషికి అసలు మనిషికి తేడా లేకపోలేదు మనిషికి రకరకాల జబ్బులు చేస్తాయి ఆలస్యపు వస్తుంది నిద్రపోతాడు కాని మరమనిషికి ఈ బాధలు లేకపోగా, మనిషి చేసే ఎనలెన్నోపనులు అతికంగా చెయ్యడమేగాక, అతడిని ఏ పనికైనా వినియోగిస్తున్నారు

కాని మనిషికి మనసువుంది. ఆలోచిస్తాడు, దాని ప్రకారం అతడు నడుచుకొంటాడు మరమనిషికి యీ అంశం లేదు యీ అంశంకూడా సాధ్యమేనని, అతి త్వరలో మరమనిషి మనిషిని మించి ఆలోచించే శక్తి కలిగివుండేట్లు చెయ్యడం సాధ్యమేనని శాస్త్రజ్ఞులు అంటున్నారు మానవ సంయోగం సంభోగం లేకుండానే మనుషుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేసే పద్ధతిని తెలుసుకొన్నారని సంభోగ సంతృప్తికి మాత్రమే వివాహాలు చేసుకొని, సంతానానికి ఫ్యాక్టరీలకు అర్డరిస్తే మనం కావాలనుకొన్న డిజైన్ బిడ్డలు సరిచేరా చేసే శాస్త్రం తెలుసుకొన్నారనేది యీ వ్యవహారం తెలిసిన వారికంతా తెలిసిన విషయమే.

అందువలన గత మూడు దశాబ్దాలుగా అమలులో వున్న మరమనుషులను మనుషుల మాదిరి చైతన్యవంతులుగా మార్చడం కష్టంకాదని యీ శాస్త్రజ్ఞుల అభిప్రాయం. మరమనిషిని కాస్త్రీయ భాషలో రాబట్ అంటారు.

ఇసిలేని పెద్ద ఫ్యాక్టరీలు ఇప్పుడు లేవంటున్నారు. "ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్" (ఓ. ఇ. సి. డి) అనే సంస్థ లెక్కల ప్రకారం ఇప్పటికే 60 000 రాబోట్లు 2000 కోట్ల రూపాయల ఖరీదయినవి ఫ్యాక్టరీలలో వున్నాయని చెప్పబడింది ఇవి ఇప్పుడు 24 దేశాలలో వున్నాయట. మరో 10 సంవత్సరాలలో 85 దేశాలలో రాబట్ జనాభా వుంటుందని, అంచి తయారుచేసే ఫ్యాక్టరీలు వెల్లడించాయి.

యీ మరమనుషుల చేత రంగులు వేయించడం, అనేక బరువు పదార్థాల వంచడం, నలగగొట్టడం. సామానులు దించడం—ఎత్తడంలాంటిపనులు చేయించే వాడు ప్రారంభంలో ఇప్పుడు మోటారుకార్లు బస్సులు, లారీల ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలలో అధికంగా మరింత శక్తివంతమైన రాబోట్లను పనిలో పెట్టారు యీ పరిశ్రమల్లో చేలాదికార్మికులను పనిలోపెట్టి పని ఆలస్యం, అవకతవకగా జరిపే దానికన్నా, మరమనుషుల ద్వారా యీఉత్పత్తి అతిత్వరగా, పరిశుభ్రంగా జరిగిపోతుందని చెప్పుకున్నారు అమెరికాలో పెదస్ఫ్యాక్టరీలన్నీ ఇప్పుడు మరమనుషులను ప్రవేశపెట్టాయి.

యూరోపును పునాదిగా పెట్టుకుని పనిచేసే బహుళజాతి కంపెనీలన్నీ రాబోట్లను ప్రవేశపెట్టాయి. 1990 నాటికి రాబోట్ ఉత్పత్తి పెద్దమట్టున సాగుతుందని. ఇక పరిశ్రమలలో పనివారు—మనుషుల పీడ వదుల్చుకొని రాబట్లను ప్రవేశపెట్టనున్నారని జపాను పారిశ్రామిక సంస్థలు ప్రకటించాయి. ఇప్పటికే జపాన్‌లో 32 శాతం పరిశ్రమలలో రాబోట్లు పనిచేస్తున్నాయి. ఇండ్లు శుభ్రంచేసే పనిమండి రైల్వే ఇంజన్ల నిర్మాణం వరకూ రాబట్ల చేత చేయించడం సర్వసాధారణమయింది ఇండియాలో కంప్యూటర్ల ప్రవేశం అతి చురుకుగా సాగుతోంది. కంప్యూటర్ల అతిరూపమేరాబట్లు కాన్నన ఇండియాలో రాబట్ల ప్రవేశం జరగను ఎంతోకాలం ఎట్టకపోవచ్చును దీని పరిణామంగా సాంఘిక పరిణామం. దాని ఫలితాలు విపరీత రూపం దరిస్తాయని సాంఘిక శాస్త్రజ్ఞులు అప్పుడే ఆందనడ సాగిస్తున్నారు ఏమయినా మరమనుషుల లోకంలో మనిషి ఏమవుతాడనేది వింత ప్రశ్నగా మనుషులు అపహాస్యం చేస్తే ఆశ్చర్యం లేదు.

— జి. సి. కొండయ్య.

గుండెజబ్బుల చికిత్సకు కొండపాములు అనువైనవా?

అధిక రక్తపోటు, రక్తనాళాల గోడలు మందబారడం, గుండె కండరాల పటుత్వం తగ్గిపోవడం వంటి గుండె జబ్బులతో బాధపడే వారికి ఎత్తయిన కొండ ప్రాంతాల వాతావరణం మరింత అనువైందిగా ఉంటుందని, సోవియెట్ కీర్తి శస్త్రవేత్తలు భావిస్తున్నారు వారి పరిస్థితి మెరుగుదలకు తోడ్పడే అంశాలు ఏమిటి ?

ఎత్తయిన కొండ ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ప్పాద్రోగం కలిగించడం వల్ల రక్తం ప్రమాదకరంగ గడ్డ కట్టుతున్న సమయంలో ఒక ప్రత్యేక తరహా కణ సముదాయం రక్తం గడ్డకట్టకుండా చేయగల హెపారిన్ ద్రవాన్ని స్రవించవారంభించింది నాళాలలో రక్తం గడ్డ కట్టడం కూడా తగ్గింది. వైద్య శాస్త్రవేత్తలకు ఈ లక్షణాలు అచ్చెరువుగొలిపాయి. దాంతో ఇందుకుగల కారణాలను కనుగొనేందుకై పరుసగా అనేక ప్రయోగాలు మొదలైనాయి. కాని ఈ చిక్కుముడి విడలేదు లాటిన్ అమెరికా శస్త్రవేత్తలు ప్రోస్టాసైక్లిన్ మకనుగొనడంతో ఈ చిక్కుముడి విడవడసాగింది. ప్రోస్టాసైక్లిన్‌ను గుండె కండరాలు, రక్తనాళాలు ఉత్పత్తి చేస్తాయి. రక్తపోటును తట్టుకొనేందుకు, రక్తం గడ్డ కట్టకుండా నివారించేందుకు యిది తోడ్పడుతుంది.

మేమి ప్రయోగాలను సముద్ర మట్టానికి 2,200 మీటర్ల ఎత్తున చుంకుర్చాక్ లోయలోను. ఇసిక్‌కుల్ సరస్సు తీరాన నిర్వహించాం. మొదట ఈ ప్రయోగాలలో ఉపయోగించిన జంతువులపై ఎత్తయిన ప్రదేశాలలో కలిగే ఒత్తిడి అతి నీలోహితవికిరణం తీవ్రమయిన ఉష్ణోగ్రత విజేదాల వంటి పర్యావరణ వాతావరణ పరిస్థితులు తీవ్రమైన ప్రభావాన్ని కల్గించాయి. యిట్టి అసాధారణ పరిస్థితులను తట్టుకొనేందుకై ఈ జంతువుల గ్రంథులు అడ్రినలిన్ ద్రవాన్ని అధికంగా స్రవించవలసి వచ్చింది. అదే సమయంలో అవి విడుదల చేసే ప్రోస్టాసైక్లిన్ ఉత్పత్తి సాధారణ స్థాయికి చేరుకుంది. ఇంజక్షన్ ద్వారా అడ్రినలిన్ ఎక్కించినా ప్రోస్టాసైక్లిన్ ఉత్పత్తి తగ్గలేదు. ఈ కొత్త వాతావరణానికి అలవాటు పడ్డ జంతు లో గుండె జబ్బును ప్రేరేపించేందుకు మేము ప్రయత్నించినా దాని ఫలితంగా ఒక్క జంతువైనా, మరణించలేదని కీర్జిజా విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన ప్రొఫెసర్ యేవ్ చెప్పారు క్రమానుగతంగా పైపైకి ఎక్కుతూ పర్వతీయవాతావరణానికి నమ్మదిగా అలవాటుపడినట్లయితే ఆయా వ్యక్తుల శరీరాంగాలు తమ రక్షణకవసరమయిన ప్రోస్టాసైక్లిన్ అవుషధాన్ని తమంతతామే సృజించుకోగలవని ఈ ప్రయోగాలు రుజువు చేశాయి.

ఇసిక్‌కుల్ సరస్సుకు సమీపమందలి పర్వతాలపై మధ్యంతర ఎత్తు ప్రదేశాల్లో పట్టణ ప్రాంత జంతువులు 8 మాసాలకు పైగా గడుపుతాయి. తత్ఫలితంగా అవి పర్వతీయ వాతావరణానికి పూర్తిగా అలవడతాయి. వాటి రక్త నాళాలలో ప్రోటాసైక్లిన్ పదార్థం తగినంత మోతాదులో పెంపొందుతుంది. అడ్రినలిన్ షాక్‌ను తట్టుకోగల సామర్థ్యం వాటికి సమకూరుతుంది.

శరీరంలో సమాంగా ఉత్పత్తి అయ్యే ప్రోటాసైక్లిన్ అధిక రక్తపోటు, గుండె కండరాల అలసట వంటి ప్రమాదకరమయిన జబ్బులను నివారించడంలో మనం బయటి నుంచి యిచ్చే మందులకంటే చక్కగా పని చేస్తుంది.

అయితే గుండె జబ్బు కలవారిని కొండపైకి పంపేటప్పుడు వారు మొదట్లో ఆ ఒత్తిడిని తట్టుకుందుకు తగిన స్థితిలో ఉన్నదీ, లేనిదీ పరిశీలించి, అవసరమయిన జాగ్రత్తలన్నీ గైకొన్నాకనే వాలాంటివారు క్రమానుగతంగా ఆ వాతావరణానికి అలవడేలా చూడాలి. ఒకేసారి ఆత్రంగా వారిని పైకి ఎక్కిస్తే మొదటికే మోసం వస్తుంది ముందు తక్కువ ఎత్తులో ఒక వారం పాటు ఉంచి, తరువాత మధ్యంతర ఎత్తులోకి, అటుపైన సముద్ర మట్టంపై దాదాపు 3000 మీటర్ల ఎత్తులోకి పంపి రెండు వారాలపాటయినా వారు కొత్త పరిస్థితులకు సర్దుబాటయ్యే వరకు అన్ని జాగ్రత్తలు గైకొనాలి. ×

బందరులో హాట్ సెట్టింగ్ ప్లాంటు మూతపడుతుందా?

మచిలీపట్నం, ఫిబ్రవరి 26 : యిక్కడి హాట్ సెట్టింగ్ ప్లాంటు మే మాసంలో మూత పెట్టారు నాటి నుండి ప్లాంటు కార్మికులు ఆందోళన జరుపు తూనేవున్నారు 17 మంది పనివారిని వేనేజ మెంటు తొలగించింది.

ప్లాంటు నడిపేందుకు కావలసిన మంచి నీటి సరఫరా, తదితర యంత్రాల కొనుగోలుకు కేంద్రం రు. 23 లక్షలు రాష్ట్ర ప్రభుత్వానికి అంద జేసి మూడు మాసాలు అయినా విడుదల కాక పోవడంతో 37 రోజులుగా సిబ్బంది రిలే నిరాహార దీక్షలు సాగిస్తూ, సభలుకూడా నిర్వహిస్తున్నారు. ప్లాంటు నడుపుదామని ముఖ్యమంత్రి జిల్లా పరిషత్ చైర్మన్ హామీలు యిచ్చారు. మాసాలు గడుస్తున్నా ఏమీ జరుగ లేదు. పై పెచ్చు ప్లాంటు పెలిపోను తీసివేశారు విద్యుత్ సరఫరా కూడా తొలగించటంతో యిప్పుడు ఇది నడుపుతారా? అనేది అందరికీ అనుమానం కల్గిస్తున్నది

దీనితో స్థానికులు ట్రేడ్ యూనియన్లు పెద్ద ఎత్తున పోరాట ఉద్యమం నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. (వి).

—:o:—

ఆడపిల్లలను వేధించేవారికై వేట

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 26 : జిల్లాలో ఆడ పిల్లలను వెంటపడి రహదారులలో, బస్‌లలో వేధించే అల్లరి మూకల ఆటలను అరి కట్టడానికై తీవ్ర గాలింపు చర్యలను చేపట్టినట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నిన్న తెలిపారు ప్రతి డివిజన్‌లో ఒక ప్రత్యేక దళాలను నెలకొల్పుతున్నట్లు చెప్పారు.

ఈనెల మొదటి వారంలో చేబ్రోలు కళాశాల విద్యార్థిని అల్లరి మూకలు వేధించే చర్యలను భరించక, అవమానంతో ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఆ ప్రాంతంలో భయానక వాతావరణం సృష్టించింది. దానితో పోలీసులు జిల్లా తటా అటువంటి మూక ఆట కట్టించడానికై కృషిచేస్తున్నారు.

చేబ్రోలులో జరిగిన సంఘటనలలో నేరస్తులను పట్టుకోవడానికై రూరల్ ఎ ఎస్ పి. శ్రీ జె. వెంకటరాయుడు నాయకత్వంలో ఒక ప్రత్యేక దళం తీవ్రగాలింపు చర్యలను చేపట్టింది ఈ సందర్భంగా ఒక పోలీసు ఎస్ ఐను గూడా సస్పెండ్ చేశారు నేరస్తు లెవ్వరూ తమ గ్రామాలలోలేరని, ఎరారీలో ఉన్నారని ఎస్ పి. చెప్పారు.

గుంటూరు పట్టణంలో ఆడపిల్లలను వేధించే వారిని అరి కట్టడంలో ఎ ఎస్ పి డా. టి టి నాయక్ విశేష కృషి చేస్తున్నట్లు ఎస్. పి. చెప్పారు. చాలా వరకూ అరికట్టామని అన్నారు.

జిల్లాలో ఎక్కడైనా సరే ఆడ పిల్లలను వేధిస్తుంటే వెంటనే పోలీసు స్టేషన్‌కు గానీ, సి. ఐ, డి ఎస్ పి, ఎ ఎస్ పి. లకు గానీ, లేదా తరకు తానే నేరుగా ఉత్తరం లేదా ఫోనుద్వారా ఫిర్యాదు చేసి పోలీసులతో సహకరించమని ఏ. ఎస్ పి. ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మంగళగిరిలో పెట్రోలు బంక్‌పై దాడి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 26 : మంగళగిరిలో పోలీసులు ఒక పెట్రోలు బంకుపై దాడి జరిపి అనక తనకలు జరుగుతున్నట్లు కను గొన్నారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ స్వర్ణజిత్ సేన్ తెలిపారు రూరల్ ఎ. ఎస్ పి. శ్రీ బి. వెంకటరాయుడు నాయకత్వంలో పోలీసులు మంగళగిరిలోని ఒక పెట్రోలు బంకుపై దాడి చేసినట్లు చెప్పారు.

ఆ బంకులో ధరల పట్టీ, నిల్వ పట్టీ ప్రదర్శింప లేదని, ట్యాంక్‌లో నిల్వఉన్న పెట్రోలు, డీజిల్ స్టాక్ బుక్‌లో చూపినదానికన్నా ఎక్కువ ఉండటంతో కల్తీ జరిపినట్లు భావిస్తున్నామని అన్నారు. స్టాక్ బుక్‌లో 139 లీటర్ల పెట్రోలు,515 లీటర్ల డీసెల్ ఎక్కువ ఉన్నట్లు తెలిపారు.

సమూనా, డీజిల్, పెట్రోలును స్వాధీనం చేసుకొని రసాయనిక పరీక్షకై పంపుతున్నట్లు ఎస్. పి. వెల్లడించారు. మంగళగిరి పోలీసు స్టేషన్‌లో ఆ బంకు యజమానిపై ఒక కేసు నమోదు చేసినట్లు గూడా చెప్పారు.

జిల్లాలో ఎక్కడైనా ఇదేవిధంగా కల్తీ జరుగుతున్నట్లు తెలుస్తున్నదని, జిల్లాలోని అన్ని బంకులనూ సోదా చేయమని ఎ. ఎస్. పి., డి. ఎస్ పి లకు ఉత్తర్వులిచ్చామని శ్రీ స్వర్ణజిత్ సేన్ పేర్కొన్నారు.

దినఫలం

27-2-1984 సోమవారం

శక సం 1905 ఫాల్గుణం - 8

* మేషం : ఉద్యోగ నిమిత్తంత్రిం చేసిన శ్రమ ఫలించనున్నదనిగ్రహింపగలరు. ఉత్తమ ఫలదాయక దినం డబ్బు చేతికి అంది అవసరాలు తీరుతాయి.

* వృషభం గ్రహించండి. వృత్తి రీత్యా మీకు మేలు పొందనున్నారు. రాశి యందు స్థితుడైన రాహు గ్రహం వలన చాలమందికి అనారోగ్య సూచనలు న్నవి.

* మిథునం : గ్రామమందో లేక పింగే ప్రదేశమందో ఇటు యిటు తిరిగే సమయంలో ప్రమాదం సంభవించవచ్చు జాగ్రత్త. 'బ్యాంకు' ఉద్యోగులకు ఉపయుక్తమైన దినం.

*, కర్కాటకం : పని పాటలు చేసికొనే వారి వలన గాని వ్యాపారమందు పాల్గొనే వారి వలనగాని స్త్రీలవలనగాని అనానుకూలత తటస్థింపగలదు.

* సింహం : సమీప గ్రామాలకు పోగలగటం కొందరవిషయంలోచెప్పవచ్చు దాయాది వర్గంలో కీడులాట కొందరి విషయంలో సంభవం. మిత్ర వర్గం సహాయమున్నది.

* కన్య : అవసరాలకు కావలసినంత డబ్బు అందటం గమనించగలరు. ఉద్యోగ యత్నాలుఫలిస్తాయివ్యాగలవు సూతనాంశాలు గ్రహించుకో గలుగుతారు.

* తుల : మిత్ర సహాయమున్నది. పెద్దల వలన గాని, ధనవంతుల వలన గాని జరుగవలసిన పనులు సుకరంగా నెరవేరగలవు. ఉద్యోగాన్వేషణ ఫలిస్తుంది.

* వృశ్చికం : వ్యవహారం ఏదయినా వాలదినాలుగా పరిష్కరింపబడకపోతే ఈ దినం సుకరంగా సానుకూలమవుతుంది. కోర్టువ్యవహారవిజయమున్నది

* ధనుస్సు . వాలకాలంగా ఎటూ తేలని స్థితిలో ఒక ఇటుంద వ్యవహారమున్నది గదా! అది ఈ దినాన ఒక రేవునకు రాగలదు, గ్రహించి మెలగండి.

* మకరం పొలం వ్యవహారం గాని ఉద్యోగ విషయం గాని ఎటూ తేలని పరిస్థితిలోఉంటుంది. అలాంటిది ప్రయత్న మూలాన రేపటి సుకరంగా నెరవేరుతుంది.

* కుంభం . పెద్దల మూలాన గాని, ధనవంతుల ఆశ్రయం వలన గాని ఒకానొక గృహ కార్యం సుకరంగా నెరవేరగలదని గ్రహిస్తారు అదాయమందు అభివృద్ధి సంభవం.

* మీనం : యత్న కార్యసిద్ధి. ఉద్యోగ యత్నాలు సత్ఫలదాయకాలు కావటం రాజకీయంగా అనుకూలత కలదు. ప్రయాణ సంధి సిద్ధించటం నూతన మిత్ర బంధు సమాగమానికి అనుకూల దినం, గ్రహించండి.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

గుడివాడ కళావాహిని వారిచే ఏర్పాటు చేయబడిన శ్రీ యస్ వి రావు అభినందన సభలో నృత్యం చేసిన కుమారి వడ్లమూడి రజని.

వంద

డా॥ రవి అంత భయపడేదానివి వంటరిగా ఎందుకు వచ్చావు" అంటూ రవి దగ్గరగావచ్చిఅన్నమాటలకి ఉలికిపడింది వందన.

"నువ్వెప్పు డొచ్చావు?" —అంది ధైర్యం తెచ్చుకొని.

"నీ వెనకాలే" చింతచెట్టు దగ్గరకు వెళ్ళి టార్చిలైటు వెలుగులో చెట్టు కొమ్మకు వేలాడుతున్న శవాన్ని చూసి తిరిగివచ్చాడు రవి. "అటు చూశావా?" అని అడిగాడు.

"సౌభాగ్యమ్మ!" అన్నాడు రవి.

వందన చింతచెట్టు దగ్గరకు వెళ్ళి టార్చిలైట్ ఫోకస్ చేసింది. సౌభాగ్యమ్మ ముఖం బ్బింది. నాలుక బయటకు వచ్చింది కనుగుడ్లు పుబ్బివున్నాయి ఆమెని అంత దారుణంగా చంపిందెవరు!....

"ఇక్కడ వుండడం అంత మంచిది కాదు." రవి మాటలకు సమాధానం చెప్పకుండా వెనుదిరిగింది. గబగబా నడిచారు క్వారిర్సుకు వెళ్ళేదాకా మాట్లాడ కోలేదిద్దరూ! వందన క్వార్టర్సు రాగానే పెరటివైపుగా తాళంచేసి లోనికి వెళ్ళి ముందు తలుపులేసింది. రవివచ్చి లోపల కూర్చున్నాడు.

టి చేద్దామని పంచదార డబ్బాకోసం బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిన వందన అలాగే మ్రాన్పడిపోయినుల్చుంది! రూమ్ అంతా చిందర వందరగా వుంది

మూట్ రేపిలో చీరెలు, టవల్సూ గదినిండా పరకమ్మి వున్నాయి అంతే కాదు చీరలన్నీ బద్దలు బద్దలుగా చింపి పోగులు పెట్టారెవరో!

వంటిమీద చీరెతప్ప కట్టుకోటానికి చీరలేదు! అన్నట్లు చేతి పక్కన పిప్పట్లూ పరుపు ముక్కలు ముక్కలైప

లేసర్ కిరణాలతో రక్తనాళపు వ్యాధుల చికిత్స

కాలిఫోర్నియా, శ్యాన్‌ఫర్డ్ యూనివర్శిటీ మెడికల్ సెంటర్ లోని డాక్టర్లు, రక్తనాళాల వ్యాధులతో బాధపడే రోగుల చికిత్సకు లేసర్ టెక్నాలజీని నిజంగా వరంగా వినియోగించారు.

జ్వరం రోగులకు కాళ్లలోని రక్త నాళాలలో రక్తం గడ్డ కట్టుకుపోయింది. లేసర్ చికిత్స లేకుండానే వీరికి కాళ్ళు తీసి వేయవలసి వచ్చేది. లేసర్ టెక్నాలజీ ద్వారా వీరి రక్త ప్రసారాన్ని పునరుద్ధరించడం జరిగింది. ఈ చికిత్స జరిగిన మరునటి రోజే ఈ రోగులను ఆస్పత్రి నుంచి విడుదల చేశారు.

రక్తనాళాలలో రక్త ప్రసారానికి అడ్డంకులు తొలగించే లేసర్ కిరణ ప్రసార చికిత్సలో ఫ్లాట్ గ్లాస్ ఫైబర్లను ఉపయోగిస్తారు. రక్తనాళాలలోని అవరోధాన్ని ఈ గ్లాస్ ఫైబర్లు ఎలా తొలగిస్తున్నదీ డాక్టర్లు ఎక్స్‌రే—ద్వారా చూస్తారు.

కార్డియో వాస్క్యులర్ సిస్టమ్‌లో రెండు మచ్చలిక వైద్య ప్రయోజనాలకు లేసర్లను ఉపయోగిస్తున్నారని శ్యాన్‌ఫర్డ్ యూనివర్శిటీ మెడికల్ సెంటర్‌కి చెందిన డాక్టర్ రాబర్ట్ గిస్బర్గ్ చెప్పారు. ఒకటి రక్తపు కుదుళ్లను తొలగించి, రక్తనాళాల అవరోధాలను నివారించటం, రెండవది రక్త స్రావాన్ని నిరోధించటం.

ఇతర వైద్య ప్రక్రియలతోపాటు లేసర్ టెక్నాలజీని కూడా వినియోగించి నట్లయితే వైద్య చికిత్సకు మరింత పరిపక్వతను సాధించ వచ్చునని డాక్టర్ గిస్బర్గ్ చెప్పారు.

ఈ కొత్త ప్రక్రియవల్ల కలుగు గల ప్రయోజనాలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను నివారించటం, మానవ శరీరంలో ఇంత వరకూ చొరబడ్డం కాని చోట్లకు వైద్య చికిత్సను తీసుకెళ్లటం వంటివి ఉన్నాయి. లేసర్-చికిత్స రక్త తులు సరిచేసినవి లేసర్ కిరణం వేడిని జనింప జేస్తుంది. ఈ కిరణం సోకిన చోట ఏర్పాటు గాయం ఏర్పడదు.

లేసర్ టెక్నాలజీ సార్వత్రిక వినియోగానికి, మరింత మచ్చలిక క్లినికల్ సమాచారాన్ని సేకరించ వలసి ఉన్నదని కూడా డాక్టర్లు పేర్కొంటారు.

బాలకృష్ణకు సన్మాన పత్రం అందజేస్తున్న చలనచిత్ర దర్శకులు శ్రీ భారతి—వారుల

డైమండ్ హిట్స్‌లో బాలకృష్ణకు సత్కారం

అనకాపల్లి, ఫిబ్రవరి 26. ప్రముఖ సాంస్కృతిక సంస్థ స్థానిక డైమండ్ హిట్స్ వారి నిర్వహణలో వర్ధమాన సినీ నటులు శ్రీ నందమూరి బాలకృష్ణ ఆశీస్సుల సభ శ్రీ గౌరి సేవా సంఘ మల్ల జగన్నాథం హోటల్ ఎయిర్ థియేటర్‌లో ఘనంగా నిర్వహించారు.

నాటి సభకు అతిథులుగా విచ్చేసిన చలనచిత్ర దర్శకులు శ్రీ భారతి—వారులు వేద పండితుల ఆశీర్వచనాలతో శ్రీ బాలకృష్ణను సత్కరించి, మెమెంటోను బహూకరించగా, వివిధ సంఘాలకు చెందిన 200 మంది శ్రీ బాలకృష్ణను పూలమాలలతో సత్కరించారు.

శ్రీ భారతీవారులు మాట్లాడుతూ, బాలకృష్ణ నటనపై చూపుతున్న ఆసక్తి, సిన్నియారిటీ తన తండ్రిని మించిన నటుడిని చేస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. శ్రీ బాలకృష్ణ మాట్లాడుతూ ఇంతమంది కళాభిమానులు అందజేసిన ఆశీస్సుల బలంతో నేరు తప్పక మంచిగా గుర్తించబడతానంటూ, డైమండ్‌హిట్స్ వారు సాంస్కృతిక రంగంలోనే గాక, విద్యాసంస్థలను సహితం సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు హిట్స్ నిర్వాహకులను అభినందించారు. హిట్స్ చేర్మెన్, వ్యాఖ్యాతగా వ్యవహరించిన శ్రీ దాడి వీరభద్రరావు గత ఐదు సంవత్సరాలుగా డైమండ్ హిట్స్ చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ బాలకృష్ణ చలనచిత్ర రంగంలో శ్రీ రామారావు లేని లోటు భర్తీ చెయ్యగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ దాడి వీరభద్రరావు రచన, దర్శకత్వం వహించిన "పలుకే బంగారమాయె" నాటకాన్ని స్థానిక కె. వి. ఆర్. నటసమాఖ్యవారు ప్రదర్శించారు. సుమారు రెండు గంటలపాటు ప్రేక్షకులను సమ్మోహితుల్ని చేసిన ఈ నాటకంలో గిరీశంగా శ్రీ పి ఆర్. జె. పంతులు, గణపతిగా శ్రీ ఆదారి రాము, పార్వతీశంగా శ్రీ కె. సుబ్బారాయుడు, కోనంగిగా శ్రీ వి బి. త్రినాథ్, నిర్మాతగా శ్రీ యల్లపు మహేశ్వరరావు, కాంతంగా శ్రీమతి కె. విజయలక్ష్మి, ఎటిగా శ్రీ దాడి సత్యనారాయణ వ్యాఖ్యాతగా, వ్యవహరించగా, రాజు, నారాయణరావు సంగీతాన్ని అపోర్యాన్ని సమకూర్చగ, శ్రీ రెడ్డి వీర్రాజు, శ్రీ ధాను దంపతులు నిర్వాహకులుగా వ్యవహరించారు.

6 నెల్లకుముందే రామగుండం రెండవ విభాగం పనిప్రారంభం

హైదరాబాదు, ఫిబ్రవరి 26. రామగుండం సూపర్ థెర్మల్ పవర్ ప్రాజెక్టులో రెండవ విభాగం గడచిన శనివారం తెల్లవారుజామున నిర్ణీత కాలానికి ముందే బాయిలర్ వెలుగడంలో పని ప్రారంభించడం ప్రాజెక్టు చరిత్రలో ఒక మైలురాయిగాని నేషనల్ థెర్మల్ పవర్ కార్పొరేషన్ బుధవారం ప్రకటన చేసింది.

నిజానికి ఈ 200 మెగావాట్ల రెండవ విభాగం 1984 ఆగస్టుకు ప్రారంభంకావలసి వున్నది. అరు నెలలకు ముందే ప్రారంభమయింది.

200 మెగావాట్ల మొదటి యూనిట్ 1983 అక్టోబరు 7 నాటికి, అంటే నెలకు ముందే పని ప్రారంభించింది.

ఈ కేంద్ర గరిష్ఠ ఉత్పాదక శక్తి రెండు విభాగాలలో 100 మెగావాట్లు.

ముఖ్యమంత్రికి అ్ర పెంటీస్ సంఘం అభ్యర్థన

హైదరాబాదు, ఫిబ్రవరి 26. అ్రపెంటీస్‌లు ఈ నెల 15 వ తేదీ నుంచి పని వాలయం ముందు నిరవధిక నిరాహారదీక్ష జరుపు తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిశీలించాలని అ్రపెంటీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. జగన్మోహన రావు ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తూ నిన్న ఒక ప్రకటన చేశారు.

అ్రపెంటీస్‌షిప్ తర్వాత అందరికీ ఉద్యోగ భద్రత, రాత్రి షిఫ్ట్ తొలగింపు, స్వంతధరావత్తు పై రుణం మున్నగు నవి వారి డిమాండ్లు.

ఓంకార్‌పై బాస్కరరావు విమర్శకు జవాబు

హైదరాబాదు, ఫిబ్రవరి 26: ప్రజా ధ్యమాలకు సంబంధంలేని శ్రీ ఎస్. వి.భాస్కరరావుకు శ్రీ ఓంకార్ (ఎం. ఎల్. ఏ.) సమాధానమిస్తూ విమర్శించే హక్కు లేదని మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ రామచంద్రాపురం ప్రాంతీయ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. విక్రమ కుమార్ నిన్న ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఉమాదేవి మరణంపై సమగ్ర విచారణకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, ఫిబ్రవరి 26. ఈనెల 12 వ తేదీన బెల్జియల్గ, సింగరేణి కాలరీస్ కంపెనీ ఆస్పత్రిలో కిరోసిన్ ఆయిల్ మంటల గాయాలతో మరణించిన శ్రీ పి. ఉమాదేవి మరణంపైన, ఈ విషయంపై ప్రదర్శన జరిపిన విద్యార్థులపై జరిగిన పోలీసు లాఠీ ఛార్జీపైన సమగ్రమైన విచారణ జరుపుతామని ముఖ్యమంత్రి శ్రీ రామారావు కమ్యూనిస్ట్ పార్టీ శాసన సభ్యుడు శ్రీ జి మల్లేశుకు నిన్న హామీ ఇచ్చారు.

శ్రీమతి ఉమాదేవి మరణానికి కారణం ఆమె అత్తవారి ఇంటివారేనని ఉమాదేవి తల్లి దండ్రులు, ఎత్తిన విలేకరులు, ప్రతినిధులు చెప్పుతున్నందున విచారణ జరుపాలని శ్రీ మల్లేశ్ ముఖ్యమంత్రికి లేఖ ఒక మెమొరాండం అంద జేశారు.

నాగులూరి రోశయ్య మరి ఐదుగురు దొంగల అరెస్టు

హైదరాబాదు, ఫిబ్రవరి 26. ప్రకాశం జిల్లా పోలీసులు కనిగిరి సర్కిల్‌లో జరిగిన మూడు దొంగతనాలకు సంబంధించిన నాగులూరి రోశయ్యను, మరి ఇద్దరు ఎరుకల వారిని, మరి ముగ్గురు దొంగలతో సహా ఇట్ల వల అరెస్టు చేసి, వారి నుంచి 77 వేలరూపాయల విలువగల ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు

వీరిలో మొదటి ముగ్గురి వద్ద ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన దోపిడికి సంబంధించిన 300 రూపాయల విలువ గల ఆస్తి కూడ పట్టుబడింది.

రాష్ట్రానికొక పంటల ధరల కమీషన్ నియమించాలని సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 26: రైతులు పలితానికి సహేతుకమైన ధరలు నిర్ణయించడానికి ప్రతి రాష్ట్రంలోను వ్యవసాయోత్పత్తుల ధరల కమీషన్‌ను నెలకొల్పాలని భారతీయ రైతు సమన్వయ సంఘం సమాఖ్య కార్య శ్రీ కర్లాం రాజ నరసింహా రెడ్డి ప్రధానికి, కేంద్ర వ్యవసాయ శాఖామంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పంపారు. కేంద్ర వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ రైతుల వ్యవసాయోత్పత్తులకు సహేతుకమైన ధరలు నిర్ణయించడం లేదని ఆయన తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

అసెంబ్లీ భవనంవద్ద నిషేధాజ్ఞలు

హైదరాబాదు, ఫిబ్రవరి 26. ఈనెల 23 నుంచి విధాన సభ, విధాన పరిషత్తు భవనాలకు ఒక కిలో మీటరు కైవారంలో సభలు, సమావేశాలు, పూరేగింపులు జరుపరాదని పోలీసు కమిషనర్ ఉత్తర్వులిచ్చారు.

పైన పేర్కొన్న ప్రాంతాలలో ఎలాటి ఆయుధాలు లాటీలు జండాలు, రాళ్లు మున్నగునవి తీసుకొని పోరాదని కూడ పోలీసు కమిషనర్ శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఉత్తరువు చేశారు.

నడిమిపల్లిలో హరిజన కాలనీకి శంకుస్థాపన

హైదరాబాదు, ఫిబ్రవరి 26 రాష్ట్ర టూరిజం శాఖా మంత్రి శ్రీ మహమ్మద్ షకీర్, ఫిబ్రవరి 20 వ అనంతపురం జిల్లా నడిమిపల్లి గ్రామంలో హరిజన ఇళ్ళ కాలనీ నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఈ గ్రామంలో 42 మంది వెనుకబడిన తరగతుల వారికి, ముగ్గురు గిరిజనులకు, 23 మంది ఆర్థికంగా వెనుకబడిన వారికి 68 ఇళ్లను నిర్మించారని అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణంలో గ్రామస్థుల సంపూర్ణ సహకారాలు అందజేసినందుకు మంత్రి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు జరుపుతున్న ఆనేక సంక్షేమ కార్యక్రమాలలో తమ సహకారాన్ని అందజేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతపురం జిల్లా కదిరి తాలూకాలోని భనుమాల వాండ్లపల్లి గ్రామంలో వెనుకబడిన తరగతుల హాస్టల్‌కు టూరిజం శాఖా మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ కదిరి తాలూకాలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల నిమిత్తం 29 హాస్టళ్లు పని చేస్తున్నాయని, వాటిలో 14 హాస్టళ్లు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల నిమిత్తమై ఉన్నాయని అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నదని ఆయన అన్నారు.

కొన్ని స్టేషన్ల నుంచి రిజర్వేషన్ సౌకర్యం

హైదరాబాదు, ఫిబ్రవరి 26. కొత్తగా వారాని కొకసారి నడుపనుంచే నం 901—902 తిరువేంద్రం— న్యూ బొంగైగాంవ్ ఎక్స్‌ప్రెస్‌కు, సికింద్రాబాద్, విజయవాడ, రాజమండ్రి నుంచి నం. 904—903 తిరువేంద్రం— అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం, ధర్మవరం, గుంతకల్లు, రాయచూర్‌ల నుంచి రిజర్వేషన్లు చేసే కొత్త సౌకర్యాన్ని దక్షిణ మధ్య రైల్వే కలిగించింది.

ముఖ్యమంత్రికి కొత్త డిప్యూటీ పి. ఆర్. ఓ.

హైదరాబాదు, ఫిబ్రవరి 26: కడపలో సమాచార, ప్రజా సంబంధ శాఖ డిప్యూటీ డైరెక్టరుగా వున్న శ్రీ ఎస్. గోపాల కృష్ణమూర్తి ముఖ్యమంత్రికి డిప్యూటీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా నియమితులై హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు.

విసయ్ మూవీస్‌వారి 'ముఖ్యమంత్రి' చిత్రం విజయవాడలో షూటింగ్ జరుగుతున్న సందర్భంలో తీసిన చిత్రం—హీరో కృష్ణ, దర్శకురాలు శ్రీమతి విజయనిర్మలను చిత్రంలో చూడవచ్చు.

రైతులు స్వచ్ఛందంగా షిఫ్ట్ పద్ధతి అనుసరించాలి

సూర్యాపేట, ఫిబ్రవరి 26: రైతులు స్వచ్ఛందంగా షిఫ్ట్ పద్ధతిపై తమమోటార్లు వదుపుకుని విద్యుచ్ఛక్తిని సక్రమంగా సరఫరా చేసేందుకు సహకరించాలని నల్గొండ, తూర్పు పడమర విభాగం విద్యుచ్ఛక్తి డివిజనల్ ఇంజనీర్ కోరారు.

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి అవసరం ఎక్కువైన కారణంగా రైతులు మోటార్లకు కెపాసిటర్ బిగించి నందు ల్ల రైతులు లా ఇబ్బందులు ఎదుర్కొ వలసివస్తోందని, షిఫ్ట్ పద్ధ ప్రవేశపెట్టినా, మళ్లీ కరెం రాదేమోనని ఆత్రంతో అందరూ ఒ పారి పంపు సెట్లను నడపడంతో ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ ఎక్కువై విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని ఆయన తెలిపారు. రైతులలో ఈ భీతి తొలగించడానికే సరఫరా నాలుగు గంటలూ అంతరాయం లేకుండా విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు.

ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ క్రింద విద్యుత్ సరఫరా అయ్యే పంపు సెట్లను రైతులు గ్రూపులుగా విభజించుకుని ఒకరి తరువాత ఒకరు కరెంటు వాడుకుంటే ఎలాంటిఇబ్బందీ వుండదని కావలసినంత వోల్టేజి కూడా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. పంపు సెట్లకు కెపాసిటర్లు బిగిస్తే వోల్టేజి పెరుగుతుందని డి. ఇ. తెలిపారు. ఇదిలా కేవలం కరెంటు కనెక్షన్ తీసుకుని, పంపుసెట్లు వదుపుతున్న వారికి ఆరుమాసాలలోగా వెళ్లిన్చే పద్ధతిపై విద్యుచ్ఛక్తి మండలి కెపాసిటర్లు వసూళ్ళు గలదని ఆయన తెలియ జేశారు.

కత్తి నేరాలకు శిక్షలు

హైదరాబాదు, ఫిబ్రవరి 26: రంగారెడ్డి జిల్లా, అల్వాలలో వున్న శ్రీనివాస అండ్ సన్స్ కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ యజమానికి ఆర్. దామోదర్ కత్తి మిరప్పొడి అమ్మినందుకు హైదరాబాదు తూర్పు, ఉత్తరం అదనపు ఫస్ట్ క్లాస్ జూడిషియల్ మేజిస్ట్రేటు మూడు నెలల కఠిన శిక్ష, 500 రూపాయల జరిమానా విధించారు.

ఖమ్మం జిల్లా కొత్తగూడెం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు కత్తి పాలు అమ్మినందుకు వి. వెంకట రెడ్డి అనే పాల వ్యాపారికి మూడు నెలలు శిక్ష విధించారు.

ఎగుమతి దిగుమతి అకౌంట్ పద్ధతి మార్పుపై సదస్సు

కాకినాడ, ఫిబ్రవరి 26: రిజర్వు బ్యాంకు జనవరి 1 నుండి అకౌంట్లు పద్ధతిలో ప్రవేశపెట్టిన మార్పుల ప్రయోజనాలను గురించి స్థానిక ఎగుమతి దిగుమతిదార్లకు వివరించే నదస్సు ఒకటి ఈ 19న హెూటల్ మానసరోవర్‌లో జరిగింది. విశాఖపట్నం స్టేట్ బ్యాంకు రీజియనల్ మేనేజరు శ్రీ జి. శేషగిరి అధ్యక్షత వహించారు. స్టేట్‌బ్యాంకు మేనేజరు శ్రీ కె. సూర్యరాజు స్వాగతం పలికారు. ఈ కొత్త పద్ధతి ప్రయోజనాలను గురించి విశాఖ రీజియనల్ మేనేజరుగా నియుక్తులైన శ్రీ పేపా కామేశం వివరించారు. సందేహాలకు సమాధానా లిచ్చారు. మేనేజరు శ్రీ వి.వి.పి. సాయి వందన సమర్పణ చేశారు. (క)

మైనర్ బాలికపై అఘాయిత్యం

కర్నూలు, ఫిబ్రవరి 26 : ద్రోణాచలం తాలూక్కాపరి గ్రామంలో ఎనిమిది సంవత్సరాల మైనరు బాలికను అదే గ్రామానికి చెందిన సారామూర్తి అనేవాడు మిమ్మది సంవత్సరాల యువకుడు మానభంగం చేశారు.

ఈ సంఘటన ఈ నెల 15వ తేదీన జరిగింది. పోలీసుకథనం ప్రకారంఅమ్మాయి తన కల్లంలో ఉలవ కట్ట ఆరవేసుకొని కావలా వుంది. ప్రక్కకల్లంలో కావలావున్న సారామూర్తి మిట్టమధ్యాహ్నం పరిసరాలలో ఎవరూలేనిఅదను చూచి ఆమె కల్లంలో దూరాడు.

తన కామవాంఛ తీర్చమని ఘుక్కుపచ్చులారనిఆపాపను ఆడిగాడా కిరాతుడు. లమాటలకు అర్థం తెలియక మిమునంగా వున్న బాలికను ఈ దుర్మార్గుడు తన కబంధ హస్తాలలో నలిపివేసి మానభంగం చేశాడు. ఆపాపకేకలు విన్న తన సోదరుడు వచ్చి నిందితుణ్ణి కొరడాతో కొట్టి దేహశుద్ధి చేశాడు.

ముద్దాయి తప్పించుకొని పారిపోయాడు. ఈ సమాచారం అందగానే ద్రోణాచలం డి. ఎస్. పి. శ్రీ జి. కృష్ణప్రసాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనాబ్ యం.ఏ. ఘోష్‌హుటాహుటిన నేరస్థలానికి వెళ్లారు. ప్యావలి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుబ్బారెడ్డి కేసు నమోదు చేసి బాలికను వైద్యపరీక్ష నిమిత్తం కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి పంపారు. నందిత దేహంపై అక్కడక్కడ కాట్లు కూడా వున్నాయని పోలీసులు తెలిపారు. నిందితుని కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. (వి)

కర్నూలు జిల్లా టీచర్లకు పునశ్చరణ తరగతులు

కర్నూలు ప్రభుత్వ కళాశాలలో ప్రాథమిక, సెకండరీ టీచర్లకు ఈ నెల 14 నుండి 16 వరకు పునశ్చరణ తరగతులు జరిగాయి. మిగతా టీచర్లు ఇంకో 5 కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారు. ఈ తరగతులు 26 వరకు కొనసాగుతాయి.

దక్షిణమధ్య రైల్వే నిషా భాగం చర్య

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26: దక్షిణ మధ్య రైల్వే నిషా విభాగం 1983 డిసెంబరు 31 లో అంతమైన మూడు నెలలలో వివిధ రైల్వే శాఖలలో దాదాపు 790 తనిఖీలు జరిపింది. 90 పిర్యాదులను అందుకొంది.

ఆయా విభాగాల వివరణ, దర్యాప్తులు తనిఖీల వల్ల ఇద్దరు ఉద్యోగులను బర్తరఫ్ చేయడం, ఇద్దరిని సర్వీస్ నుంచి తొలగించడం, 16 మంది ఉద్యోగులకు పెద్ద జరిమానాలు, 113 మందికి చిన్న జరిమానాలు విధించడం జరిగాయి.

ఇటీవల విజయవాడ రోటరీ ఆడిటోరియంలో సంగీత అర్చన థియేటర్స్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. అజీజ్ నాటక సినీవంగీత దర్శకులు జక్కుల పురుషోత్తం గారిని సన్మానిస్తున్న చిత్రం. సభకు శ్రీ ధూళిపాల అధ్యక్షత వహించారు.

సామూహిక ఉపనయనాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 26: ఈ నెల 12 వ తేదీ ఆదివారం, జంట నగరాల బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో, పద్మారావు నగర్, సికింద్రాబాద్‌లోని శ్రీ కాశీ స్వరాజ్యవిహారులో 15 మందికి "సామూహిక ఉపనయనాలు" నిర్వహింపబడినవి. ఈ సందర్భంగా, బ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రసంగిస్తూ షోడశ కర్మల్లో ఉపనయనానికి ఉన్న ప్రాముఖ్యాన్ని గాయత్రి మంత్ర ప్రశస్త్యాన్ని వివరించారు.

సభ కార్యదర్శి శ్రీ అమ్మిరాజు వెంకటేశ్వర రావు తాము గత పది సంవత్సరాలనుండి ఇట్టి "సామూహిక ఉపనయనాలు" నిర్వహిస్తున్నామనీ, దీనికి 150 రూపాయలు మాత్రమే తీసుకొని అన్ని సౌకర్యాలు సమకూర్చామనీ, అందులో అంబుకు గురు పేద వటువులకు ఉచితంగా ఉపనయన సంస్కారాన్ని సభవారు ఏర్పాటు చేసారని తెలియచేశారు. సభ్యులు సహకరిస్తే ఇకముందు "సామూహిక వివాహాలు" కూడ జరిపిస్తామని హామీ ఇచ్చారు.

జంట నగరాలలో నివసిస్తున్న బ్రాహ్మణ యువతీ యువకులకు వివాహాది విషయాలలో తమ సభ తప్పక చేయూత నివ్వగలదని వివరించారు. ఇందుకు పిల్లల తలిదండ్రులు వివాహయోగ్యమైన తమ తమ పిల్లల వివరాలను, కార్యదర్శి, బ్రాహ్మణ మహాసభ, 2—14, భవానీ నగర్, మల్లాజీగిరి, హైదరాబాద్ — 500047 కు తెలుపవలసిందిగా కోరారు.

కర్నూలు జిల్లా పోగనూరులో ప్రజా సమస్యలు

కర్నూలు, ఫిబ్రవరి 26: కర్నూలు జిల్లా ఎమ్మిగనూర్ నియోజక వర్గం సోగనూరు ప్రజలకు రక్షిత నీటిసరఫరా, లిఫ్ట్ ఇరిగేషన్, యమ్మిగనూర్ నుండి సోగనూర్ ద్వారా చల్లకూళూరుకు రోడ్, శ్మశాన వాటికకు తగినంత స్థలం కావాలని ఎం. ఎల్.ఏ శ్రీ బి. మోహన్‌రెడ్డిని కోరారు. సభకు శ్రీ శేషవరెడ్డి అధ్యక్షత వహించారు ప్రధాన కార్యదర్శి శ్రీ ముచ్చన్న, తాలూకా అధ్యక్షులు అల్లప్ప ప్రసంగించారు.(వి)

టైర్ల రిపేరు కంపెనీ

కర్నూలు, ఫిబ్రవరి 26: కర్నూలు జిల్లా బనగానపల్లిలో "విజయలక్ష్మి టైరు బ్యాటెన్సింగ్ సీలింట్సు" పంక్షను ఆర్. టి. సి. డిపో మేనేజరు శ్రీ యస్. యస్. రాజు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సీలింట్సు వాడుట వల్ల టైర్లు పంచర్లు కావు. టైర్ల వేడిని తగ్గిస్తాయి. టైర్లు బ్యాలెన్సింగ్ సరిగా ఉంటుంది.

డా. బి. బయపు రెడ్డి, శ్రీ దివాకర్ నాయుడు, శ్రీ చంద్రశేఖర్, శ్రీ నరసింహులు, శ్రీ తిమ్మారెడ్డి, హుసేన్ తదితర పుర ప్రముఖులు హాజరయినారు. ఈ సీలెంట్సును మొట్ట మొదట కెనడాలో తయారయి ఇండియాకు ప్రవేశపెట్టబడినదని రావడం జరిగిందని, దీనిని ట్యూబులలో వాడుట వల్ల పంక్చర్లు జరుగవని శ్రీ నాయుడు వివరించారు. శ్రీ పెద్దమునిరెడ్డి వందన సమర్పణ చేశారు. (వి)

నాటక పాత్ర ధారులకు సన్మానం

కర్నూలు నెహ్రూ యువక కేంద్రం తెల్లకల్ గ్రామంలో నిర్వహించిన నృత్య, నాటిక, ఏకపాత్రాభినయం పోటీలలోగూడూరు శ్రీ రవీంద్ర యూత్‌క్లబ్ ప్రదర్శించిన "ఓటున్న ప్రజలకు కోటి దండాలు" నాటికలో ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న శ్రీమతి రమా శ్యామ్‌కుమార్‌కు హాస్య నటుడు శ్రీ నాగభూషణంకు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం జరిపారు.

బసుదిగి నడవలేకాని రావి ఊరు

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్‌తాలూకా మెన్నిపాడు గ్రామంలో విద్యుత్ దీపాలు ఉన్నా బస్సు సౌకర్యం అసలే లేదు. ప్రక్కన ఉన్న బాంకు గ్రామంలో దిగి నడచి మెన్నిపాడు రావాలి. ఒకేబాట. అవూరి దగ్గర వాగు ఎండిపోతే ఈ బాధేగతి. బోరింగులువేయండి అని ప్రార్థించాం. ప్రక్కన వున్న కల్వట్ల అనే గ్రామానికి సిటీబస్ వస్తుంది. అక్కడి నుండి కూడ గతుకుల రోడ్డు మీద మావూరికి నడచి రావాలి. ఆరోడ్డును బాగు చేయించి మెన్నిపాడుకి బస్ వేయించమని ప్రభుత్వాన్ని ఆ వూరి ప్రజలందరూ ప్రార్థిస్తున్నారు. (వి)

Bharat Petroleum

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్

రిటైల్ ఔట్‌లెట్ డీలర్‌షిప్ కొరకు నోటీసు

(Lone H.S.D.)

1. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఈ క్రిందివోట్ల డీలర్—స్వంతమైన రిటైల్ ఆవుట్‌లెట్ కొరకు డీలరును నియమించడానికి షెడ్యూలు కులములకు చెందినవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది.

ప్రదేశము	పట్టణం/ఏరియా	రెవిన్యూ జిల్లా	రాష్ట్రం
లక్కవరం	లక్కవరం	పశ్చిమగోదావరి	ఆంధ్రప్రదేశ్

2. అర్హత :

ఈ దిగువ షరతులను నెరవేర్చు దరఖాస్తుదారుల నుండి ఎంపిక చేయబడును:

అ) జాతీయత : భారతీయుడు.

బి) వయస్సు : దరఖాస్తు చేసేటేదినాటికి 21 సంవత్సరాలకు తగ్గకుండా 50 సంవత్సరములకు మించకుండా ఉండవలెను.

సి) విద్యార్హతలు : కనీసం మెట్రికులేషన్ లేదా సమాన అర్హత.

డి) నివాసం: పశ్చిమగోదావరి రెవిన్యూజిల్లాలో కనీసం గత మూడు సంవత్సరాలనుండి నివసిస్తూ ఉండవలెను. అంటే నెలకొల్పబడిన ఈడీలర్‌షిప్ ఉన్న పట్టణం / ప్రాంతంలో నివసించేవారికి ప్రాధాన్యత యివ్వబడును.

ఇ) దరఖాస్తుదారుని లేక ఆతని/ఆమె యొక్క ఈ దిగువ బంధువులు దేశంలోని ఏ ప్రాంతంలోను ఏ ఆయిల్ కంపెనీయొక్క ఏ పెట్రోలియం ఉత్పత్తుల డీలరు/డిస్ట్రిబ్యూటర్/ఏజంటు అయి ఉండరాదు.

1. భార్య/ భర్త.
2. తండ్రి/ తల్లి.
3. సోదరుడు/ సోదరి.
4. కుమారుడు/ కుమార్తె
5. అల్లుడు/ కోడలు.
6. అత్త/ మామలు.

ఎఫ్) ఆదాయము : దరఖాస్తుదారుని యొక్క ఆతని/ఆమె తల్లిదండ్రులుయొక్క భార లేక భర్త యొక్క వారిపై ఆధారపడిన పిల్లలయొక్క మొత్తపు ఆదాయం మొత్తము అంతా కలిపితే ఏడాదికి రు.24,000లు మించరాదు. ఆదాయం అన్నదానిలో అన్ని ఆధారాల నుంచి వచ్చే ఆదాయం అంటే జీతం, ఆసామి, వడ్డీ, డివిడెండ్, వ్యాపారం, వృత్తి, లక్షణం, వ్యవసాయం తదితర ఆధారాల నుంచి వచ్చే ఆదాయాలు చేరును. వివాహిత స్త్రీల విషయంలో రు.24,000లు మొత్తము సంవత్సరపు ఆదాయంలో ఆమె ఆదాయము అనే భర్త ఆదాయము, ఆమె అత్తమామల ఆదాయం, ఆమె పిల్లల ఆదాయం కూడా చేరి యుండును.

జి) డీలర్‌షిప్‌ను ఆతని/ఆమెయొక్క సమీప్య ఆదాయపు వనరుగా పనిచేసేందుగా డీలర్‌షిప్‌ను వదుపుకొనుటకు సంసిద్ధులై ఉండవలెను.

హెచ్) తగు వ్యాపారసామర్థ్యం, పూచిక, అమ్మకపు నేర్పరితనము మరియు యాజమాన్యపు నైపుణ్యం కలిగి ఉండవలెను.

3. భాగస్వామ్యము : ఒకవేళ భాగస్వామ్యము అంటే భాగస్తులు అందరూ (పైన (2) వ పేరాక్రింద తెలుపబడిన దాని (ప్రకారం) అర్హత విషయములో ఒక్కొక్కరూ అన్ని షరతులూ నెరవేర్చువారై ఉండాలి. భాగస్తులందరూ కలిసి ఈ ఇంటర్వ్యూకు హాజరుకావలసి ఉంటుంది.

4. రిజిస్ట్రర్డు — కో—ఆపరేటివ్ సొసైటీలు :—

కో—ఆపరేటివ్ సొసైటీలోని ప్రతి సభ్యుడు కూడా పై (2)వ పేరాలోని అర్హతల నిబంధనలు కలిగి యుండవలెను.

5. ఇంటెంట్ పత్రము జారీచేయబడ్డ నాలుగు వారాల లోపల దరఖాస్తుదారు ఆవసరమయిన స్థలము/ఇతర పదుపుటుపులు మరియు అర్హతలును నిర్వాహకుడు చేసుకొనగలిగిఉండవలెను. అట్లా చేయుటకోసమే డీలర్‌షిప్ అథారిటీ వారుకోల్పోవుదురు.

6. ఈ ప్రకటనలో మాచించబడ్డ డివిజనల్ కార్యాలయములో లభించే నిర్ణీత ఫారమునపై దరఖాస్తులు దాఖలు చేయబడెను. నిర్ణీత ఫారమును డివిజనల్ కార్యాలయమునుండి వ్యక్తిగతంగా వచ్చి ఉచితంగా తీసుకోవచ్చును. లేదా రిజిస్ట్రర్డు పోస్టుద్వారా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఏయోజన విద్యా డైరెక్టరు కార్యాలయం
1-5-152/డి, రెడ్ హిల్స్, ఏ. పి.
హైదరాబాద్ - 5000 04

శీర్షిక: Adulted
Rc. No. 960/B/DAE/84 తేది: 17-2-1984

టెండరు నోటీసు

ఈ క్రింద ఆనుబంధంలో వివరించిన ప్రకారం "Tender for Supply of white pulp board and Printing paper" అని స్పష్టంగా వ్రాయబడిన కవర్లలో అతి తక్కువ నిలువేసిన టెండర్లు డైరెక్టర్, వయోజన విద్య, ఏ. పి. హైదరాబాద్ వారిచే కోరబడుచున్నవి.

2. టెండర్లు నవంబరు నెలలో 28-2-84 నాడు మ 2 గం వరకు అందుకోబడును. సదరు టెండర్లు అదే రోజున మ 3 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

3. (i) టెండర్లు కవర్లలో దాఖలు పర్చవలెను. ఇవి సైపు చేసిగాని, లేదా సిరాతోగాని వ్రాయవలెను. లేనిచో అవి తిరస్కరింపబడును.

(ii) నిర్ణయించిన తేదీ మరియు సమయం తర్వాత ఏవైనా టెండరు అందుకోబడినచో, తిరస్కరింపబడును. టెండరు ఎదైన పోయినను, లేదా తపాలాశాఖ పోయినను, లేదా రవాణాలో ఆలస్యమైనను యీ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

(iii) కొటేషన్ నందు ముద్రించబడిన నిబంధనలు వర్తింపబడును.

(iv) తయారైన మూలస్థానాన్ని స్పష్టంగా తెలియజేయవలెను.

(v) టెండరుతోపాటు మూలాలు సమర్పించవలెను. (ఈ సమానాతి వాణ్యత, గ్రామేజ్ (Grammage) మిల్లుపేరు, మరియు లాట్ నంబరు వగైరా వివరాలు కల్గివుండవలెను)

(vi) మిల్లు కాకుండా యితర టెండరుదారుల టెండరు అంగీకరించబడిన పక్షంలో యీ టెండరుదారుని ద్వారా నాణ్యత మరియు పరిమాణం (లెటర్ నందు స్పష్టపరచవలెను) సరిచూచేయుటకు మిల్లుకు సమ్మతించినట్లుగా ఉండుటకు పంపబడిన మిల్లుల నుండి ఒక ఉదాహరణని జతపర్చవలెను. ఈ నిబంధనను సంతృప్తి పరచని టెండర్లు తిరస్కరింపబడును.

4. రేటును ఎఫ్ ఓ ఆర్. హైదరాబాద్‌కు కలిపివుండి, అమ్మకం పన్ను మరియు యితర సుంకాలు మినహాయింది కోట్ చేయవలెను. "వర్తింపగల అన్ని పన్నులు అదనం" అనే నిబంధనలు అని వ్రాయనవసరం లేదు.

5. బ్యాంకు ద్వారా రైల్వే రసీదు చెల్లింపునకై అడ్వాన్సు ఏర్పాటు చేయబడు. రైల్వే రసీదులను యీ కార్యాలయంనకు పంపగా "Freight — paid" పంపవలెను పే అండ్ అక్కౌంట్సు ఆఫీసర్, ఏ. పి. హైదరాబాద్ వారి మండి ఎండార్స్‌డ్ కాంపెంజేండ్ బిల్లుద్వారా చెల్లింపు చేయబడును.

6. ఆమోదం పొందిన టెండరు తెరువబడిన తేదినుండి మూడు నెలల కాలం చెల్లుబాటులో వుండవలెను.

(i) ఈ కాలంలో రేట్లు పెంచినట్లయితే సర్వసాధారణంగా దరావతు సొమ్ము స్వాధీనం వదులుకోబడును.

(ii) వర్చేజ్ ఆర్డరు అంగీకరించని పక్షంలోను, మరియు నిబంధనలను పాటించని పక్షంలోను, ధరావతు సొమ్ము స్వాధీనం చేసికొనుటకు డైరెక్టర్, వయోజన విద్య, ఏ. పి హైదరాబాద్‌వారు అధికారం కల్గియున్నారు.

7. టెండరుదారులు నిర్ణీత పారమానంను ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్ మరియు అమ్మకం పన్ను రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లను కిందటితో జతపర్చి పంపవలెను. ఈ నిబంధనను పాటించని పక్షంలో టెండరు విరాళించబడును.

8. దరావతు సొమ్ము రూ. 2000 (అక్షరాలా రెండువేల రూపాయలు మాత్రం) లను డైరెక్టరు పేరిట పేర్న క్రాసు చేయని డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను.

(i) దరావతు సొమ్ము లేకుండా అపరుచేసిన టెండర్లు తిరస్కరింపబడగలవు.

9. టెండర్లలో సంతకం:

కాంట్రాక్టుదు సంబంధించిన టెండరు లేదా డాక్యుమెంట్లు సంతకం చేసే వ్యక్తి (i) "సోల్ ప్రొప్రయిటర్" తరపున సంతకమైతే

(ii) పర్ ప్రొక్యూరేషం చేసిన" సంస్థ తరపున సంతకము స్పష్టముగా తెలియజేయవలెను.

(iii) ఒకవేళ ఇండియన్ పార్టనర్ షిప్ చట్టంక్రింద రిజిస్టరైన సంస్థల విషయంలో సంతకంచేయు వ్యక్తి ఎ హోదాలో అనగా పెక్రటరీగాను, మేనేజర్, భాగస్వాములుగాను లేదా వారి అటార్నీగాను సంతకం చేస్తున్నది తెలుపవలెను. వీరు పరిపాలనపరుడు లుట్టు చేయుటకై తమకు అధికార మివ్వబడినట్లుగల డాక్యుమెంటరీ నిదర్శనం దాఖలు పర్చవలెను.

10. డెలివరీ చేయగల కాలం స్పష్టంగా తెలుపవలెను టెండరుదారులు పొందుగ్రని 7 రోజులలోను లేదా అవసరమైతే అంతకు ముందుగాను సరఫరా చేయగల స్థితిలో వుండవలెను.

11. టెండరు అరాయ చేయబడిన పిదప విజయం పొందని టెండరుదార్లకు తరావతు సొమ్ము తిరిగి యివ్వబడును.

12. విజయం పొందిన టెండరుదారుడు సెక్యూరిటి డిపాజిట్ క్రింద అరవు మొత్తం విలువలో 5% రేటు సొమ్మును, డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లింపవలెను.

13. విజయం పొందిన టెండరుదారుడు కాంట్రాక్టు నిర్వహణ మరియు పూర్తిచేయుటకు సంబంధించి ఆంధ్ర ఎడేళ్ల ప్రభుత్వము తరపున డైరెక్టర్, వయోజన విద్య, ఏ ఏ, హైదరాబాదు వారితో ఒప్పందం కుదుర్చుకోవలెను. అది అందుకోబడిన తేదీనుండి 7 రోజులలో గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క లేదా భారత ప్రభుత్వము యొక్క రూ 1/- స్టాంపుపేపరు పత్రముమీద (నాన్ — జుడీషియల్) క్రాసి ఇవ్వవలెను. (దీని ఖరీదు సరఫరాదారుడే భరించవలెను.)

14. అతి తక్కువ టెండరునుగాని, లేదా ఏదైనా యితర టెండర్‌నుగాని అంగీకరించుటకు డైరెక్టర్, వయోజన విద్య ఏ. పి., హైదరాబాదు వారు బద్ధులై వుండరు ఏ టెండరైనా లేదా అన్ని టెండర్లను పూర్తిగాగాని, లేదా టెండర్‌లోగల ఏ అయిటంనకు సంబంధించిన ఏ భాగంనైన ఏ కారణం తెలిపక చేయకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధికారం కల్గియున్నారు.

16. వర్చేజ్ ఆర్డరునందు నిర్ణయించిన గడువు తేదీలోగా హెచ్చు టెండరుదారుడు పూర్తి చేయనిపక్షంలోను లేదా సరఫరాలు ఆలస్యమైన సందర్భంలోను యీ డైరెక్టరేటునకు నష్టం వాటిలిన సందర్భంలలు యీ క్రింగల ఏదైనా చర్యలు తీసికొనుటకు డైరెక్టర్, వయోజన విద్య, ఏ. పి. హైదరాబాద్‌వారి అధికారం గలదు.

(i) కాంట్రాక్టు రేటునకు మరియు ముందుగా తెలివరికి అపరు చేయుటకు దృష్టిలో వుంచుకొని అంగీకరించిన రేటునకు మధ్యగల వ్యత్యాసమును కాంట్రాక్టర్ నుండి రాబట్టుకోబడును.

(ii) నష్టాలను పూరించుటకుగాను నిర్ణీత కాలంలో కాంట్రాక్టర్ సరఫరా చేయలేకపోయిన స్టోరులయొక్క విలువలో 1% నుండి 5% వరకు గల సొమ్మును జరిమానాగా విధించవచ్చును.

17. కాంట్రాక్టర్ సరఫరా చేసిన సామగ్రిని అంగీకరించు విషయంలో డైరెక్టర్, వయోజన విద్య, ఏ. పి, హైదరాబాద్ వారి నిర్ణయమే ఖరారైనది. స్టోరులను తిరస్కరించుటకు ఏ సమయములోను వ్రాతమూలకంగా కారణాలు చెప్ప వలసినవి అవసరం వీరికి వుండదు.

18. టెండర్‌నందు తెలిసిన పరిమాణం సుమారైనది. ఇది హెచ్చుతగ్గవచ్చును, లేదా తగ్గింపబడివచ్చును.

అనుబంధం

క్ర.సంఖ్య	సామగ్రి వివరాలు	పరిమాణం
1.	వైట్ పల్ప్ బోర్డు సైజు 76×102 సిఎం (బరువు రీముకు 58.1 కేజీలు.)	400 రీములు
2.	వైట్ ప్రింటింగ్ పేపర్ సైజు 61×86 సిఎం (బరువు రీముకు 15.7 కేజీలు.)	11,000 రీములు

సరోజినినాయుడు మహిళా మండలి

విజయవాడ, ఫిబ్రవరి 26 : గుంటూరులో ఏర్పాటయిన సరోజిని నాయుడు మహిళా మండలికి అధ్యక్షురాలుగా శ్రీమతి బత్తుల సీతమ్మ, ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి పల్లపు లూర్దు మేరి, కార్యదర్శిగా శ్రీమతి బండి పాప, సహాయ కార్యదర్శిగా శ్రీమతి గంజా జయమ్మ, కోశాధికారిగా శ్రీమతి ఉప్పల జయమ్మ ఎన్నికయ్యారు.

జిల్లా ఇందిరా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పిన్నా వెంకటేశ్వరరావు మండలికి ప్రారంభోత్సవం చేశారు.

ప్రకటన

బాపట్ల తాలూకా, మంతెన వారిపాలెం గ్రామం కాపురస్తుడు, పెనుమత్స లక్ష్మీపతి రాజుగారి కుమారుడు పెద అల్లూరయ్యరాజు గార్కి మంతెనవారి పాలెం బ్రాహ్మణ శిరి పూడి, పెదపల్లి గ్రామాల్లో శుభ దిగువ మదహరించిన స్థిరాస్తి కలదు. ఆయనకు భార్య, ఒకమైనరు కుమార్తె కలరు. సదరు అల్లూరయ్యరాజుగార్కి గతపదిసంవత్సరముల నుంచి మతిస్థిమితములేదు. గ్రామసంచారిగా యుంటున్నాడు. ప్రస్తుతం కొందరు స్వార్థపరులు అతని మతిచేది తనమును అసరాగాతీసుకొని, అతని ఆస్తిని, అతని భార్యా పుత్రులకు లేకుండా, వారిచే కాగితములు వ్రాయించుకొని అక్రమ లాభమును పొందుటకు ప్రయత్నము చేయు చున్నట్లు తెలియవచ్చు చున్నది. సదరు అల్లూరయ్య రాజు మతి స్థిమితము లేని వాడైనందున ఎవరైనను అతని ఆస్తి విషయములో ఏలాంటి దస్తావేజులు వ్రాయించు కొన్నచో చెల్లనేరవు. సదరు దస్తావేజులు అతని భార్యా కుమారులను బద్ధపరచవు అని ఇందు మూలంగా ప్రచురణ చేయుట మైనది.

ఆస్తివివరం:—1. బ్రాహ్మణ శిరి పూడి గ్రామం యిలాకా డి. నెం. 19—6 29—1, 2లో యు 2—80సెంట్లు, (2) పిట్టల వానిపాలెం గ్రామం తాలూకా డి. నెం. 61/4లో యు 1—38 సెంట్లు. (3) పెదుల్లి గ్రామంలో డి. నెం 213 లో యు2—71 సెంట్లు, మంతెన వారి పాలెం గ్రామంలోని పెంకుటిల్లలోని సగ భాగం, మరియు సావడి దొడ్డి 0.12 సెంట్లు.

ఇట్లు,
1. పెనుమత్స శకుంతలమ్మ (భార్య)
2. పెనుమత్స నాగరాజు మైనరయిన నందున గార్డియన్‌తల్లి శకుంతలమ్మ.

బాపట్ల, 23—2—84.

దామోదరం సంజీవయ్య ఆంగ్లప్రసంగాలను తెలుగులోకి అనువదించిన శ్రీ సిద్దాని నాగభూషణంను ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు సన్మానిస్తున్న దృశ్యం. ఈ సన్మానం 14—2—84 వ తేదీన హైదరాబాద్‌లోని జూబిలీహాలులో జరిగింది. ఈ సందర్భంగా తెలుగులో సంజీవయ్య ప్రసంగాలను జస్టిస్ కె. పున్నయ్య ఆవిష్కరించారు. లోకాయుక్త శ్రీ ఆవుల సాంబశివరావు అధ్యక్షత వహించారు.

తొందరపడి చేసి, తీరిగ్గా పశ్చాత్తాప పడొచ్చు: తెలుగుదేశంపై శ్రీనాయుడు

నెల్లూరు, ఫిబ్రవరి 26. పంజాబ్‌లో హిందూవులు, సిక్కులు పరస్పరం తలపడటం దురదృష్టకరం అని మాజీ కేంద్ర మంత్రి శ్రీ ఆరిఫ్‌బేగ్ భారతీయ జనతా యువమోర్చా 3 వ జిల్లా మహాసభ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు. బి.జె.పి. లో ఆర్.ఎస్.ఎస్. మాజీ జనసంఘ్‌లు ఉండటం జాతికి ప్రమాదకరమన్న కాంగ్రెస్ (ఐ) ఆరోపణను ఖండిస్తూ ముస్లిములు, భగవంతుని మాత్రమే గౌరవిస్తారు. ఆయనకిమాత్రమే భయపడ్తారు. ఏ యితరులన్నా వారికిభయం లేదు. తమ పార్టీలో ముస్లిములు, క్రైస్తవులు కిక్కిలు, అధిక సంఖ్యలో నున్నారు. శ్రీ వాజ్‌పేయి విదేశాంగ మంత్రిగా ఉండగా ముస్లిం రాజ్యాలలో సహా అన్ని దేశాలతోనూ స్నేహ సంబంధాలు కలిగి ఉన్నాయి. కాని యిప్పుడు అలా లేదు. అదే విధంగా బి.జె.పి. పరిపాలించిన రాష్ట్రాల్లో మత కలహాలు లేవు. నేను బి.జె.పి. లో ఉన్నందుకు గర్విస్తున్నాను అంటూ శ్రీ ఆరిఫ్‌బేగ్ అల్పసంఖ్యాక వర్గాల వారు జాతీయ భావాలు గల బి.జె.పి. కి మద్దతు నివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశంకి ప్రజాస్వామ్యం పైవిశ్వాసముంటే, కాంగ్రెస్ (ఐ)లో తలపడడానికి విముఖత ప్రదర్శించిన బాటను నడవాలి. అని సంఘటనా కార్యదర్శి శ్రీ భండారు దత్తాత్రేయ అన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ వై.సి. రంగారెడ్డి ప్రసంగించారు. భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు శ్రీ పి. అంజనేయరెడ్డి అధ్యక్షత వహించారు.

తెలుగు దేశానికి సహకారం అది చేసే పనుల మీద ఆధారపడి ఉంటుందనిగోడ చెప్పాము. శ్రీ ఎన్. టి. ఆర్. ఉత్పత్తి దాయకమైన ప్రణాళికలు నిర్లక్ష్యంచేస్తూ ప్రజాకర్షణకు పనికి వచ్చే పథకాలను మాత్రమే ప్రవేశ పెడుతున్నారు. లోగడ చేసిన వాగ్దానాల నుండి జారుకోవద్దని బి.జె.పి. శాసనసభా నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు హెచ్చరించారు.

మధ్యాహ్న భోజన పథకం మిథ్యాపథకంగా తయారాయింది. అని శ్రీ నాయుడు చమత్కరించారు.

ఆర్. టి.సి బస్‌లలో స్కూలు పిల్లలకు ఉచిత ప్రయాణం ప్రకటించారు. కాని రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం రిక్షా నడుపువారికి కూడా ఉపయోగించటం లేదు. ఎందుచేతనంటే అతని భార్య రాబడి కూడా పరిగణిస్తే అతనికి ఆ పథకం వర్తించదు. మరియొక ఆకర్షవంతమైనది విధవల పింఛను పథకం. ఇవన్నీ ఆకర్షవంతంగానే ఉన్నవి. కాని ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవి. బియ్యం పథకం ఒక తెల్ల ఏనుగుగా తయారై ఆర్థిక బారాన్ని తగ్గించుకోటానికి ప్రభుత్వం పచ్చ కార్డులను తగ్గించ వలసిందిగా రహస్య ఆదేశాలు పంపింది. అని శ్రీ నాయుడు నిశితంగా విమర్శిస్తూ ప్రతి జిల్లాలో కార్డులు రద్దు చేయబడేకార్డుల సంఖ్య కూడా నిర్ణయించబడింది. ఈ లెక్కన నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో 60000 కార్డు రద్దవుతాయి. రాష్ట్రం మొత్తంలో 15 లక్షలు రద్దవవచ్చు.అని శ్రీ నాయుడు అనారు. ధనం ఈ విధంగా జనాకర్షణ పథకాలకు ఖర్చు చేసే రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రణాళికల ఖర్చును ఏ విధంగా సమకూరుస్తుంది అని శ్రీనాయుడు ప్రశ్నించారు.

ఎన్. టి. ఆర్. వసరులు పెంచటానికి పరిశ్రమలూ, ఉత్పత్తి అభివృద్ధిచేయటానికి కృషి చేయాలి కాని వారు గాడి తప్పారు. గత ఏడాది కాలంలో రు. 827 కోట్లు బడ్జెటు మాత్రమే ఉండగా రు.2400 కోట్లు పథకాలను శంఖుస్థాపనలు చేయడానికి శ్రీ రామారావు ఎంపిక చేశారు. బహుళ ప్రచారం గావించబడిన తెలుగు గంగ ప్రాజెక్టు 6 సం.లో పూర్తిగావించబడవలసిన అంచనా అయి వుండగా బడ్జెట్టులో ఏ మాత్రం కేటాయించలేదు. అదే విధంగా క్రితం సంవత్సరం రు. 2.27 లక్షల కేటాయించబడిన విముక్తి పథకానికి క్రొత్త బడ్జెట్‌లో రు. 1.40 లక్షలు మాత్రమే కేటాయించారు. శ్రీ రామారావు తన ఎన్నికల వాగ్దానాలని మరచి పోయారు. అవినీతిని నిర్మూలిస్తానని వాగ్దానం చేశారు కాని అక్కడక్కడ కొన్ని అరెస్టులు మినహా నిర్మాణాత్మక మైన చర్యలు ఏమీ తీసుకోలేదు. రాజకీయ క్షేత్రంలోని అవినీతిని తొలగించటానికి వీసమెత్తు చేయలేదు. అందరి శాసన సభ్యుల ఆస్తులు ప్రకటించేటట్లు చేస్తానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి అదీ చేయలేదు. శ్రీయుతులు జనార్దన రెడ్డి, బాగారెడ్డి, వెంకట స్వామి, గోవర్ధన రెడ్డిలను శ్రీ రామారావు మరచి పోయారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించ నున్న శ్రీ రామారావు సంజయ్ విచార్‌మంచ్ వారిని నెట్లా కలుపు కున్నారు? ఎన్నికలలో విడిపోయిన శ్రీమహిపాల్ రెడ్డిని అటవీఅభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఎట్లా చేశారని శ్రీ నాయుడు సూటిగా ప్రశ్నించారు.

విద్యను అమ్ముకోనివ్వనన్న శ్రీ రామారావు దానిని అమ్ముతున్నారు. వారి పోరాట సమస్త్యం ప్రక్కదార్లుపట్టి నీరుగారిపోయింది. సంప్రదింపుల సంఘం ఉందనే జ్ఞాపకమే ఆయనకు లేదు. శ్రీ రామారావు విధానం తొందర పడి చేసి, తీరిగ్గా పశ్చాత్తాపడవచ్చు అనట్లుగా వుంది అని శ్రీ నాయుడు హాస్యోక్తులతో ఉపన్యాసం కొనసాగించారు.

తెలుగుదేశం పార్టీ ప్రణాళికలో సూచించిన రిక్షావాడుపు వారికి, ప్రక్కలి పైవర్గాల పండి రక్షణకు సంబంధించి ఇన్సూరెన్స్, శాశ్వత నిధులకు పథకాలను చేపట్టాలని శ్రీనాయుడు సూచించారు.

కాంగ్రెసు (ఐ) ని నిరోధంగా నిలుస్తూ కేంద్ర ప్రభుత్వం బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తోంది. మన రాష్ట్రంలో ప్రతి కొనుగోలుతగ్గించి విదేశీ ఎగుమతులు రద్దుచేసింది. ఆస్తాంతగందరగోళంలో ఉంది. పంజాబ్ దగ్ధమైపోతోంది. హర్యానా సర్వనాశనమవుతోంది.

అకాలీదళ్, నేషనల్ కాన్ఫరెన్సు కాంగ్రెసు వారికి అవకాశ మిచ్చినట్లయితే పంజాబు, కాశ్మీరులలో సమస్యలు ఉండేవికావు. కాంగ్రెసుకు కావలసింది అధికారం. శ్రీమతిగాంధి యుద్ధవాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజలదృష్టి మరల్చటానికి ప్రయత్నిస్తోంది. మన రాష్ట్రంలో మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం కనుక బి. జె.పి. తెలుగుదేశం పార్టీని సమర్థిస్తోంది. కాని అదితప్పులు చేస్తే బి. జె.పి. సహించేది లేదని శ్రీ నాయుడు హెచ్చరించారు.

'బీమా కోటీశ్వరురాలు'

ఏలూరు, ఫిబ్రవరి 26 : భారత జీవిత భీమా సంస్థ ఏలూరు శాఖలో పనిచేస్తున్న శ్రీమతి బి. శశ్వరమ్మ (భీమా అభివృద్ధి అధికారిణి) పది నెలల్లో కోటి రూపాయలకు పైగా వ్యాపారాన్ని నిర్వహించడం ద్వారా భారతదేశంలోనే తొలి మహిళా కోటీశ్వరురాలయింది.

మచిలీపట్నం సీనియర్ డివిజనల్ మేనేజర్, ఏలూరు బ్రాంచి మేనేజరు శ్రీ చిన్నం వెంకటేశ్వరరావు ఈమెను అభినందించారు. (వి)

రు. కోటిపైగా బీమా

నరసరావుపేట, ఫిబ్రవరి 26 : గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఒకే ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి అరు లక్షల రూపాయల జీవిత భీమా వ్యాపారాన్ని శ్రీ పిన్నింటి పూర్ణచంద్రరావు పూర్తి చేశారు. దీనిని ఆఫీసువారు అభినందించారు. (వి)

వాస్కో, ఫిబ్రవరి 26 : అమెరికా ఐరోపాకు అగ్రాన్ని రాకెట్ల సరఫరా కొనసాగిస్తున్నందున జెనీవా చర్చలకు రష్యా హాజరు కాదని టాస్ ప్రకటించింది.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మండల అగ్రహారాధికారి కార్యాలయము,
భూసార సంరక్షణ మండలము, విశాఖపట్నం.
ఆర్ సి 3000/83 ఎల్ తేదీ 20-2-1984.

వేలం ప్రకటన

ఈ కార్యాలయపు ఆర్ సి.నెంబరు 3200/82ఎల్. తేది13—12—82లో జారీచేసిన వేలం నోటీసులోని నిబంధనల ననుసరించి ఈ దిగువ షెడ్యూలులో పదహారించిన స్థలములలో, ఆయా తేదీలలో వెదుళ్లు, వగైరా వేలంవేయబడును.

షెడ్యూలు

వేలంపేరు	సరుకు వివరము అంచనాగా	అంచనాగా సరుకు మొత్తం	సరుకు ఉంచిన స్థలం	వేలంవేయు తేదీలు	వేలంవేయు స్థలము
చోడవరం	వెదుళ్లు	1. ఒకలక్ష (సంఖ్య) 2. వంటచెరుకు 15 క్యు.మీ.	ప్రభుత్వ వెదురుడిపో చోడవరం	ఉదయం 10 గం.లకు తేదీలు 2.3.1984 15.3.1984	ప్రభుత్వవెదురు డిపో, చోడవరం.
శృంగవరపుకోట	టేకు కలప	డిపోలో సరుకు ఉన్నంత వరకు	ప్రభుత్వ కలపడిపో శృంగవరపుకోట	ఉదయం 10 గం.లకు తేదీ 20.3.1984	ప్రభుత్వకలప డిపో శృంగవరపుకోట
లాగింగు డివిజను, విజయనగరం.					
విజయనగరం	వెదుళ్లు	ఒకలక్ష (సంఖ్య)	ప్రభుత్వ వెదురుడిపో పూల్‌బాగ్ విజయనగరం	ఉదయం 10 గం.లకు తేదీలు 10.3.1984 23.3.1984	ప్రభుత్వవెదురు డిపో, పూల్‌బాగ్, విజయనగరం

షరా :— విజయనగరం డిపోలో, వెదుళ్ల వేలం, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, లాగింగు డివిజను, విజయనగరం వారిచే నిర్వహించబడును.

(సం) ఎ వి జోసెఫ్,
మండల అగ్రహారాధికారి,
భూసార సంరక్షణ మండలము,
విశాఖపట్నం.

DIPR No. 390/Advt/I/C2/84.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్, వర్క్స్ బ్రాంచి

టెండరు నోటీసు

No DRM/W/BZA/15/84 Dt. 18.2.84

తదిగువ తెలియపర్చిన పనులకు తేది : 21—3—1984 సాయంత్రం 3—00 గంటల వరకు చేర్చేరుగా సీలువేసిన టెండర్లను యీ దిగువ పట్టికలో దారువిచే కోరబడుచున్నవి.

టెండరు నెంబరు.	పని పేరు.	సుమారు విలువ	ధరావత్తు సొమ్ము డిపాజిట్.
30/84	గూడూరు—విజయవాడ సెక్షన్ - చీరాల స్టేషన్ యార్డులో కి మీ. 340/ 35—37 వద్ద 457 ఎం. ఎం. వ్యాసం (18")ఆర్ సి సి డ్రెస్ బ్యాటరీ పైపు మరియు 254 ఎం ఎం. వ్యాసం (10") ఆర్ సి సి. పంపింగ్ మెయిన్ రైల్‌గొట్టాల పైన కొత్తగా ఆర్. సి సి బాక్స్ పైపు వంతెన(1X2 00మీ) నిర్మించుట.	రూ. 30,000	రూ. 800
31/84	కృష్ణా కెనాల్ డిపో వద్దకు 50 ఎం ఎం. గేజి గట్టి, మన్నికైన రాతి కంకరను సరఫరాచేసి లాట్లు కట్టుట మరియు దానిని బి టి. లోనికి లోడ్ చేయుట. (పరిమాణం: 2,300ఘ.మీ.)	1,87,000	4,700
32/84	నిడుబ్రోలు-కోడుమూరు స్టేషన్ల మధ్య కి. మీ. 376/0 నుండి 377/0 వరకు బ్రాకు పొడవున 50 ఎం ఎం. గేజిగట్టి మన్నికైన రాతి కంకరను సరఫరాచేసి లాట్లు కట్టుట. (పరిమాణం: 1000 ఘ. మీ.) అప్ అండ్ డవున్ లైన్లు.	87,000	2,200

పై తెలిపిన టెండర్లు విడివిడి టెండర్లు. నిర్ణీత టెండరు ఫారములను డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్ బ్రాంచి) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారినుంచి స్వయముగా తీసుకునేటట్లయితే, సెటు కి రూ 30/—వంతునను, పోస్టులో పంపబడుటకు రూ 40/- వంతునను చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదును డివిజనల్ క్యాషియర్, పే, ద. మ. రైల్వే, విజయవాడ వారికి లేదా ద. మ రైల్వేలోని ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి, దరిమిలా పొందిన రసీదును అభ్యర్థనలో సహా జతపర్చి టెండరు ఫారములు సరఫరా నిమిత్తము యీ ఆఫీసులో దాఖలు పర్చవలెను టెండరు ఫారముల యితరులకు మార్చుకొనరాదు మరియు టెండరు ఫారములు ఖరీదు తిరిగి ఇవబడదు ఈ ఆఫీసులో సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు

టెండరు నెం. 31/84 మరియు 32/84.

1. టెండరర్లు వెడల్పు మూలిగల మూడు సీసాలలో ఒక్కొక్క, దానిలో1/8 వ అంగుళ కంకర మన్నును ఉంచి ప్రతి టెండరుతో సమర్పించ వలెను. లేనియెడల టెండరు, నిరాకరించబడును.
2. టెండర్లు తెరువబడు తేదీ / సమయమునకు తర్వాత మచ్చుల గలసీసాలు స్వీకరించ బడవని కూడ టెండరర్లు గమనించాలి.

టెండరు ఫారములు జారీకి ఆఖరు తేది : 19—3—1984
ధరావత్తు సొమ్మును డివిజనల్ క్యాషియర్, పే, విజయవాడవారికి చెల్లించుటకు ఆఖరుతేది. 20—3—1984
టెండర్లు దాఖలు చేయు ఆఖరు తేది : 21—3—1984 సా. 3 00గం
టెండర్లు తెరచు తేదీ, సమయము : 21—3—1984 సా 3 30గం

డివిజనల్ రైల్వే మేనేజర్,
విజయవాడ.

Pub 563/83—84.

స్టేట్ బ్యాంక్ బలహీనవర్గాల అవసరాలను తీరుస్తోంది

విజయనగరం, ఫిబ్రవరి 26 : గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు గిరిజనఅభివృద్ధి, ఎన్. సి ప్రణాళికలక్రింద విజయనగరం జిల్లాలో దాదాపు పూర్తి అయినవని యింకా ఏమైనా మిగిలి వున్న కొద్ది రోజులలో పూర్తి కాగల వని జిల్లా కలెక్టరు శ్రీ వి. రామారావు ఈ నెల 22 న స్టేట్ బ్యాంక్ స్థానిక శాఖల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

గ్రామోదయ పథకంలోని 1000 కేసులలో 800 ఇప్పటికే పూర్తయినవి. మిగిలినవి కూడా త్వరలో పూర్తి కానున్నవి. ఈ పథకం గ్రామాల్లోని విద్యావంతులైన నిరుద్యోగ యువకుల కొరకు ఏర్పాటు చేయబడింది అనివారు అన్నారు.

చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం వి సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొంటూ స్టేట్ బ్యాంక్ ధనికులకు మాత్రమే సేవ చేస్తోంది. అనటం తప్పు. బలహీన వర్గాల బ్యాంకి అవసరాలను కూడా తీరుస్తుంది. అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్ బ్యాంక్ క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 75 శాతం మించింది. జాతీయ నిష్పత్తి 67శాతం మాత్రమే ఉంది. అని వారన్నారు విజయనగరంలో ఇంటెగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల క్రింద 29 మంది ఋణ గ్రహీతలకు రు 1.80 లక్షల ఋణమంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామోదయపథకం క్రింది 25 మందికి రు 4.45 లక్షలు స్టేట్ బ్యాంక్, లీడ్ జనరల్ మేనేజరు పంపిణీ చేశారు.

ప్రారంభంలో రీజినల్ మేనేజరు శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు స్వాగతం చెప్పగా చివరలో లీడ్‌బ్యాంకు వెందిన శ్రీ యు. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

—o.o—

ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నల వర్షం

ఖమ్మం, ఫిబ్రవరి 26. పురపాలకసంఘం కొమగోలు చేసిన ఎంబాసిడర్ కారులో పిదాదిలో కొన్ని వేల రూపాయలు రిపేరు క్రింద ఖర్చు చేశారు. అసలు ఈ కారు మైలేజి, వ్యాడలి, లాగ్ బుక్ ఎవరి వద్దవుంటుంది వైస్ చైర్మన్ సమాధానం చెప్పాలని నేడు జరిగిన మునిసిపల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పుప్పాల వెంకటప్రాగేంద్రరావు సమావేశానికి అధ్యక్షత వహించిన వైస్ చైర్మన్ శ్రీ బలగంపీతాంబరేశ్వరరావును ప్రశ్నించారు

ఈ కారుకు ఖర్చు చేసిన సొమ్ములో ఖమ్మం పేటలో ఒక నాటక మందిరాన్ని నిర్మించవచ్చునని మాజీ చైర్మన్ శ్రీ నన్నపనేని నాగేశ్వరరావు అన్నారు.

నేటి ఎజెండాలో కారు మరమ్మత్తులకు 5 వేల రూపాయల మంజూరు చర్చకు రాగా దానిపై ప్రశ్నలు ఉద్భవించాయి.

కారు వినియోగం అధికారులకు ఎవరయినా ఉన్నత అధికారులు వచ్చినప్పుడు ఉపయోగిస్తామని కమిషనర్ అన్నారు అయితే ఎప్పుడూ కారును చైర్మన్ ఉపయోగిస్తున్నారని నాగేశ్వరరావు ఆరోపించారు. నేటిసమావేశానికి చైర్మన్ అసలు రానేలేదని ఈ సమావేశంలో మంచినీటి సరఫరా తదితర విషయాలపై చర్చించాలని అనుకున్నామని అయితే ఆ అవకాశం లభించలేదని నాగేంద్రరావు వివరించారు (వి)

'ప్రపంచవ్యాప్తంగా ప్రాబల్యాన్ని కోల్పోతున్న మతం'

విజయవాడ, ఫిబ్రవరి 26: ప్రపంచవ్యాప్తంగా మతం తన ప్రాచుర్యాన్ని కోల్పోతోంది పాశ్చాత్య దేశాల్లో మతాన్ని రాజకీయాలను పూర్తిగా విడదీయాలని, మతాధికారుల అధికారం అంతం చేసి ప్రభుత్వాలు సెక్యులరిజం వైపు రోగమించాలని ప్రయత్నిస్తున్నాయి. ఇటలీలో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడగానే నూతన ప్రధాని బెటినో క్రక్సి సెక్యులర్ దేశంగా రూపొందించడమే గాక, ఇటలీలో క్రైస్తవ మతాధి పతి పోప్‌కుగల ప్రత్యేక అధికారాలను, సదుపాయాలను తగ్గించాడు. విద్యావిధానాన్ని మతంనుంచి విడదీస్తున్నారు. ఇదేవిధంగా ఫిన్లేండ్‌దేశంలో సెక్యులర్ విద్యా విధానానికై ప్రయత్నం జరుగుతోంది అని నాస్తిక ఉద్యమ నాయకుడు శ్రీ ఇవణం పేర్కొన్నారు.

యూరోపు, అమెరికా, రిష్యాల్లో అరు వెలలు పర్యటించి వచ్చిన అనంతరం ఇక్కడ నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ, అమెరికాలో మత వాదులు రీగన్ సహాయంతో దైవ సృష్టి సిద్ధాంతాన్ని విద్యా విధానంపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నారని, దీనిపై శాస్త్రజ్ఞులు, మతవాదుల తలపడుతున్నారని ఆయన అన్నారు.

ప్రాబల్యం కోల్పోతున్న మతవాదులు, రాజకీయ నాయకుల ప్రజలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ప్రజలు యదార్థాన్ని గుర్తించి సెక్యులరిజం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నారని ఆయన చెప్పారు.

సోవియట్ ప్రజలు శాంతిని కాంక్షిస్తున్నారని, ప్రజల్లో శాస్త్రీయదృష్టిని పెంపొందించడానికి కృషి సాగుతున్నదని ఆయన వివరించారు.

తొలుత డా. విజయం స్వాగతంపలికారు.

ఫిలిం జర్నలిస్టుల సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 26 : విజయవాడ ఫిలిం జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడుగా శ్రీ తుర్లపాటి కుటుంబరావు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ పి. శ్రీనివాసరావు, రెంటాల గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పి. వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా టి. వి. సుబ్బయ్య, పి శివప్రసాద్, కోశాధికారిగా, పి. వెంకటరావు, ఉప కోశాధికారిగా ఎం. నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

వీరవాసరం సమీపంలోని పుత్ప్యపురిపాలెం గ్రామంలో శ్రీ కురెళ్ల నారాయణమూర్తికి చెందిన ఆవు రెండుతలలుగల వింత దూడను ప్రసవించింది. ఆ దూడను శృంగస్పృక్షం పశువుల వైద్యశాలకు తీసుకొని పోగా వ్యధి చెందింది.

వార్తా కదంబం

గుంటూరు జిల్లా యువజనోత్సవాలు ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 26: గుంటూరు జిల్లాయువజనోత్సవాలనుశుక్రవారంఉదయం బ్రహ్మానందరెడ్డిస్టేడియంలోప్రారంభోత్సవం చేస్తూ యువజన సర్వీసులడిప్యూటీ డైరెక్టర్ కుమారి వాకిరెడ్డి సీతాదేవి మాట్లాడుతూ యువకులు దేశానికి వెన్నెముక వంటివారని వారిలోని శక్తిని సక్రమ మార్గంలోతీర్చి దిద్దిన ఎడల దేశభాగ్యానికి ఎంతో ఉపయోగమని అన్నారు. ప్రభుత్వం యువశక్తికి ఆనేక కార్యక్రమాలు చేపట్టిందని దానికోసం కోటి రూపాయలు ప్రభుత్వం కర్చు చేయబోతోందని సీతాదేవి తెలిపారు.

ప్రారంభసభకు జిల్లా కలెక్టరు శ్రీ ఐ. నరసింహారావుఅధ్యక్షత వహించారు. తొలుత పి.ఎ.టి.కలెక్టరు శ్రీ జి.రాజేంద్రమోహన్ స్వాగతం పలికారు. వివిధ శెవన్యూ విభాగాల నుంచి, గుంటూరు మునిసిపల్ విభాగం నుంచి నెహ్రూయువక కేంద్రం నుంచి క్రీడాకారులు మార్చిపాస్ట్‌లో పాల్గొనగా ముఖ్య అతిథిగా నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు డా. కె. రాజారామమోహనరావు గౌరవవందనం స్వీకరించి యువజనుల క్రీడా పతకాన్ని ఎగురవేసి శాంతిపావురాలను వదిలారు. సభలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనక్కా రత్నరామయ్య, మునిసిపల్‌చైర్మన్ శ్రీ గలను కొండలరావు ప్రభృతులుప్రసంగించారు. యూత్ ఆర్గనైజేటరు శ్రీ జి. సూర్య నారాయణ వందన సమర్పణచేశారు.

మూడురోజుల పాటు అథ్లెటిక్స్‌లోనూ పోటీలు క్రీడలోనూ, జరుగుతాయి. (క)

బీమరథ శాంతి మహోత్సవం

మంటాడ, ఫిబ్రవరి 26: పుయ్యూరు తాలూకా మంటాడ గ్రామ ప్రముఖులు, ప్రసిద్ధ చెరకు రైతు, శ్రీ శిర్రీ సాయిబాబా భక్త సమాజ సభ్యులు శ్రీ మేరుగ పెద కోటయ్య నాయుడు సప్తతివార్షిక (భీమరథ శాంతి) మహోత్సవ కార్యక్రమం, శ్రీ కప్పగంతుల వెంకట సుబ్రమణ్య మహాగ్నిదిత్యర్యుల, శ్రీ రాచెర్ల రామ సూర్య నారాయణ శ్రీ కంభంపాటి బాల కృష్ణయ్య, శ్రీ కంభంపాటి వెంకట సుబ్బయ్యల ఆధ్వర్యంలో అతి వైభవంగా నిర్వహించబడినది. 50 మంది పండితులకు శ్రీ మేరుగ పెద కోటయ్యచే దానాలు చేయించబడ్డాయి. ఆహ్వానితులకు శ్రీ మేరుగ జగన్ మోహనరావు, శ్రీ మేరుగ జానకిరామయ్య స్వాగతం పలికారు.

శ్రీ మేరుగ అక్కయ్య నాయుడు కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. (క)

ఉయ్యూరు తెలుగు యువత కన్వీనర్లు

మంటాడ, ఫిబ్రవరి 26: కృష్ణాజిల్లా పుయ్యూరు నియోజక వర్గ తెలుగుయువత ప్రథమ సమావేశం, కృష్ణాజిల్లా తెలుగు యువత కన్వీనర్ శ్రీ తూమాటి ప్రేమనాథ్ అధ్యక్షతన జరిపి శ్రీ తాతినేని కోటేశ్వరరావు (గోవువానిపాలెం), శ్రీ వీరంకి చింతయ్య (పుయ్యూరు) శ్రీ చాగంటికోటి రెడ్డి (పెదవోగిరాల) శ్రీ పి. నరసింహారావు (కపిలేశ్వరపురం) గార్లను పుయ్యూరునియోజక వర్గ తెలుగుయువత కన్వీనర్లుగా నియమించారు. నియోజకవర్గంలో తెలుగు యువత సభ్యులను సమీకరింప చేసి,మార్చి నెల నుండి నియోజక వర్గ గ్రామాలలో శ్రమదానం ద్వారా రోడ్లు నిర్మాణం చేయుటకు తీర్మానించారు.

పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన కన్వీనర్లను అభినందించారు.సభలో విద్యార్థులు,యువకులు, కార్మికులుఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉయ్యూరు రోటరీక్లబ్ వారికి కృతజ్ఞతలు

మంటాడ, ఫిబ్రవరి 26: పుయ్యూరు రోటరీ క్లబ్‌వారు ఆరుమాసాల వ్యవధిలో రు. 40 వేల ఖర్చుతో బాలుర విశ్రాంతి భవనం, శ్రీ మేరుగ చినకోటయ్య కుమారులు ఇచ్చిన రు. 5 వేలతో కలిపి రు.30 వేల ఖర్చుతో ప్రయాణికుల విశ్రాంతి భవనం, ఉచిత వైద్య శిబిరం ఒక పేద విద్యార్థి గుండెజబ్బు చికిత్సకోసం రు. 5 వేలు అందజేయడం, మంచినీటి కుళాయిలకు సహాయం చేయడం వంటి పలుకార్యక్రమాలు నిర్వహించినందుకు రోటరీ క్లబ్ వారికి, ముఖ్యంగా వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఇ. జగన్నాథరావుకి, అధ్యక్షులు శ్రీ బి. ఆంజనేయులుకి గ్రామ ప్రజలతరపున స్థానిక సోషల్ వర్కర్ శ్రీ పులి శ్రీరంగారావు, శ్రీ మేరుగ వెంకటేశ్వరరావు, శ్రీ చినకోటయ్య, శ్రీ కటారివెంకట కృష్ణారావు, శ్రీ జక్కా చక్రధరరావు, శ్రీ కె. బదరీ నారాయణ, శ్రీ పాటి లక్ష్మణస్వామి తమ కృతజ్ఞతలు తెలియ జేశారు. (క)

పామర్రు బ్లాకులో పయోజన విద్యాకేంద్రాలు

పామర్రు, ఫిబ్రవరి 26: జాతీయ పయోజన విద్యాపథకం క్రింద పామర్రు బ్లాకులో ప్రభుత్వ వర్షాన 150 పయోజన విద్యాకేంద్రాలు ప్రారంభించే విషయమై కేంద్రప్రభుత్వ శాఖ పునరాలోచించమని మెమోలు ఇచ్చింది. దాని మేరకు రాష్ట్ర శాఖ డైరెక్టరు ప్రాజెక్టు డైరక్టరుశ్రీ ఎ. భూదేవమ్మని ఆవశ్యకతను బట్టి మాత్రమే కేంద్రాలు ప్రారంభించమని ఉత్తరువులు జారీ చేశారు. అయితే కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి, కేంద్రాలు ప్రారంభం చెయ్యమని చెప్పినతరువాత మళ్ళీ వద్దంటే కష్టమని, శిక్షణకు కొంత ధనంకూడావెచ్చించటం చేత కేంద్రాలు ప్రారంభించేందుకే నిర్ణయం తీసుకొని పై అధికారులకుతెలియ చేయటం జరిగింది. సమితి కి చెందినమండల అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, తహసీల్దారు శ్రీ ఎస్. వి. కుటుంబరావులు ప్రారంభకార్యక్రమాలకు తరచుగా హాజరవుతున్నారు.

శ్రీకృష్ణ దేవరాయ జయంత్యుత్సవాలు

రేపల్లె, ఫిబ్రవరి 26: రేపల్లెలోని శ్రీ శంకర సంస్కృత డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు చరిత్ర ప్రసిద్ధి పొందిన శ్రీ కృష్ణదేవరాయ జయంత్యుత్సవాలను మూడు రోజులు నిర్వహించారు. మొదటి రోజు ప్రిన్సిపాల్ శ్రీ యం. ఆర్. యస్. శాస్త్రి ప్రసంగిస్తూ, చరిత్రను పరిశీలించగా శ్రీ కృష్ణదేవరాయలు మాఘ మాసంలో దివంగతులైనట్లున్నదని, తెలుగు భాషకు స్వర్ణపట్టం కట్టిన దేవరాయల జయంత్యుత్సవాలు నిర్వహించడం ముదావహ మన్నారు. రెండవరోజు కళాశాల విద్యార్థులు భువన విజయం ప్రదర్శించారు. మూడవ రోజు బహిరంగ సభకు మున్సిపల్ కమీషనరు శ్రీ కె. శివప్రసాద్ అధ్యక్షత వహించగా,నందివీర పట్టణం జాతీయ కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ కూచిభోట్ల చంద్రశేఖర శర్మ మనుచరిత్ర కావ్య వైభవాన్ని వివరించారు. శ్రీ పులిగడ్డ సాయిబాబు ఉపన్యాసకులను సన్మానించారు. (క)

ప్రముఖ దర్శకునకు సన్మానం

రేపల్లె, ఫిబ్రవరి 26: రేపల్లె పుర ప్రముఖులతో కూడిన సన్మాన సంఘం వారు రంగస్థల నటుడు, ప్రముఖ దర్శకుడు శ్రీ యస్. యస్. దీక్షితులను రేపల్లెలోని సాంఘిక, సాంస్కృతిక, సేవా సంస్థలవారు, పురపాలక సంఘ ఆరు బయలు రంగస్థలంలో చైర్మన్ డాక్టరు మైనేని సీతారామయ్య అధ్యక్షతన సన్మానించారు. సన్మాన సంఘ అధ్యక్షులు శ్రీ కొర్రపాటి రామమోహనరావు స్వాగతం చెప్పారు. శ్రీ వి. వి. నన్నూశ్వార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ పి. యస్. ఆర్. మూర్తి సంపాదకత్వంలో వెలువరించిన ప్రత్యేక సంచికను మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ యం. వి. యస్. కృష్ణాజీరావు ఆవిష్కరించారు. సర్వశ్రీ యార్లగడ్డ సుబ్బారావు, ఎ. లక్ష్మీనారాయణ మొదలగు వారు ప్రసంగించారు. వివిధ సాంస్కృతిక సంస్థలు, పుర ప్రముఖులు శ్రీ దీక్షితులను నూతన వస్త్రాలు, దుశ్శాలువలు, పూలహారాలతో సన్మానించి నాలుగు వేల రూపాయల పర్సును బహూకరించారు. శ్రీ దీక్షితులు తనకు జరిపిన సన్మానమునకు కృతజ్ఞతలు తెలిపారు. (క)

తణుకులో నేషనల్ ఇన్సూరెన్స్ శాఖ

తణుకు, ఫిబ్రవరి 26: నేషనల్‌యిన్సూరెన్సు కంపెనీ శాఖను ఈనెల 13న తణుకులో స్థానిక అగ్రోయిండస్ట్రీస్ అధినేత శ్రీ పి. విశ్వేశ్వరరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

కంపెనీ ప్రాంతీయాధికారి శ్రీ ప్రీతం సింగు స్వాగతం పలికారు. డివిజనల్ అధికారి శ్రీ జి. నటరాజన్ దక్షిణ భారతంలో యీ కంపెనీ 47 శాఖలతో పనిచేస్తోందని, అందు 20 శాఖలు ఆంధ్రలో వున్నవని, యిప్పుడు హైద్రాబాదులో ఆంధ్రకు ప్రత్యేక కార్యాలయం రాబోతోందని తెలిపారు. లోటరీ అధ్యక్షులు శ్రీ మల్లిన రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీ విశ్వేశ్వరరావు ప్రసంగించారు. స్థానిక శాఖాధికారి శ్రీ పి. వి. కురూప్ వందన సమర్పణ చేశారు. (క)

రమణక్కపేట పాఠశాల విద్యార్థుల వైజ్ఞానిక ప్రతిభ

రమణక్కపేట, ఫిబ్రవరి 26 : ఇక్కడి జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు 83 డిశంబరులో విజయవాడలో జరిగిన కృష్ణాజిల్లా సెకండరీ పాఠశాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో బి. ఎస్. కె. ఎస్. జెనర్జీ, కె. జాన్సి, ఎం. వెంకాయమ్మ కె. పి. సి హెచ్. ప్రసాద్‌లు పాల్గొని ప్రదర్శించిన 'ఆధునిక ఎడ్లబండి' నమూనాకి రోలింగ్‌షీల్డ్ బహుమతి పొందారు. గత జనవరి 3 నుండి 6 వరకు అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో బి. ఎస్. కె. ఎస్. జెనర్జి ఎం. వెంకాయమ్మలు పాల్గొని ద్వితీయ స్థానం పొందారు. గత నెల 19 నుండి 23 వరకు ఎర్నాకులం (కేరళ)లో జరిగిన జా. భా. విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో జెనర్జీ, వెంకాయమ్మలు పాల్గొని ఆధునిక ఎడ్లబండి నమూనా, రికార్డర్ (ఆటోమేటిక్) ట్రెజర్ అలారమ్ బెల్ ప్రదర్శించి యోగ్యతా పత్రాలు పొందారు.

ఈ విద్యార్థులకు 'టీచర్ గైడ్'అయిన శ్రీ పూసపాటి శంకరరావు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ బహుమతి పొందారు. ఏ అవకాశాలు లేని వెనుకబడిన ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాల విద్యార్థుల కృషిని, వారికి ప్రోత్సాహమిచ్చిన శ్రీ శంకరరావు కృషిని, ఆపాఠశాల ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

గన్నవరం సర్పంచ్‌కి స్టే

హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 26: గన్నవరం సర్పంచ్‌గా శ్రీ జాస్తి వేంకటేశ్వరరావు పదవిలో కొనసాగేవిధంగా స్టేమంజూరు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కోదండ రామయ్య ఈనెల 20వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు.

గన్నవరం పంచాయితీ మినిట్ పుస్తకంలో సభ్యులకు తెలియకుండా తీర్మానాలు వ్రాసారనే అభియోగంపై గన్నవరంసర్పంచ్‌ను పదవి నుండి తొలగిస్తూ కృష్ణాజిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

దీనిపై పంచాయితీ రాజ్ శాఖా కార్యదర్శి గత సంవత్సరం జూలై 21వ తేదీన స్టే మంజూరు చేశారు.

పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి గన్నవరం సర్పంచ్ పైవచ్చిన అభియోగాలను విచారించ కుండానే ఏకపక్ష నిర్ణయం తీసుకుని సర్పంచ్‌కు ఇచ్చిన స్టేను ఈనెల 9వ తేదీన ఉపసంహరించు కున్నారు.

పంచాయితీ సర్పంచ్‌ను విచారించకుండా స్టే తొలగించిన కారణంగా గన్నవరంసర్పంచ్‌గా శ్రీ జాస్తి వెంకటేశ్వరరావును సర్పంచ్ పదవిలో కొనసాగేందుకు వీలు కల్పిస్తూ హైకోర్టు న్యాయమూర్తి స్టే మంజూరు చేశారు. (క).

చేనేత పరిశ్రమకు రక్షణ ఇవ్వని బడ్జెట్

భట్టిప్రోలు, ఫిబ్రవరి 21: తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేత పరిశ్రమను గూర్చి ప్రస్తావించకపోవడం విచారకరంగా ఉంది. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత కుటీర పరిశ్రమలలో పెద్దదైన చేనేత పరిశ్రమను మీద 40 లక్షల మంది జీవిస్తున్నారు. వారికి రక్షణ కల్పించక పోవడం విచారకరం అని భట్టిప్రోలు వీవర్స్ కోపరేటివ్ సొసైటీ మేనేజరు శ్రీ రామనాథం జగన్మోహనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్రిందటి సంవత్సరం 8 కోట్లయినా కేటాయించబడింది. కాని, చేనేత పరిశ్రామికులకు, చేనేత సంఘాలకు సహాయం అందలేదు. ఈ పరిశ్రమకి క్రియాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు జరిగేట్లు లేదు. చేనేత శాఖను చేపట్టిన ముఖ్యమంత్రి శ్రీ రామారావు అన్నిటిని రద్దు చేస్తున్నట్లుగా ఈ పరిశ్రమను కూడా రద్దు చేయాలని ఆలోచిస్తే అది ఎంతటి విపరిణామాలకు దారి తీస్తుందో తెలుసుకోవాలి అని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగ సంఘం

కాకినాడ, ఫిబ్రవరి 26 : ప్రభుత్వనౌకర్ల తరగతి సంఘం తూ. గో. జిల్లా ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పి. గంగరాజు, గౌరవ అధ్యక్షులు. పి. లక్ష్మణరాజు అధ్యక్షులు. వై. సత్యన్నారాయణ సహాయ అధ్యక్షుడు, వి. వి. రమణ, యం. కేశవరావు ఉపాధ్యక్షులు, వై. ఏ. వీ. రత్నం కార్యదర్శి, యం. రామారావు, కె. అప్పారావు సహాయ కార్యదర్శులు. యు. లక్ష్మణరావు ఆర్గనైజరు కార్యదర్శి, డి. అచ్చారావు కోశాధికారి, తూ. గో. జిల్లా యస్. జి. వో. ఉద్యోగ సంఘాధ్యక్షుడు శ్రీ కె. సీతారామయ్య అధ్యక్షత వహించి ఎన్నికలు జరిపించారు. (క)

రోటరీగవర్నర్ శ్రీ జయరావునుండి గుంటూరు నార్త్‌రోటరీ క్లబ్‌చే ఉత్తమ ఎస్.ఐ. బహుమతి స్వీకరిస్తున్న శ్రీ ఎం.వి.

ఈస్ట్రన్ నేవల్ కమాండ్ సివిల్ ట్రాన్స్‌పోర్టు అడ్డెకు

1. ఈ దిగువ నిబంధనలకు లోబడి విశాఖపట్నం, ఈస్ట్రన్ నేవల్ హెడ్‌క్వార్టర్స్‌కు రిజిస్టరైయున్న టాక్సీలు, వానులు, ఆటోలు, లారీలు,బస్సులు, మొదలైనవి అవసరమైనపుడు అద్దెకు కావలసియున్నవి
   (ఎ) మా గ్యారేజ్ నుంచి బయలుదేరి తిరిగి మా గ్యారేజీకి చేర కిలోమీటరు రీడింగ్ లెక్కలు తీసుకొనబడును.
   (బి) కావలసిన వాహనముల ప్రయాణము ముందు రోజు సా. 6.00గంటలకు టెలిఫోన్ ద్వారా తెలియజేయ బడుతుంది కావలసిన వాహనములు లభించునది లేనిది అదేరోజు సాయంత్రం 6—30 గంటలకు మాకు ఖచ్చితంగా తెలుపవలసియుంటుంది.
   (సి) అంగీకరించిన అద్దెల్ల ప్రకారం వాహనములను హాజరుపర్చని కంపెనీల నుండి మరలా అద్దెకు వాహనములు తీసుకొనుటకు పరిశీలనజరుగదు.
   (డి) డిఫెన్స్ ఏరియాలో ప్రవేశించే వాహనములు, డ్రైవర్లు, భద్రత దృష్ట్యా తనిఖి చేయడం జరుగుతుంది.
   (ఇ) 1980కి పూర్వము రిజిస్టరు కాబడినవి. /ప్రయివేటు కార్లు/ 25000 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణం చేసిన వాహనముల కండిషనులోలేని బాడీగల వానిని అంగీకరించరు.
   (ఎఫ్) కార్లను టూరిస్ట్ కార్లుగా రిజిస్టరు చేసుకొనవలెను.
   (జి) వాహనములకు తగినంత ఇంధనం నింపుకొని, అవసరమైతే వోవర్ టైమ్ అవసరాలకు కూడా పనికి వచ్చు స్థితిలో కమాండ్ ట్రాన్స్‌పోర్టు పూల్ వద్దకు హాజరు పర్చవలెను.
2. అద్దె పద్ధతిన డ్రైవరు ఇంధనంతోసహా వాహనములను సరఫరాచేయుటకు, ఆసక్తి గల వారు ఈ దిగువ వివరములతో సీల్డ్ కొటేషన్లు పంపవచ్చును.
   (ఎ) 10 గంటలకు 70 కి. మీ.లకు రోజువారీ అద్దె వివరం.
   (బి) 6 గంటలకు 50 కి. మీ.లకు రోజువారీ అద్దె వివరం.
   (సి) అదనపుగంట, అదనపు కి.మీ.నకు తీసుకొనే అదనపు చార్జీ.
3. కార్లు, వ్యాన్లు, ఆటోలు, లారీలు, బస్సులకు వేర్వేరు కవర్లలో సీలు వేసిన కొటేషన్లు ఆఫీసర్ ఇన్—చార్జి—కమాండ్ ట్రాన్స్‌పోర్ట్ పూల్, నేవల్ బేస్,విశాఖపట్నం—14కు 6—3—84 తేదీలోపు చేరవలెను. కొటేషన్లు 8—3—84 ఉదయం 10 గంటలకు కమాండింగ్ ఆఫీసర్, ఐ.ఎన్.ఎస్. సర్కార్స్, నేవల్ బేస్, విశాఖపట్నం—530014 నందు తెరువబడును. davp. 681 | 126 | 83.

ఖనిజ సంపదకై సాగర గర్భంలో అన్వేషణ చెయ్యాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 26: భూగర్భంలో వున్న ఖనిజ సంపదకి నాలుగు రెట్లు ఖనిజ సంపద సముద్ర గర్భంలో వున్నట్లు శాస్త్ర పరిశోధనలవల్ల వెల్లడి అవుతోంది మానవావసరాల్ని తీరుస్తున్న ఖనిజ సంపదలు అతిత్వరితంగా తరిగి పోతున్నాయి. కనుక ఖనిజ సంపద కొరకు సముద్ర గర్భాలను అన్వేషించే రోజులు అతి చేరువలో వున్నాయి సముద్ర గర్భ సంపద పై పరిశోధన అభివృద్ధి విషయాలని అనుకున్నామని అయితే ఆ అవకాశం లభించలేదని నాగేంద్రరావు వివరించారు (వి)

సదస్సు ఎంతో ప్రయోజన కరమైనదని భావిస్తున్నాను అని భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఒ. ఎస్. దాసన్ అన్నారు. ఇక్కడ "సముద్ర గర్భాల పరిశోధనా, అభివృద్ధి" అనే విషయంపై నాలుగు రోజులపాటు జరిగే అఖిల భారత సదస్సుకి రక్షణ దళాధిపతి ఫిబ్రవరి 23న ప్రారంభోత్సవంచేశారు.

అడ్మిరల్ దాసన్ ప్రసంగిస్తూ సముద్ర జలాల పై రూపొందించిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం భారత దేశానికి 200 మైళ్ల కోస్తా సముద్రం "ఆర్థిక మండలం" గా ఏర్పడింది. దీన్ని సంరక్షించుకొనే బాధ్యత కూడా మన పై పడింది.దీని వలన సముద్ర పరిశోధన, సముద్ర పరిరక్షణా బాధ్యత మన పై పడింది. నూతనంగా ఏర్పడిన ఈ బాధ్యతలని పటిష్టంగా నెరవేర్చడానికి కావలసిన సూచనలు, ఈ సదస్సు అందచేయ గలదని ఆశిస్తున్నాను అని అన్నారు.

రక్షణ శాఖలో పరిశోధన, అభివృద్ధి శాఖ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ బి. జి. మద్యోల్కర్ స్వాగత వచనాలు పలుకుతూ, సముద్ర గర్భపు లోతులు ఎంతో నేటికీ సూనవులుతెలుసుకోలేక పోతున్నారని, మనం మరికొంత లోతయిన పరిజ్ఞానాన్ని సంపాదిస్తే కాని ఈ లోతుల్ని పరిశోధించలేమని అన్నారు. సముద్ర గర్భసంపదని తెలుసుకొనేవిజ్ఞానాన్ని , సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ సదస్సు అందించగలదని భావిస్తున్నానని అన్నారు.

సమావేశ ప్రారంభంలో కలుడోర్ ముఖర్జీ ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఎస్. ఎస్. టి. ఎల్. డైరెక్టర్ డా. డి. శ్రీనివాసన్ వందన సమర్పణ గావించారు.

రెండు లారీలు ఢీ : 18 మందికి గాయాలు

కడప, ఫిబ్రవరి 26: కడప జిల్లా కోడూరు తాలూకాలోని కట్టా పుట్టమ్మ ఆలయం సమీపంలో రెండు లారీలు ఢీకొని 18 మంది గాయపడ్డారు. గాయపడిన వారందరిని తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు జరుపు తున్నారు.



విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి
డ్రాఫ్టు పబ్లిక్ నోటీసు

గాజువాక డ్రాఫ్టు జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను విషయంలో 12—12—80 మరియు 28—8—83 తేదీలలో లోగడ ప్రచురించిన పబ్లిక్ నోటీసులను ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ (డెవలప్‌మెంట్) అక్టు, 1975 యొక్క సెక్షన్—12 క్రింద సాంధు పర్చిన అధికారములను పురస్కరించుకొని విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీచే ఈ దిగువ సవరణలు చేయబడినవి.

గాజువాక జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రొపోజల్స్ అమోదించినవి	సూచించిన సవరణలు	సవరణలకు గల కారణములు
1. రెసిడెన్ష

క్రీడారంగం

బ్యాడ్మింటన్: భారత్‌పై ద. కొరియా విజయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: ఆసియా మండలం టబ్రెకప్ బ్యాడ్మింటన్ పోటీలు సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాజట్టు నిన్న భారత్‌ను 5—0 స్కోరుతో వోడించింది. ఇండోనేషియా జట్టు శ్రీలంకని వోడించింది

భారతజట్టు నాయకురాలు అలీమైయి ఆరంభంలో దక్షిణ కొరియా జట్టులోని కిమ్‌యున్‌జాకు గిట్టనిప్రతిఘటన యిచ్చినా చివరకు తలవొగ్గవలసివచ్చింది మధుమితా సింగ్‌కొంచెంప్రతిఘటనుకనబరిచిందిమొదటి గేములో మధుమిత ఒడిపోయినా రెండవ గేములో గెలిచింది. అయితే మూడవ గేములో కొరియా యువతి యూసాంగ్ హే దాటికి నిలువలేక పోయింది. అమితా కుంకర్లి 20 నిముషాల్లోనే కిమ్‌బుక్‌సున్ చేతుల్లో ఒడిపోయింది డబుల్స్‌లో అమిత్ ఫైనల్‌నుఘుమితా సింగ్‌ను 6—15, 6—15 స్కోరులో సు హ్రీప్ నారియు సుఘా శర్మలు 3—15,7—15 స్కోరులోను ఒడిపోయారు.

డేవిస్‌కప్ టెన్నిస్: ఫ్రాన్స్ విజయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 డేవిస్‌కప్ వరల్డ్ జోన్ తొలి రవుండ్ పోటీలో ఫ్రాన్స్ నిన్న భారత్‌ను 3—0 స్కోరుతో ఒడించింది. డబుల్స్‌లో ఫ్రాన్స్‌కుచెందిన యానిక్‌నోవా హెన్రీ లెకాంట్‌లు భారత్‌కు చెందిన ఆనంద్ అమృతరాజు, శశిమీనన్‌లను 7—5,6—4, 6—4 స్కోరులో ఒడించారు.

నరసరావుపేటలో మార్చి 4 నుంచి క్రికెట్ పోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 26: నర్సరావుపేటలో మార్చి4 నుంచి షేక్ అబ్దుల్ ఖాదర్ స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభమవుతాయి అని నిర్వాహక కార్యదర్శి శ్రీ షేక్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు మాత్రమే. పోటీలలో పాల్గొనేవారు మార్చి 2వ తేదీలోపల రూ. 75 ల ప్రవేశ రుసుము: తమ ఎంట్రీలను శ్రీ షేక్‌బాషా, లండన్ బీడీ కంపెనీ, చిత్రాలయ వెనుకవైపు, ఇస్లాంపేట, నర్సరావుపేటకు పంపవలెను.

గుంటూరులో జాతీయ టెన్నిస్ పోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 26: గుంటూరులో జరుగుతున్న గుంటూరు సిటీ చాంపియన్‌షిప్ కమిటీ 23 వ వార్షిక దేశస్థాయి టెన్నిస్ పోటీలో స్థానిక ఆఫీసర్స్ క్లబ్‌లో శుక్రవారం ఉదయం జరిగిన పురుషుల సింగిల్స్ పోటీలో ఇండియా నెంబర్ వన్ ఎన్. వాసుదేవన్ (మద్రాసు) 10—0 స్కోరులో ఎమ్. లక్ష్మయ్య (విశాఖ) ను వోడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు.

ముఖ్య ఫలితాలు :—

పురుషుల సింగిల్స్ ((ప్రీక్వార్టర్‌ఫైనల్స్) ఎన్. మనోహర్ (హైదరాబాదు) 10—0 స్కోరుతో పి. ఎస్. మిశ్రా (హైదరాబాద్) పై గెలుపొందగా కె. సామినాథ్ (మద్రాసు) 6—3, 6—3, 6—3 స్కోరుతో టి. చంద్రశేఖర్ (మద్రాసు) పై గెలుపొందారు. ఎస్. పి. రఘువీర్ (కర్నాటక) 10—4 స్కోరుతో వీకేరెడ్డి (హైదరాబాదు) పై గెలుపొందగా నిరిట్ విజేత ఎస్. వరేంద్రనాథ్ (హైదరాబాదు) 10—2 స్కోరుతో షమీర్ కుమార్ (కాకినాడ) పై గెలుపొందారు. బి ఎమ్. బాలసుబ్రహ్మణ్యం (మద్రాసు) 10—1 స్కోరులో పాల్ మనోహర్ (గుంటూరు) ను వోడించగా పెద్దోళ్ల (కలకత్తా) 10—3 స్కోరులో టి ఉమామహేశ్వరరావు (హైదరాబాదు) ను వోడించారు జాతీయ చాంపియన్ వందన్‌బాల్ (పూనా)10—6—, స్కోరుతో ఇలియాస్ హుస్సేన్ (మద్రాసు)పై గెలుపొందారు. (క)

నెల్లూరు, ఫిబ్రవరి 26 : నెల్లూరు, ప్రకాశం జిల్లాల అవినీతి నిరోధక సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ ఎన్. ఎస్ రాయలరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అవినీతికి పాల్పడిన కార్మిక మంత్రి శ్రీ రామచంద్రరావును తొలగించినందుకు అభినందిస్తూ ఒక ప్రకటన చేశారు.

IN STOCK
ECONOMICAL
GEM
Multipurpose Slotted Angles, Panels & Bins
KALUDI Enterprises
5-9-174/9, CHAPEL ROAD.
OPP. STANLEY GIRLS HIGHSCHOOL
NEAR GUNFOUNDRY.
HYDERABAD-500 001 (A.P.)
PHONE: PR.222648. GRAM: KALUDI

గన్నవరం సాంకేతిక శిక్షణ కేంద్రం: మార్చి 4న శంకుస్థాపన

హైదరాబాదు, ఫిబ్రవరి 26 నెట్వూరు సాంకేతిక శిక్షణ పౌండేషన్ వారిచే స్థాపించబడు సాంకేతిక శిక్షణ కేంద్రానికి మార్చి 4 న ఉదయం 11 గం లకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు శంఖు స్థాపన చేస్తారు. సాంకేతికమైన డైలు, టూల్స్ తయారీకి ఈ సంస్థ ప్రత్యేకత వహించింది. ఇట్టి సంస్థలు నెట్వూరు, ధార్వాడ్, బెంగుళూరు, కల్పాకిలలో యిప్పటికే పని చేస్తున్నవి. వీటిలో బీద విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి ఉచిత సాంకేతిక శిక్షణ యివ్వబడును. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంస్థను ప్రారంభించుటకు గన్నవరంలో ఉచితంగా 10 ఎకరాలస్థలాన్ని కేటాయించింది.

గుంటూరు పశుప్రదర్శన మార్చి 17కి పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 26. ప్రపంచ వ్యాప్తిపొందిన బంగోలుజాతిపశుప్రదర్శన ఇంతకుముందు ప్రకటించిన విధంగా మార్చి 9 నుండి మార్చి 12 వరకు గాక తప్పనిసరి పరిస్థితులలో మార్చి 17నుండి మార్చి 20 వరకు గుంటూరులో జరుగునట్లు పొడిగింప బడిందని పశు సంవర్ధన శాఖ డైరెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రవేశ దరఖాస్తులు మార్చి 17 సాయంత్రం 5 గం. లకు ముగింప బడునని రైతులు గమనించవలసిందిగా వారు కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు మార్చి 18 ఉదయం 9గం.లకు ప్రదర్శన ప్రారంభిస్తారని, వ్యవసాయ, పశు సంరక్షణ శాఖల మంత్రి శ్రీ కె. జానారెడ్డి మార్చి 20 సాయంత్రం 4 గం.లకు బహుమతి ప్రదానం చేస్తారని డైరెక్టరు తెలియజేశారు.

"రేడియో అన్నయ్య" మృతికి ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 26. రేడియో అన్నయ్యగా ప్రసిద్ధులైన శ్రీ వ్యాపతి రాఘవరావు మృతి పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుతమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

బాలల సంక్షేమం పట్ల శ్రీ రాఘవరావు శ్రద్ధకు, రేడియో అన్నయ్యగా బాలలలోని ప్రతిభాశక్తులను వెలికి తేవడంలో ఆయన కృషికి శ్రీ రామారావు శ్రద్ధాంజలి ఘటించారు. దుఃఖంలోనున్న కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు.

తెనాలి జె. యం. జె. కళాశాల యస్. యస్. యస్ విద్యార్థినిలు ఇచ్చిన విరాళంతో నుల్లానాబాద్ గిరిజనకాలనీలో నిర్మించిన ప్రాథమికపాటశాల భవనానికి నాగార్జునా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కె. రాజారామమోహనరావు 14వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ప్రక్కనున్నవారు తెనాలి సమితి అధ్యక్షులు శ్రీ డి. యస్. చంద్రమౌళీశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ రోజినాను కూడా చూడవచ్చు.

మార్చి 18నగుంటూరులో జాతీయ కోర్కెల సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు కాంగ్రెసేతర రాజకీయ పక్షాల సంయుక్త ధారణ మార్చి 18వ తేదీన రాష్ట్రస్థాయి "జాతీయ కోర్కెల సదస్సు" గుంటూరులో నిర్వహించ బడుతుందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర ఒక ప్రకటనలో తెలియ జేశారు.

జనవరిలో కలకత్తాలో జరిగిన 18 కాంగ్రెసేతర పార్టీల సమావేశంలో దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలోను ఫిబ్రవరి 13వ "జాతీయ కోర్కెలదినం" జరపాలని ఆతరువాత రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించాలని తరువాత మార్చి 30వ తేదీన ఢిల్లీలో అఖిల భారత స్థాయిలో ఒక సమావేశం జరపాలనీ నిర్ణయించబడినది.

అందుకు అనుగుణంగా కలకత్తా సమావేశంలో పాల్గొన్న మనరాష్ట్రంలోని ఏడు పార్టీలు ఫిబ్రవరి 13వ అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ కోర్కెల దినాన్ని జరిపారు.

ఈ పార్టీ తెలుగుదేశం, కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసు సోషలిస్టు. జనతా పార్టీ, డెమోక్రాటిక్ సోషలిస్టుపార్టీ, రిపబ్లికన్ పార్టీ.

ఈ ఏడు పార్టీల ప్రతినిధులు బుధవారం శ్రీ పి. బి. రాజు నివాసంలో సమావేశమై మార్చి 18న గుంటూరులో జరుగనున్న సదస్సు ఏర్పాట్లు గురించి చర్చించారు సమావేశానికి హాజరైనవారిలో శ్రీయుతులు పి. ఉపేంద్ర నండూరి ప్రసాదరావు, ఎన్. గిరిప్రసాద్, వి. బి. రాజు, పి. బాబుల్ రెడ్డి, సి. మానిక్‌రావు, శ్రీమతి జె. ఈశ్వరీ బాయి ఉన్నారు.

గుంటూరులో జరుగునదస్సుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అధ్యక్షత వహిస్తారు. పశ్చిమ బెంగాల్, కర్నాటక ముఖ్యమంత్రులు శ్రీయుతులు జ్యోతి బాసు, రామకృష్ణ హెగ్డే, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు, కాంగ్రెసు (ఎస్) అధ్యక్షులు శ్రీ శరద్ పవార్, రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు శ్రీ బి. డి. ఖోబ్రగడే, డెమోక్రాటిక్ సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ హెచ్. ఎస్. బహుగుణలను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని నిర్ణయించబడింది.

గుంటూరు జిల్లాలోని ఈ ఏడు పార్టీల ప్రతినిధులు వారి రెడ్ యూనియన్ యువజన, మహిళా శాఖల ప్రతినిధులతో కూడిన ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించబడిందని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శీతయ్య ఈ ఆహ్వాన సంఘానికి సమన్వయకర్తగా వ్యవహరిస్తారు.

తిరుపతిలో టి. వి. కేంద్రం

తిరుపతి, ఫిబ్రవరి 26: తిరుపతిలో టి. వి. రిలే కేంద్రం నెలకొల్పటానికి మునిసిపాలిటీ వారు ఇటీవల స్థలాన్ని కేటాయించారు. మునిసిపల్ ఆఫీసు ప్రాంతంలో ఉన్న రెండు వేల చదరపు గజాల స్థలంతోపాటు, ఆఫీసు పైఅంతస్థులో రెండు గదులు కూడ రిలే కేంద్రానికి ఇవ్వాలని యోచన జరిగింది. ఈ రిలే కేంద్రం ద్వారా చుట్టుప్రక్కల 15 కి. మీ. ప్రాంతాల మేరకు టి. వి. కార్యక్రమాలు స్పష్టంగా ప్రసారిత మవుతాయి. 7 వ ప్రణాళిక కాలంలో తిరుమల పర్వత శ్రేణులలోని నారాయణ గిరిపై సమగ్రమైన కలర్ టి. వి. రిలే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని దూరదర్శన్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. (క)

స్టీల్ కార్మికుల అసంతృప్తి

తిరుపతి, ఫిబ్రవరి 26: రేణిగుంట రోడ్డు వద్ద ఉన్న స్టీల్ ఫ్యాక్టరీని ప్రయివేటు యాజమాన్యానికి అప్పగించే ప్రతిపాదన పట్ల ఫ్యాక్టరీ కార్మికులు తీవ్రమైన నిరసన తెలిపారు. ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఉంది. ఈ ఫ్యాక్టరీకి ప్రోత్సాహ మివ్వవలసిందిగా పోగా, ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రయత్నించడం వివాద కరమని జిల్లా ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ బి. తులసేంద్ర అన్నారు. (క)

గృహిణి మృతి

తిరుపతి, ఫిబ్రవరి 26: స్థానిక కొర్లకుంట ప్రాంతానికి చెందిన జె. కుమారి (18) అనే గృహిణి స్టౌవ్‌ప్రమాదానికి గురై మరణించినట్లు తెలియ వచ్చింది. ఇటీవల జరిగిన ఈ ప్రమాదం వెనుక ఏ విధమైన అఘాయిత్యమూ లేదని, దర్యాప్తులో తేలినట్లు తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ హేమరత్నం ప్రకటిస్తున్నారు. (క)

ఉర్దూ పాఠ్య గ్రంథంలో కాశ్మీర్ లేని బాధ్యత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 26 : ఆరవ తరగతి ఉర్దూ పాఠ్యపుస్తకంలో జమ్మూ-కాశ్మీరు రాష్ట్రాన్ని మి హోయిస్తూ భారతదేశ చిత్రపటాన్ని ప్రచురించడం కేంద్ర శాసనసభలో భారతీయ జనతా పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు.

జమ్మూ-కాశ్మీర రాష్ట్రంలేకుండా భారతదేశపటాన్ని ముద్రించడం దేశ ద్రోహ చర్యగా వి. జె పి. సభ్యుడు శ్రీ ఎ. నరేంద్ర పేర్కొన్నారు. ఇలాంటి అధ్యాయాలు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాముద్రించబడిన పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం వాపసు తీసుకోవాలని ఆయన కోరారు

ఈ విషయాన్ని శ్రీ ఎ. నరేంద్ర, శ్రీ ఎం ఎ. కయ్యూమ్‌లతో శుక్రవారం శాసనసభలో సావధాన తీర్మానం ద్వారా ప్రస్తావించారు.

ఈ పొరపాటు మూడేళ్ళ క్రితమే జరిగిందని విద్యాశాఖ మంత్రి శ్రీ పి. అనంద గజపతిరాజు చెప్పగా "సిగ్గు" "సిగ్గు" అంటూ టి జె.పి. సభ్యుడు శ్రీ సి. జంగారెడ్డి కేకలు వేశారు.

ప్రభుత్వ పెన్ ఆర్ట్స్ కళాశాలలో పెయింటింగ్ అధిపతిగా పని చేసిన శ్రీ సయ్యద్ బిన్ మహమ్మదీ నకాష్ అనేటాయన వేశారని అందులో జమ్మూ కాశ్మీరు స్థానాన్ని చూపలేదనీ ఇది ఆర్టిస్టు పొరపాటని మంత్రి తన ప్రకటనలో తెలిపారు. శ్రీ నకాష్ చనిపోయారని మంత్రి చెప్పారు.

పి. బి. జనతాదళ్ ఈ పొరపాటును గుర్తించి అవసరమైన తదుపరి చర్య తీసుకోమని ఉర్దూ అకాడమీ వారికి తెలిపారని మంత్రి చెప్పారు.

ఈ పొరపాటు లేకుండా తగిన పుస్తకం వేస్తామని మంత్రి చెప్పారు. ఈ పొరపాటుకు బాధ్యులైన వారిపై చర్య తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చారు.



గ్రామ సహాయకులతో శిస్తు వసూళ్ళు కోర్టు దిక్కారం కాగలదు: ద్రోణంరాజు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26: ప్రపంచవ్యాప్తాత్మాలిక ప్రాతిపదికపై నియమించిన గ్రామసహాయకుల ద్వారా భూమిశిస్తు నీటి తీరువా మొదలయిన సెస్సులవసూలు చేయించడం కోర్టు ధిక్కరణ క్రింద వస్తుందని రాష్ట్ర గ్రామాధికారుల సంఘం గౌరవాధ్యక్షుడు విశాఖ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ శనివారం యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ తెలియ జేశారు.

ఈ విషయంలో గ్రామాధికారుల సంఘం ప్రభుత్వంపై కోర్టుధిక్కరణ నేరం మోపగలదని ఆయన అన్నారు. ప్రభుత్వం నీటి తీరువా యితర సెస్సులు వసూలుకు పట్టాన్ని సవరించవలసిందని భూమిశిస్తు వసూలు చేసే అధికారం ప్రస్తుత చట్టం ప్రకారం గ్రామముఖ సబుకుమాత్రమే ఉందని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు యిటీవల జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం గ్రామాధికారుల వ్యవస్థ రద్దు అర్డినెన్సులో గ్రామాధికారులకు పరిహారం చెల్లింపునకు సంబంధించిన ఏ సెస్సును తప్ప యితరచర్యలు వేటిని ప్రభుత్వం తీసుకునే వీలు లేదని అటువంటప్పుడు సెస్సుల వసూలు చెల్లదని శ్రీ సత్యనారాయణ చెప్పారు.

ఇప్పుడు వసూలు చేస్తున్న సెస్సు సొమ్ము దుర్వినియోగం జరిగితే ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందా అని ఆయన అడిగారు. గ్రామాధికారుల వ్యవస్థ రద్దు అయినా వారిలో అర్హులయిన వారికి ఉద్యోగాలు యిస్తామని రెవిన్యూమంత్రి చెపుతూ వచ్చారని, ఎంతమందిని తీసుకున్నదీ చెప్పగం లేదని ఆయన అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఎన్. జి. ఒల సమ్మెతో ఒక ప్రధాన కార్యదర్శి వెళ్ళి పోయారని గ్రామాధికారుల వ్యవస్థ రద్దు రెవెన్యూ మండలాల ఏర్పాటును వ్యతిరేకించినందున మరొక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెళ్ళిపోయే స్థితికి వచ్చిందని వీలుంటే ముఖ్యమంత్రి ఒక అధికార వ్యక్తిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించినా ఆశ్చర్యంలేదని శ్రీ ద్రోణంరాజు అన్నారు. మండలాధిపతులలో ముఖ్యమంత్రి మండలేశ్వరుడుగా వ్యవహరిస్తారేమో నని ఆయన సందేహం వెలిబుచ్చారు.

గ్రామాధికారుల వ్యవస్థనురద్దుచేస్తూ అర్డినెన్సు జారీ కాగానే తెలుగుదేశం పార్టీ వారు తమకు అనుకూలమైన అభ్యర్థులు గ్రామ సహాయకులుగా నియమించబడదానికి అయా అధికారులపై వత్తిడి చేస్తున్నారని శ్రీ ద్రోణంరాజు ఆరోపించారు.

రైతులకు యిచ్చే పాస్ పుస్తకాలను రిజిస్టరు డాక్యుమెంటుగా పరిగణించే విషయం యోచిస్తామని రెవిన్యూమంత్రి అన్నారని, ఆ పుస్తకాన్ని రిజిస్టరుడాక్యుమెంటుగా పరిగణించడం చెల్లబోదని శ్రీ ద్రోణంరాజు హెచ్చరించారు. గ్రామాధికారుల వ్యవస్థ రద్దు చేయబడ్డాక యిప్పుడు జిల్లాలలో పరిపాలనే సాగడంలేదని ఆయన అన్నారు. గ్రామపరిపాలనలో మామూలు స్థితి కలుగజేయడానికి ప్రభుత్వం గ్రామాధికారుల ప్రతినిధులతో చర్చలు జరుపాలని శ్రీ ద్రోణంరాజు విజ్ఞప్తి చేశారు.

చక్కెర ఉత్పత్తి తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : జనవరి నెలలో మొత్తం చక్కెర ఉత్పత్తి 13 9 లక్షల టన్నులుంది ఈ సీజనులో ఇది వాల్గవ నెల నిరుడు ఇదేనెలలోఉత్పత్తి 14.61 లక్షల టన్నులుంది.

జనవరి నెల ఉత్పత్తిలో ఈ నాలుగు నెలల్లో మొత్తం చక్కెర ఉత్పత్తి 27.75 లక్షలుందని, నిరుడు ఇదేకాలంలో 32.55 లక్షలున్నదని భారత చక్కెర మిల్లుల సంఘ విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలుప బడింది.

1984 జనవరిలో దేశంలో వినియోగానికి 5.94 లక్షల టన్నులు విడుదల అయిందని, ఎగుమతులకు 28 వేలటన్నులు విడుదల అయిందని అందులో తెలుపబడింది. నిరుడు ఇదే సమయంలో దేశంలో వినియోగానికి 4.74 లక్షలు టన్నులు, ఎగుమతులకు 14 వేల టన్నులు వినియోగమయింది.

నూజివీడు ఆసుపత్రిలో ఎక్స్‌రే ప్లాంట్ దుస్థితి

నూజివీడు, ఫిబ్రవరి 26: కొన్నేళ్ల క్రితం సుమారు రు. 2 లక్షల వ్యయంతో ఎక్స్‌రే ప్లాంటును యీ ఆసుపత్రిలోఏర్పాటు చేయటం, ప్రత్యేకంగా టి. బి. క్లినిక్కును తెరచి, టి. బి. స్పెషలిస్టును నియమించటమైతే జరిగింది. కాని అప్పటినుండి యీ ఎక్సురే ప్లాంటు కొద్ది రోజులు మాత్రం పనిచేసి మరమ్మత్తులకు రావటం లేటుగా కొన్ని దఫాలుగా జరిగాక యిపుడిది బాగానే వుంది. కాని యీ టి. బి. క్లినిక్కును జనరల్ వైద్య విభాగం నుండి విడదీయటం వలన బడ్జెటు కేటాయింపునకు వీలుకాని పరిస్థితిలో వుండిపోయి నందున ఫిల్ములు కాని, అందు కవసరమైన రసాయనాలు కాని లేనందు వల్ల ఆ ప్లాంటుకు చివరికొక అలంకార ప్రాయంగా వుండి పోయిందంటూ, ఫలితంగా యక్సురే పోటోలకు ప్రైవేటు సంస్థలకు రోగులు వెళ్లి పోటో ఒక్కొక్క దానికి రు. 35 ల నుండి రు. 45 లవరకు ఖర్చు భరించలేని పేద ప్రజానీకానికి యిదొక శాపంగా పరిణ మించిందని ప్రజల నుండి అసంతృప్తి విరివిగా వినిపిస్తోంది.

కొన్ని సంవత్సరాలుగా ఆ ప్లాంటు నిర్వహణకు ఒక రేడియోగ్రాఫరు, ఒక ఆపరేటరు వున్నారు కాని ఫిల్ములు, కెమికల్సు మాత్రం లేవు.

ఈ విషయమై లోగడే పత్రికా ముఖంగా వార్తలు వచ్చినా ప్రయోజనం లేకుండా పుండనుకుంటున్నారు. కనుక జిల్లా వైద్యాధికారి (డి. యం. హెచ్. ఒ.) కాని, ప్రభుత్వంగాని తక్షణం పూనుకొని పేద క్షయ వ్యాధి రోగుల బాధనుకొనగలరని ప్రజలు ఆశిస్తున్నారు. (క)

కుష్ఠునివారణ టీకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : ప్రపంచ ఆరోగ్య సంస్థ కుష్ఠు నివారణ టీకా లను రూపొందించింది. అవి ఎంత వరకు భద్రం అనే విషయంలో నార్వే, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మానవులపై ప్రయోగాలు జరుగుతున్నాయి.

దాని తయారికి జన్యు నిర్మాణ శాస్త్ర ప్రక్రియలు కూడా జరుగుతున్నాయి అని, కొంత అభివృద్ధి జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు డా. బి. ఆర్. బ్లూమ్ 12వ అంతర్జాతీయ కుష్ఠు నివారణ మహాసభలో అన్నారు.

టీకాల మందు సిద్ధంగా ఉన్నా ప్రజలు దానిని అవెటదించి, ఆచరణలోకి లేవడానికి చాలాకాలం పడుతుందని ఆయన అన్నారు.

జన్యు విజ్ఞానంలో కుష్ఠు నిరోధ టీకాలను తయారుచేయడానికి జన్యు లైబ్రరీని ఒక దానిని అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఏర్పాటుచేశారని, ఇప్పటివరకు జరిగిన అధ్యయన ఫలితాలు బాగా ఉన్నవని డా. బ్లూమ్ అన్నారు. వీనిని కనీసం 15 సంవత్సరాలు పరీక్షించాలని, ఆ తరువాతనే ప్రజలకు విడుదల చేయాలని డా. ఎస్. కె. నూన్ డీన్ అనే మరియొక ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడన్నారు.

మచిలీపట్నంలో ప్రథమంగా యల్. ఐ. సి. ఏజెంటు శ్రీ దొరస్వామి రాధాకృష్ణమూర్తి గారిచే వెలకొల్పబడిన పాలసీదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీనియర్ డివిజనల్ మేనేజరు శ్రీ కె. వి. రామకృష్ణన్.

సోయా చిక్కుడు నూనె పెద్ద ఎత్తున దిగుమతి

కొచ్చిన్, ఫిబ్రవరి 26: దేశంలో శాకతైలాల కొరత ఎదుర్కొనడానికి గాను సోయా చిక్కుడు నూనె, పొద్దు తిరుగుడు పూవు నూనెను పెద్ద ఎత్తున ప్రభుత్వ వాణిజ్య సంస్థ దిగుమతి చేసుకొంటుంది.

ఎన్. టి.సి. అధ్యక్షుడు శ్రీ పి.సి. లూథర్ ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. పామాయిల్ దిగుమతిని ఎన్. టి.సి. నిలిపి వేసిందని, దీనికి కారణం ధర అధికంగా వుండడమని ఆయన చెప్పారు. పామాయిల్ దిగుమతి ధర గత జనవరిలో టన్నుకు 400 డాలర్లు వుండగా, ఇపుడు 1300 డాలర్లు చెబుతున్నారని ఆయన అన్నారు. సోయా చిక్కుడు నూనెపొద్దు తిరుగుడు పూవునూనె ధర టన్ను 800 డాలర్లు మాత్రమే వుందని, వచ్చే నెల నుంచి ఇవి కిలో 8.50 రూపాయల చొప్పున ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా విక్రయించడం జరుగుతుందని ఆయన అన్నారు.

10 వేల టన్నుల కొబ్బరి నూనె దిగుమతి చేసుకోవాలని కేంద్రం నిర్ణయించినా, ఇంతవరకు దిగుమతులేమీ జరగలేదని శ్రీ లూథర్ చెప్పారు. ప్రస్తుతంధరలు అధికంగా ఉన్నాయని, ధరలు కొంచెం తగ్గడంకోసం ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

అయితే దేశంలో కొబ్బరి నూనె ధరలు ఇంకా పెరిగితే, కొంత మేరకు దిగుమతి చేసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

శ్రీలంక చర్చలు మూడు వారాలపాటు వాయిదా

మద్రాసు, ఫిబ్రవరి 26: కొలంబోలో జరుగుతున్న రవుండ్ టేబిల్ సమావేశం మూడు వారాల పాటు వాయిదా పడిందని తుల్పే ప్రధాన కార్యదర్శి శ్రీ అమృతలింగం నడేక్కడ చెప్పారు. శ్రీలంక సమస్య పరిష్కారానికి వివిధ పార్టీలు సమర్పించిన ప్రతిపాదనల పరిశీలనకు ఈ వ్యవధి ఇవ్వడం జరిగిందన్నారు.

మార్చి 13 న మళ్లీ ఈ పార్టీలమధ్య చేసేపై చర్చలు ప్రారంభించ గలమని ఆయన చెప్పారు. ప్రతిపాదన లేమిటో తెలియ జేయడానికి ఆయన నిరాకరించారు తర్వాతి పరిణామా లేమిటో ఇప్పుడు వూహించి చెప్పడం సాధ్యం కాదని ఆయన అన్నారు

శ్రీమతి బండారునాయకె పార్టీ ఈ చర్చల నుంచి ఉపసంహరించుకున్నట్లయితే సామరస్య పూర్వకమైన పరిష్కారానికి తాము ఆవరోధం కాలేమని శ్రీమతి బండారనాయకె తనకు చెప్పారని శ్రీ అమృతలింగం చెప్పారు

శ్రీలంకలో శాంతి భద్రతల పరిస్థితి గురించి అడగ్గా, చెదురు మదురుగా అల్లర్లు, దొంగతనాలుజరుగుతున్నాయనిఆయనచెప్పారు.

తన ప్రస్తుత పర్యటన సందర్భంలో ప్రధాని ప్రత్యేక దూత శ్రీ పార్థసారథి కలుసుకొనే ఉద్దేశం ఏదీ లేదని, తాను మార్చి 5 లేక 6 న కొలంబో తిరిగి వెడతానని శ్రీ అమృతలింగం తెలిపారు.

వివాహాలు

గుంటూరు, ఫిబ్రవరి 26 : గుంటూరు వాస్తవ్యులు రాష్ట్ర లోకదళ్ పార్టీ అధ్యక్షులు డా. కానగల్ల శివరావు కనిష్ఠ పుత్రుడు డా. రమేష్ బాబు డా. వై. నారాయణరావు ఎమ్.డి., వి. ఎ. సి యమునతో నేటి సాయంత్రం 8—28 గం. లకు విజయవాడలోని లారీ వోనర్సు అసోసియేషన్ హాలులో వైభవంగా జరిగింది

* * *

గుంటూరు, ఫిబ్రవరి26 గుంటూరు వాస్తవ్యులు ఆంధ్రా బ్యాంకులో ఆఫీసరు శ్రీ గబ్బిటి ఖాన్ బాబు కుమారుడు తేజ బుల్లి బాబుకు, గుంటూరు కావూరుస్తుపు లేట్ శ్రీరాములు శ్రీ రామమూర్తి తృతీయ పుత్రిక, చి. మహాదయ శేషాద్రికి గురువారం రాత్రి 8 17 గం. లకు బ్రహ్మనగర్‌లో వివాహం జరిగింది. వివాహానికి పలువురు బంధు మిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

* * *

ఆత్తిలి వాస్తవ్యులు శ్రీ పెమ్మరాజు బాపిరాజు జ్యేష్ఠ కుమారుడు చి. సూర్య వరేంద్రకి టి పర్వతపురం కావూరుస్తులు (లేటు) చాట్రాతి వీరవెంకట్రావు మరియు ప్రకాశరావు ద్వితీయ కుమార్తె చి. సౌ. శ్రీలక్ష్మిని యిచ్చి ఏలూరు మర్చంట్ చాంబర్ శ్రీ సీతారామభట్టియా కళ్యాణ మందిరంలో యీ నెల 23వ తేదీ వివాహం జరిగింది.

* * *

విజయవాడ వాస్తవ్యులు పేమత్తా నాగ వెంకట మల్లికార్జునరావు పెద్దకుమారుడు చి. వెంకట మల్లికార్జునరావుకి భీమవరం కావూరుస్తులు శ్రీ రాయపాటి సూర్యనారాయణరాయుడు కుమార్తె చి. సౌ. పద్మావతిని యిచ్చి భీమవరంలో ఈ నెల 23న వివాహం జరిగింది.

* * *

తణుకు పురప్రముఖులు,